PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 298 Vol No | విజయవాడ, ఆదివారం 1 జూన్ 2025 Vijayawada, Sunday 1 June 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00 Rs

ఫైనల్‌కు నువ్వా.. నేనా..?

- నేడు పంజాబ్-ముంబయి జట్ల మధ్య క్వాలిఫయర్-2 మ్యాచ్

8

మేఘనను బహిష్కరించిన ఎంఐటి

- పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడటమే కారణం

7

అలహాబాద్ హైకోర్టులో అడ్వకేట్ చాంబర్లు, బహుళస్థాయి పార్కింగ్‌ను ప్రారంభిస్తున్న సిజెఐ బిఆర్ గవాయి

దేశాన్ని ఐక్యంగా ఉంచింది రాజ్యాంగమే

సిజెఐ బిఆర్ గవాయి

ప్రయాగ్‌రాజ్ : దేశం సంక్షోభాన్ని ఎదుర్కొనప్పుడల్లా దాన్ని ఐక్యంగా, బలంగా ఉంచిందని రాజ్యాంగమేనని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయి శనివారం స్పష్టం చేశారు. శనివారం అలహాబాద్ హైకోర్టులో అడ్వకేట్ చాంబర్లు, బహుళస్థాయి పార్కింగ్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవం తరువాత జరిగిన కార్యక్రమంలో సిజెఐ ప్రసంగించారు. 'రాజ్యాంగాన్ని రూపొందిస్తున్నప్పుడు, దాని తుది ముసాయిదాను రాజ్యాంగ సభ ముందు సమర్పించినప్పుడు... కొంత మంది రాజ్యాంగం సమాఖ్య అని, మరికొంత మంది ఏకీకృతమని చెప్పేవారు. బాబా అంబేద్కర్ మాత్రం రాజ్యాంగం పూర్తిగా సమాఖ్య లేదా పూర్తిగా ఏకీకృతం కాదని సమాధానం ఇచ్చారు. కానీ నేను ఇప్పుడు చెప్పుతున్నది ఏమిటంటే.. శాంతి, యుద్ధ సమయాల్లో భారతదేశాన్ని ఐక్యంగా, బలంగా ఉంచే రాజ్యాంగం మనకు లభించింది' అని బిఆర్ గవాయి తెలిపారు. ఈ రాజ్యాంగం కారణంగానే స్వాతంత్ర్యం తరువాత భారతదేశం అభివృద్ధి మార్గంలో సాగుతోందని అన్నారు. 'ఈ రోజు మనం మన పొరుగుదేశాల పరిస్థితి ఎలా ఉందో చూస్తున్నాం. స్వాతంత్ర్యం తరువాత భారతదేశం అభివృద్ధి వైపు ప్రయాణం చేస్తోంది. దేశంలో సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, అది ఐక్యంగా, బలంగా ఉంది. ఈ ఘనత రాజ్యాంగానికే చెందుతుంది' అని సిజెఐ అన్నారు. అలాగే, 'న్యాయం అవసరమైన ఈ దేశ చివరి పౌరుడి వరకూ చేరుకోవడం మన ప్రాథమిక విధి. అది శాసనసభ అయినా, కార్యనిర్వాహక వ్యవస్థ అయినా, న్యాయవ్యవస్థ అయినా, ప్రతి ఒక్కరూ చివరి పౌరుడ్ని చేరుకోవాలి' అని సిజెఐ చెప్పారు. 'బార్, బెంచ్ రెండు ఒకే నాణానికి బొమ్మ, బొరుసు లాంటివని నేను ఎప్పుడూ చెబుతూనే ఉన్నాను. బార్, బెంచ్ కలిసి పనిచేయకపోతే.. న్యాయం యొక్క రథం ముందుకు సాగదు' అని ఆయన చెప్పారు. న్యాయవాదుల కాంప్లెక్స్ నిర్మాణం కోసం జడ్జీలు 12 బంగ్లాలను ఖాళీ చేసిన సంఘటను ప్రస్తావిస్తూ..ఈ సంఘటనతో అలహాబాద్ హైకోర్టు దేశానికే ఆదర్శంగా నిలిచిందని సిజెఐ ప్రశంసించారు.

కాగా, ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, సుప్రీంకోర్టు జడ్జీలు సూర్యకాంత్, విక్రమ్ నాథ్, జెకె మహేశ్వరి, పంకజ్ మిట్టల్, మనోజ్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న విద్యాసాగర్

ఎపి ఎన్‌జిఒ అధ్యక్షులుగా విద్యాసాగర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి ఎన్‌జిఒ అధ్యక్షులుగా ఆలపర్తి విద్యాసాగర్ ఎన్నికయ్యారు. విజయవాడ గాంధీనగర్ ఎన్‌జిఒ హోమ్‌లో శనివారం అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అనంతరం బందరు రోడ్డులోని శేషసాయి కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. తాను ఈ పదవిని బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వంతో సామరస్య పూర్వకంగా చర్చించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఎపి ఎన్‌జిఒ పూర్వ అధ్యక్షులు కెవి శివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన ఎపి ఎన్‌జిఒ సంఘానికి విద్యాసాగర్ వంటి నాయకుల అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రతి ఒక్క ప్రయోజనాన్ని ఉద్యోగులకు విద్యాసాగర్ అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొని నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎన్‌జిఒ పూర్వ అధ్యక్షులు పరుచూరి అశోక్‌బాబు, జి పూర్ణచంద్రరావు, చంద్రశేఖర్, వివిధ జిల్లాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

పింఛను పెంచి మాట నిలబెట్టుకున్నాం

• జూన్‌లో అన్నదాతా సుఖీభవ • ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- అమలాపురం (డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పింఛనును రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో శనివారం ఆయన పర్యటించారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ భగవంతుడు కరుణిస్తే రానున్న రోజుల్లో మరింతగా పెంచాలని ఆలోచిస్తున్నామని చెప్పారు. జూన్ నుంచి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. త్వరలో సంక్షేమ కేలండర్ విడుదల చేస్తామన్నారు. ఏడాదిలోనే తమ ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సేవ చేసిందని, అలాంటి ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని అన్నారు. ఈ నెల పింఛన్లను ఒక్క రోజు ముందు గానే పూర్తి చేశామని అన్నారు. దాదాపుగా 90 శాతం మందికి శనివారం పింఛన్లు అందచేశామని, ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛను అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అధిక మొత్తంలో పింఛను ఇస్తున్నామన్నారు. మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలూ వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వస్తాయని చంద్రబాబు తెలిపారు. మెగా డిఎస్‌సితో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది వర్క్ ఫ్రమ్‌హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలిండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1,200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లకు మరమ్మతులు చేశామని తెలిపారు. 203 అన్న క్యాంటీన్‌లలో ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1,674 కోట్లు మేర పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో పది వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని, ఈ బాధ్యత ఎంఎల్‌ఎలదేనని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్ లభ్యమయ్యాయని విమర్శించారు. తమ ప్రభుత్వం వీటిని నిర్మూలన చేసే దిశగా చర్యలు చేపట్టిందన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. కోనసీమలో 1996 తుపాను బీభత్స రోజులను గుర్తు చేసుకున్న సిఎం... నాడు స్వయంగా చేపట్టిన సహాయక చర్యల గురించి వివరించారు.

తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోను...

రాజకీయాలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బాబాయి హత్యలోనూ రాజకీయం చేశారని, ఇప్పుడు కూడా అలాగే చేయాలని అనుకుంటున్నారని విమర్శించారు. కోన సీమలో అంబేద్కర్ విగ్రహాలను దెబ్బ తీస్తూ విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం కంటే కోనసీమ వెనుకబడిపోయిందన్నారు. రేషన్ వాహనాల పేరుతో బియ్యం మాఫియాకు తెరలేపారని, దానికి తాము అడ్డుకట్ట వేశామని పేర్కొన్నారు. తొలుత ఆయన డ్వాక్రా మహిళలతోనూ, పింఛనుదారులతోనూ, వికలాంగుల తోనూ మాట్లాడారు. పింఛను అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఆ తర్వాత టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎంఎల్‌ఎ దాట్ల బుచ్చిబాబు పాల్గొన్నారు.

వికలాంగురాలితో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి

మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయించాలి

- నూరు శాతం ఉద్యోగ నియామక చట్టం చేయాలి
- సీతంపేటలో జీపు జాతా ప్రారంభం

ప్రజాశక్తి- సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయించాలని, షెడ్యూల్ ఏరియాలో నూరు శాతం ఉద్యోగ నియామక చట్టం చేయాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో శనివారం జీపు జాతా ప్రారంభమైంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏజెన్సీ ప్రాంతాల్లో జూన్ నాలుగు వరకు కొనసాగనున్న ఈ జాతాను స్థానిక బస్టాండ్ వద్ద సంఘం నాయకులు బిడ్డిక అప్పారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.రాంబాబు, కె.సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది ఆదివాసీలు ఉన్నారని తెలిపారు. గిరిజన ప్రాంతంలో వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తేనే వారికి న్యాయం జరుగుతుందన్నారు. మెగా డిఎస్‌సిలో ఏజెన్సీ ప్రాంతంలో 766 టీచర్ పోస్టుల్లో ఆదివాసీలకు దక్కేది 42 మాత్రమేనని తెలిపారు. ఏజెన్సీలో వంద శాతం ఉన్న ఆదివాసీలకు ఆరు శాతం ఉద్యోగాలు, నాలుగు శాతం ఉన్న గిరిజనేతరులకు 94 శాతం ఉద్యోగాలు దక్కడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఏజెన్సీలో వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని, మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయించి ఏజెన్సీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీపు జాతా అల్లూరి జిల్లా మీదుగా సాగి జూన్ నాలుగున ఏలూరు జిల్లాలోని కె.రామచంద్రపురం ఐటిడిఎ వద్ద ముగియనుందని తెలిపారు. ఇప్పటికే ఉపాధ్యాయ, ఆదివాసీ సంఘాలు మద్దతు ఇస్తున్నాయన్నారు. దీనికి ముందు స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతిరావు, జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు కె.రామస్వామి, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.భాస్కరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, సర్పంచ్ జె.సుందరమ్మ, యుటిఎఫ్ నాయకులు ఫకీరు, ఆనందరావు, సింహాచలం, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

జీపు జాతాను ప్రారంభిస్తున్న అప్పారావు, చిత్రంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎల్.రాంబాబు, సురేంద్ర

వెబ్‌సైట్‌లో డిఎస్‌సి హాల్ టికెట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్‌సి-2025 హాల్ టికెట్లు పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. తన అధికారిక వెబ్‌సైట్ cse.ap.gov.in లో విద్యాశాఖ శనివారం పొందుపరిచింది. అభ్యర్థులు వారి రిజిస్ట్రేషన్ నెంబర్ నెంబర్‌ను ఉపయోగించి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. అదేవిధంగా వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా 9552300099కు వాట్సాప్ చేసి అభ్యర్థులు హాల్ టిక్కెట్ పొందవచ్చును. అయితే శనివారం ఉదయం హాల్ టికెట్లు డౌన్‌లోడ్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనంతరం విద్యాశాఖ దీనిని సరిచేయడంతో అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకున్నారు.

యథేచ్ఛగా నకిలీ విత్తనాల అమ్మకం

- ఏటా నష్టపోతున్న పత్తి రైతులు
- అందని పరిహారం
- దళారులతో అధికారుల కుమ్మక్కు

3

రేషన్ షాపుల వద్దే...

- నేటి నుండి సరుకుల పంపిణీ
- వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే..
- వద్దనుకుంటే డిబిటి ద్వారా నగదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 29,796 చౌకధరల దుకాణాల ద్వారా 1.46 కోట్ల కార్డుదారులకు జూన్ ఒకటి నుంచి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం పున:ప్రారంభించనుంది. ప్రతి నెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ షాపులు తెరిచే ఉంటాయని ప్రభుత్వం వెల్లడించింది. ఇకపై నెలలో 15 రోజుల పాటు చౌకధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉండను న్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎమ్‌డియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరగ్గా, కూటమి ప్రభుత్వం ఎమ్‌డియు వాహనాలను రద్దు చేసి చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించి అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 15,74,057 మంది వికలాంగులు, 65 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటి వద్దకే వచ్చి రేషన్ సరుకులను డీలర్లు ప్రతి నెల ఒకటి నుంచి 5వ తేదీ మధ్యలో అందించనున్నారు. రేషన్ వద్దనుకునే వారికి డిబిటి పద్ధతిలో నగదు ఇవ్వనున్నట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా, చెయ్యేరులో జరిగిన కార్యక్రమంలో శనివారం సిఎం చంద్రబాబు ప్రకటించారు. చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిఠాపురం 18వ వార్డులో ప్రారంభించనున్నారు. ప్రతి రేషన్ షాపు వద్ద విధిగా ధరలు, స్టాక్ బోర్డు పోస్టర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరుకులు పంపిణీ చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ చౌక ధరల దుకాణదారులను ఆదేశించారు. పోర్టబిలిటీ సౌకర్యం అందుబాటులో ఉన్న నేపథ్యంలో కార్డుదారులు తాము నివాసం ఉంటున్న ప్రాంతంలోని ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది.

గత నామినేటెడ్ పోస్టుల రద్దు చెల్లదు

- హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వం మారగానే గత పాలకులు నియమించిన నామినేటెడ్ పదవుల్లోని వాళ్లను తొలగింపు చట్ట వ్యతిరేకమని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నామినేటెడ్ మెంబర్‌ను తొలగించేందుకు చట్టంలో వెసులుబాటు లేనప్పుడు తొలగింపునకు లేదా రాజీనామా చేయాలని గానీ ఉత్తర్వులు జారీకి వీల్లేదని వెల్లడించింది. రాజకీయ కారణాలతో నామినేటెడ్ సభ్యుడిగా నియమితులైనప్పటికీ కారణం లేకుండా తొలగించే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. ప్రకాశం, పశ్చిమ గోదావరి, విజయనగరం, చిత్తూరు జిల్లాల పశుగణాభివృద్ధి సంఘం (డిఎల్‌డిఎ) జనరల్ బాడీ సభ్యులను రాజీనామా చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్ధకశాఖ అధికారులు ఇచ్చిన ఆదేశాలను సమర్థిస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ రద్దు చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పశుగణాభివృద్ధి సంఘాలకు ఛైర్‌పర్సన్, డైరెక్టర్లు, సభ్యులు వైసిపి అధికారంలో ఉండగా నియమితులయ్యారు. టిడిపి కూటమి అధికారంలోకి రాగానే కార్పొరేషన్లు, బోర్డులు, విద్యా సంస్థలు, స్వతంత్ర సంస్థల నామినేటెడ్ ఛైర్‌పర్సన్లు, డైరెక్టర్లు, మెంబర్స్ తమ పదవులకు రాజీనామా స్వీకరించాలని కలెక్టర్లకు రాష్ట్రం ఆదేశించింది. ఈ మేరకు గతేడాది జూన్ 7న ఓ నోట్ పంపింది. దీంతో పశు సంవర్ధకశాఖ ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ గతేడాది జూన్ 13న మెమో వెలువరించింది. ఈ ఉత్తర్వులను నామినేటెడ్ పదవుల్లోని వాళ్లు సవాల్ చేశారు. దీనిపై సింగిల్ జడ్జి గతంలో.. ఇష్టానుసారం తొలగించే అధికారం (డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్) రాష్ట్రానికి ఉందని తీర్పు చెప్పారు. ఈ తీర్పును సవాల్ చేయగా, సిజె ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం.. డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్ (ఇష్టానుసారం తొలగింపు) సిద్ధాంతాన్ని ఉపయోగించి తొలగించే అధికారం రాష్ట్రానికి లేదని తేల్చి చెప్పింది. తొలగింపు ఉత్తర్వులు చెల్లవంటూ వాటిని రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది.

5న ఎపి లాసెట్

- నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

ప్రజాశక్తి- క్యాంపస్ (తిరుపతి)

జూన్ ఐదున ఎపి లాసెట్ జరగనుందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని పద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్, లాసెట్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఉమ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,253 మంది ఆన్‌లైన్లో దరఖాస్తు చేశారని, గతేడాది కంటే ఈ ఏడాది నాలుగు వేల దరఖాస్తులు అధికంగా వచ్చాయని చెప్పారు. రాష్ట్రంలో మొదటిసారిగా ఎపి లాసెట్‌కు ట్రాన్స్‌జెండర్స్ దరఖాస్తు చేశారని తెలిపారు.

133 కేంద్రాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి 10.30 వరకూ ఆన్‌లైన్లో పరీక్ష ఉంటుందని చెప్పారు. ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి ఉండబోదని తెలిపారు. విశాఖ నుంచి అత్యధికంగా 3,334 మంది, అనకాపల్లి నుంచి అత్యల్పంగా 97 మంది దరఖాస్తు చేశారని వివరించారు. ఆరున తాత్కాలిక కీ, 16న మెయిన్ కీ, 22న ఫలితాలు విడుదల చేస్తామని తెలిపారు.

మతం ఆధారంగా గుర్తించొద్దు

అక్రమ వలసదారులపై సిపిఎం పొలిట్ బ్యూరో

అక్రమంగా ప్రవేశించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

న్యూఢిల్లీ : మతం ఆధారంగా అక్రమ వలసదారులను గుర్తించవద్దని, దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారందరిపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిపిఎం పొలిట్ బ్యూరో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. అనుమానిత బంగ్లాదేశ్ పౌరులను దేశం నుంచి గెంటేయాలన్న కేంద్రం నిర్ణయం అమానవీయమని పొలిట్ బ్యూరో మండిపడింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం బిజెపి నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా బెంగాలీ మాట్లాడే ముస్లింలను లక్ష్యంగా చేసుకుంటున్నాయని, ఎలాంటి ధ్రువీకరణ లేకుండా వారిని బంగ్లాదేశ్ నెట్టివేశాయని పేర్కొంది. కొంతమంది భారతీయ పౌరులను కూడా అరెస్ట్ చేసి బంగ్లాదేశ్‌కు పంపినట్టు నివేదికలు అందాయని తెలిపింది. అస్సాం హైకోర్టు, సుప్రీంకోర్టు ముందు ఉన్న కొన్ని కేసుల విషయంలో, ఇంకా అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. అయినా వారిని కూడా బలవంతంగా దేశం నుంచి పంపారని, దీనిని అనుమతించకూడదని ప్రకటనలో పొలిట్ బ్యూరో పేర్కొంది. అక్రమ మార్గాల్లో దేశంలోకి ప్రవేశించిన వారికి న్యాయమైన విచారణకు అవకాశం కల్పించాలని, ఎటువంటి దురుద్దేశం లేకుండా దేశంలోకి ప్రవేశించే పేదలు, పత్రాలు లేని వలసదారులను గౌరవంగా చూడాలని, వారిపట్ల చట్టం ప్రకారం వ్యవహరించాలని తెలిపింది. మారుమూల ప్రాంతాలలో నివసించే స్థానిక ప్రజలకు ఆయుధ లైసెన్సులు ఇచ్చేందుకు అస్సాంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన విధానాన్ని పొలిట్ బ్యూరో ఈ ప్రకటనలో తప్పుపట్టింది. ఇది చాలా ప్రమాదకరమైన నిర్ణయమని, దీని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని మండిపడింది. శాంతి భద్రతలను కాపాడటం, చొరబాట్లను నిరోధించడం కేంద్ర ప్రభుత్వ విధి అని, దానిని పక్కకు పెట్టి మతం ఆధారంగా ఎంపిక చేసిన వారికి ఆయుధాలు సమకూర్చడం పరిష్కారం కాదని పొలిట్‌బ్యూరో తన ప్రకటనలో స్పష్టం చేసింది.

బెదిరిస్తే... బెదరం

- స్పష్టం చేసిన ఉక్కు కాంట్రాక్టు కార్మికులు

స్టీల్ దిగుమతులపై సుంకాలు రెట్టింపు

- 50 శాతానికి పెంపు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

3,300 దాటిన కరోనా కేసులు

- కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో వైరస్ కలకలం
- గత 24 గంటల్లో నలుగురు మృతి

2

2 రోజుల పాటు తేలికపాటి వర్షాలు

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రానున్న రెండు రోజులు తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, నంద్యాల, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని సంస్థ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే ఉత్తరాంధ్ర, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.

విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డిగా ప్రఖార్ జైన్

విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్‌గా, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సిఇఒ ప్రఖార్ జైన్‌కు పూర్తి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్‌గా ఉన్న రోణంకి కూర్మనాథ్‌ను బదిలీ చేశారు. తదుపరి పోస్టింగ్ కోసం జిఎడిలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జులై 9న ఆందోళనలు

- జర్నలిస్టులకు ఎపిడబ్ల్యూజెఎఫ్ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రద్దు చేసిన చట్టాలను తక్షణమే పునరుద్ధరించాలని జాతీయ కార్మిక సంఘాలు జులై 9న నిర్వహించే ఆందోళనలో జర్నలిస్టులు కూడా పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) పిలుపునిచ్చింది. ఈ మేరకు విశాఖపట్నంలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆందోళనలు జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

వేలంపాటగా ఉద్యోగుల బదిలీ

- వైసిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి విమర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలను వేలంపాటగా మార్చేశారని, కూటమి నేతలు రూ.లక్షల్లో దోచుకుంటున్నారని వైసిపి నాయకులు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే స్థాయి నుండి మండల స్థాయి వరకూ నాయకులు లంచాల పర్వం మొదలుపెట్టారని పేర్కొన్నారు. ఒకస్థాయి బదిలీకి ఒక రేటు నిర్ణయించారని ఆరోపించారు. నిబంధనలు పక్కనబెట్టి లంచాలు ముట్టచెబితే బదిలీ చేస్తామనే దారుణ పరిస్థితి రాష్ట్రంలో ఉందని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వంట నూనెలలపై దిగుమతి సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ : ముడి వంట నూనెలపై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ నిర్ణయం మే 31 నుండి అమల్లోకి వస్తుందని పేర్కొంది. దీంతో విదేశీ మార్కెట్ల నుండి వచ్చే ఆయిల్ ధర తగ్గనుంది. భారత్ వంట నూనె డిమాండ్‌లో 70 శాతానికి పైగా దిగుమతుల ద్వారా సమకూరుతుంది. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుండి పామాయిల్‌ను కొనుగోలు చేస్తుంది. అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా , ఉక్రెయిన్ నుండి సోయాబీన్ నూనె, సన్‌ఫ్లవర్ నూనెను దిగుమతి చేసుకుంటుంది. ఇప్పటి వరకు ముడి పామాయిల్, ముడి సోయాబీన్ నూనె, ముడి సన్‌ఫ్లవర్ నూనెపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం 20 శాతంగా ఉంది. తాజా నిర్ణయంతో ఈ మూడు నూనెలపై మొత్తం దిగుమతి సుంకం 27.5 శాతం నుండి 16.5 శాతానికి తగ్గనుంది.

బెదిరిస్తే ..బెదరం

- స్పష్టం చేసిన ఉక్కు కాంట్రాక్టు కార్మికులు
- దీక్షా శిబిరం నుంచి తొలగించేందుకు పోలీసుల యత్నం

ప్రజాశక్తి - ఉక్కునగరం, కలెక్టరేట్ (విశాఖపట్నం)

ప్లాంట్ యాజమాన్యం బెదిరిస్తే బెదిరేది లేదని విశాఖ ఉక్కు కాంట్రాక్టు కార్మికులు పోలీసులకు స్పష్టం చేశారు. అక్రమ తొలగింపులను నిరసిస్తూ వారు చేపట్టిన సమ్మె శనివారానికి 12వ రోజుకు చేరుకుంది. కార్మికులు విధులు బహిష్కరించి కూర్మన్నపాలెం కూడలిలోని ఉక్కు దీక్షా శిబిరానికి తరలొచ్చి నిరసన కొనసాగించారు. కార్మికులను అక్కడి నుంచి వెళ్లగొట్టేందుకు పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి బెదిరింపులకు దిగారు. దీక్షా శిబిరం నుంచి కాంట్రాక్టు కార్మికులందరూ వైదొలగాలని, శిబిరాన్ని నడిపించుకోవాలంటే జివిఎంసి గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కార్మికులు స్పందిస్తూ స్టీల్‌ప్లాంట్ దగ్గర సమస్య ఉంటే విశాఖ నగరంలో ఉన్న జివిఎంసి వద్ద పోరాటం చేయాలని చెప్పడం సబబా అని ప్రశ్నించారు. తాము కూర్మన్నపాలెంలోని దీక్షా శిబిరం వద్దనే నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. అనంతరం స్టీల్‌ప్లాంట్ అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం పోలీసులతో బెదిరించాలని చూస్తే భయపడేది లేదన్నారు. తొలగించిన కార్మికులందరినీ విధుల్లోకి తీసుకునేంత వరకూ తమ పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు.

ఉక్కు దీక్షా శిబిరాన్ని చుట్టుముట్టి కాంట్రాక్టు కార్మికులను బెదిరిస్తున్న పోలీసులు

ఉక్కు సమ్మెకు ఐద్వా మద్దతు

స్టీల్‌ప్లాంట్‌లో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శనివారానికి 1524వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐద్వా కార్యకర్తలు కూర్చున్నారు. సమ్మె చేస్తున్న ఉక్కు కాంట్రాక్టు కార్మికులకు మద్దతు ప్రకటించారు.

'పది' పరీక్షల నిర్వహణలో మంత్రి లోకేష్ ఫెయిల్

- వైసిపి అధ్యక్షులు జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'పది' పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ మంత్రి లోకేష్ ఫెయిల్ అయ్యారని, విద్యారంగం భ్రష్టు పట్టిందని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. అవివేకం, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయని, 10వ తరగతి పరీక్ష మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్న మంత్రులు ఇతర వ్యవస్థలను ఎలా నడుపుతారని ప్రశ్నించారు. 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్ష రాస్తే జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించాల్సిన సమయంలో ఘోరంగా విఫలమై, విద్యార్థులను వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారని విమర్శించారు. ఇప్పుడు ప్రతి విద్యార్థి కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తం చేసే పరిస్థితిని తీసుకొచ్చారని, తప్పుల వల్ల ట్రిపుల్‌ఐటి, గురుకుల జూనియర్ కళాశాలలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులకు అన్యాయం జరిగిన ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని వివరించారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. పరీక్షల నిర్వహణలోనే లోపాలు బయటపడ్డాయని, ప్రశ్నాపత్రాలు లీకయ్యాయని ఆరోపించారు. విద్యారంగంలో తీసుకొచ్చిన అనేక సంస్కరణలు వచ్చీరాగానే దెబ్బతీశారని, అనేక పథకాలు రద్దు చేశారని పేర్కొన్నారు. అమ్మఒడి రద్దు చేసి చివరకు పరీక్షల్లోనూ విఫలమయ్యారని విమర్శించారు. ఎలాంటి ఫీజూ లేకుండా కోరిన విద్యార్థుల జవాబు పత్రాలను రీవ్యాల్యుయేషన్ చేయించాలని, తుది ఫలితాలు వచ్చే వరకూ టెన్త్ మార్కుల ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్ని రోజులు నిలిపేయాలని కోరారు. తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి లోకేష్‌తోపాటు అందరిపైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

జగన్‌వి నిరాధారమైన ఆరోపణలు

రీకౌంటింగ్, వెరిఫికేషన్ పాత ప్రక్రియే

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి పరీక్షల నిర్వహణ సరిగ్గా లేదని, పేపర్లు లీకయ్యాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పదో తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో తమకు అన్యాయం జరిగిందని విద్యార్థులు భావించినప్పుడు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోరడం ఎప్పటినుంచో జరుగుతున్న ప్రక్రియ అని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ తరువాత మార్కుల్లో వ్యత్యాసం వచ్చిన జవాబు పత్రాల సంఖ్య 11,175 మాత్రమే అని పేర్కొన్నారు. 45,96,527 జవాబు పత్రాల్లో ఇది 0.25 శాతం మాత్రమేనని, ఇది మానవ తప్పిదం వల్లే జరిగిందని పేర్కొన్నారు. 10,159 మంది విద్యార్థులకు సంబంధించిన 11,175 స్క్రిప్టుల్లో వ్యత్సాసాలను గుర్తించి సరిచేశారని, బాధ్యులపై చర్యలు కూడా తీసుకున్నామని తెలిపారు. 2022 జగన్ పాలనలో 41,694 స్క్రిప్టుల రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 8,235 స్క్రిప్టులు (20 శాతం) వ్యత్యాసాలను గుర్తించారని తెలిపారు. 2023లో 18 శాతం, 2024లో 17 శాతం వ్యత్యాసాలను గుర్తించారని పేర్కొన్నారు. ఈ వివరాలను కనీసం బయటపెట్టే ధైర్యం కూడా చేయలేదని విమర్శించారు. ఈ వాస్తవాలను మరుగున పెట్టి తమపై బురద జల్లడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 వంటి కీలకమైన ప్రశ్నాపత్రాలను హాయిల్యాండ్ వంటి ప్రైవేట్ రిసార్ట్స్‌లో వాచ్‌మెన్లతో దిద్దించింది, ధనదాహంతో లక్షలాది మంది యువత భవిష్యత్తుతో చెలగాటమాడింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ప్రజా జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ వైఎస్ జగన్ ఫెయిలయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. జిఓ 117, ఇతర అసంబద్ధ నిర్ణయాల వల్ల వైసిపి ఐదేళ్ల ఏలుబడిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల బాట పట్టారని తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీ చట్టం ద్వారా రాజకీయాలకు అతీతంగా బదిలీ ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు.

3,300 దాటిన కరోనా కేసులు

- కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో వైరస్ కలకలం
- గత 24 గంటల్లో నలుగురు మృతి



న్యూఢిల్లీ : దేశంలో కరోనా కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. శనివారం సాయంత్రానికి క్రియాశీలక కరోనా కేసుల సంఖ్య 3,395గా నమోదయింది. గత 24 గంటల్లో నలుగురు మరణించారు. కేరళలో 1,336 కేసులు, మహారాష్ట్రలో 467, ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 234, పశ్చిమ బెంగాల్‌లో 205, తమిళనాడులో 185, ఉత్తరప్రదేశ్‌లో 117 కేసులు నమోదయ్యాయి. కేవలం రోజుల వ్యవధిలోనే కేసుల సంఖ్య 3,300 అధిగమించడం ఆందోళన కలిగిస్తోంది. మే 22కు దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 257గా ఉంది. తరువాత నాలుగు రోజులకు ఈ సంఖ్య 1,010గా నమోదయింది. మే 31కు 3,395కు చేరుకుంది. కేరళలో కరోనా పరీక్షలు విస్తృత స్థాయిలో జరుగుతుండడంతో అక్కడ కేసులు కూడా ఎక్కువగానే నమోదవుతున్నాయి. మిజోరంలో ఏడు నెలల క్రితం ఓ కేసు నమోదైంది. తాజాగా రెండు కేసులు వచ్చాయి. దేశంలో కొవిడ్ పరిస్థితి నిశితంగా పరిశీలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇన్ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందని, చాలా మంది రోగులు ఇళ్ల వద్దే చికిత్స తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, కానీ ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహ్ల తెలిపారు.

కొత్తగా నమోదైన కేసుల్లో ఒమిక్రాన్ వేరియంట్లు ఎల్‌ఎఫ్7, ఎక్స్‌ఎఫ్‌జి, జెఎన్1, ఎన్‌బి1,8.1 వెలుగు చూస్తున్నాయని చెప్పారు.

అలాగే, కొత్త వేరియంట్లకు మనలోని రోగనిరోధక శక్తిని కొంత వరకూ తగ్గించే సామర్థ్యం ఉన్నదని, అయితే అవి తీవ్రమైన దీర్ఘకాలిక ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతాయని చెప్పడానికి ఆధారాలేవీ లేవని నిపుణులు అంటున్నారు. సాధారణ ఫ్లూ జ్వర లక్షణాలే కరోనాలో కూడా కన్పిస్తాయి. కరోనా సోకిన వారు జ్వరం, జలుబు, గొంతు నెప్పి, తలనొప్పి, అలసట, ఆయాసం వంటి లక్షణాలతో బాధపడతారు. కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అనేక రాష్ట్రాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. ఆస్పత్రులలో బెడ్లు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్లు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూసుకుంటున్నాయి. జన సంచారం ఎక్కువగా ఉండే చోటుకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాల్సిందిగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి సూచిస్తున్నారు.

మదనపల్లెలో ఒకటి

ప్రజాశక్తి- మదనపల్లె

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శనివారం కరోనా పాజిటివ్ కేసు వెలుగుచూసింది. మదనపల్లెలో ఇదే తొలి కేసుగా నమోదవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. పట్టణానికి చెందిన ఓ నిరుద్యోగ యువకుడు ఇటీవల ఉద్యోగ వేటలో భాగంగా కేరళ రాష్ట్రానికి వెళ్లారు. అక్కడ పనిచేస్తుండగా దగ్గు, జ్వరంతో పరిస్థితి విషమించడంతో మదనపల్లెలో ఉండే తన సోదరికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి వెళ్లిన సోదరి, ఎర్నాకులంలోని మెడికల్ సెంటర్లో వైద్య పరీక్షలు చేయించగా కరోనా పాజిటివ్ అని తేలింది. ప్రాథమిక చికిత్స అనంతరం తమ్ముడిని మదనపల్లెకు తీసుకొచ్చి హోమ్ క్వారెంటైన్‌లో ఉంచారు. అయినప్పటికీ కుటుంబ సభ్యులకు వ్యాపించే ప్రమాదం ఉండటంతో బాధితుడిని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్చుకోవాలని అధికారులను ఆమె కోరుతున్నారు.

ఆర్‌జియుకెటి దరఖాస్తులకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్‌జియుకెటి-పియుసి) ప్రవేశ దరఖాస్తు గడువును పొడిగించింది. ఈ నెల 2తో ముగుస్తున్న గడువును 10వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు ఆర్‌జియుకెటి అడ్మిషన్ల కన్వీనర్ అమరేంద్రకుమార్ సంద్ర శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పదో తరగతి రీవాల్యుయేషన్, రీ వెరిఫికేషన్‌లో జరిగిన పొరపాట్లు విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దరఖాస్తు గడువు పొడిగించాలని పాఠశాల విద్యాశాఖ.. ఆర్‌జియుకెటిని కోరింది. పాఠశాల విద్యాశాఖ నుంచి వచ్చిన విన్నపం మేరకు పొడిగించినట్లు అమరేంద్ర వెల్లడించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మళ్లీ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసి, రీ వెరిఫికేషన్, రీవాల్యుయేషన్‌లలో మార్కులు పెరిగిన విద్యార్థులు కూడా మరలా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని వివరించారు. సవరించిన మార్కులు ఎస్‌ఎస్‌సి బోర్డు నుంచి పొందుతామని పేర్కొన్నారు.

క్షేత్రస్థాయి సిబ్బంది పారదర్శకంగా ఉండాలి..!

- జిఎస్‌టి రిజిస్ట్రేషన్‌లో అవినీతిపై మంత్రి సీతారామన్

న్యూఢిల్లీ : జిఎస్‌టి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి జరుగుతోందంటూ వచ్చిన ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలని క్షేత్రస్థాయి అధికారులకు మంత్రి సూచించారు. జిఎస్‌టి నంబర్‌ను పొందేందుకు తాను అవినీతికి పాల్పడబోతున్నానంటూ వినోద్ గుప్తా అనే వ్యక్తి లింక్డిన్‌లో పోస్టు చేశారు. తన భార్య, కుమార్తె కలిసి నెలకొల్పిన సంస్థకు జిఎస్‌టి నంబర్ కోసం తాను దరఖాస్తు చేశానని పేర్కొన్నారు. 20 రోజులు దాటినా నంబర్ రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మరోమార్గం లేక జిఎస్‌టి నంబర్ పొందడం కోసం తాను లంచం ఇవ్వనున్నట్టు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వినోద్ గుప్తా పోస్టును స్క్రీన్‌షాట్ తీసి సిబిఐసిని ట్యాగ్ చేస్తూ ట్యాక్స్ నిపుణులు అభిషేక్ రాజారామ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇది కాస్త వైరల్‌గా మారింది. దీనిపై మంత్రి స్పందించాల్సి వచ్చింది. పన్ను చెల్లింపుదారులకు సేవలందించడంతో పాటు వారిని నమ్మకాన్ని చూరగొనడం కూడా ముఖ్యమన్నారు.

స్టీల్ దిగుమతులపై సుంకాలు రెట్టింపు

- 50 శాతానికి పెంపు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా స్టీల్ దిగుమతులపై టారిఫ్‌లను రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ స్టీల్ పరిశ్రమను కాపాడేందుకు ఉక్కు దిగుమతులపై సుంకాలను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నామన్నారు. పెన్సిల్వేనియాలోని యుఎస్ స్టీల్, మోన్ వ్యాలీ వర్క్స్-ఇర్విన్ ప్లాంట్‌లో ట్రంప్ మాట్లాడుతూ.. సుంకాల పెంపు దేశీయ ఉక్కు ఉత్పత్తిదారులను రక్షించడంతో పాటు, అమెరికన్ తయారీని గణనీయంగా పెంచనుందని పేర్కొన్నారు. దీని వల్ల యుఎస్ మరింత సురక్షితంగా ఉంటుందన్నారు. పెంచిన సుంకాలు జూన్ 4వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని ట్రంప్ పేర్కొన్నారు.

ప్రతిపాదిత సుంకాల పెంపు అమల్లోకి వస్తే గృహ నిర్మాణం, ఆటోమోటివ్, నిర్మాణ రంగాలతో సహా ఉక్కుపై ఎక్కువగా ఆధారపడిన పరిశ్రమలకు ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తగా ఉన్న ఉక్కు తయారీదారులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు యుఎస్‌కు స్టీల్ ఎగుమతులు చేసే దేశాల్లో ఆందోళన నెలకొంది. ఉక్కుపై ఇప్పటికే పెంచిన సుంకాల ప్రభావం దక్షిణ కొరియా వంటి దేశాలపై కనిపిస్తోంది. మార్చి నెలలో అమెరికాకు

సియోల్ నుంచి స్టీల్ ఉత్పత్తుల ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే దాదాపు 19 శాతం తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి 2024లో అమెరికా 26.2 మిలియన్ టన్నుల ఉక్కును దిగుమతి చేసుకుంది. యూరోపియన్ యూనియన్‌ను మినహాయించి ప్రపంచంలోనే అతిపెద్ద ఉక్కు దిగుమతిదారుగా ఉంది. భారత్ నుంచి గతేడాది ఏప్రిల్ - నవంబర్‌లో అమెరికాకు 2.3 బిలియన్ డాలర్ల స్టీల్ ఎగుమతులు జరిగాయి. అల్యూమినియం ఉత్పత్తుల ఎగుమతి 516 మిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. ట్రంప్ 2018లో తొలిసారి ఎన్నికైన సమయంలోనూ భారత స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెంచారు. తాజా టారిఫ్‌ల పెంపు భారత ఉక్కు పరిశ్రమపై ఎలాంటి ప్రభావం చూపనుందో వేచి చూడాలి.

పునర్ వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బందిపై వేటు

- మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల

వాషింగ్టన్ : తమ సంస్థల్లో ఉద్యోగులను తొలగించడానికి ప్రధాన కారణం సిబ్బంది పనితీరు సరిగ్గా లేకపోవడం కాదని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల అన్నారు. ఇటీవల దాదాపు 6,000 మంది ఉద్యోగులను లేదా ప్రపంచంలోని మొత్తం మానవ వనరుల్లో 3 శాతం మందికి ఉద్వాసన పలికింది. దీనిపై సత్య నాదేళ్ల తాజాగా వివరణ ఇచ్చారు. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే తొలగింపులు చేయాల్సి వచ్చిందని ఉద్యోగులతో జరిగిన మీటింగ్‌లో ఆయన పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ కంపెనీ తన కోపైలెట్ ఎఐ అసిస్టెంట్‌లను మరింత వేగంగా వినియోగదారులకు చేర్చడం మీద కూడా దృష్టి సారించిందన్నారు. దీనికోసం కొన్ని సంస్థలతో ఒప్పందాలను కూడా కుదుర్చుకుందన్నారు. ఎఐ టూల్స్ వాడకం మాత్రమే కాకుండా ఇందులో ఉద్యోగులకు సైతం శిక్షణ ఇవ్వాల్సిన ఉందని పేర్కొన్నారు.

లైంగిక దాడుల ఘటనలపై హోంమంత్రి సీరియస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో లైంగిక దాడుల ఘటనలపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో బాలికపై లైంగిక వేధింపుల ఘటనపై ఆమె స్పందించారు. ఎస్‌పితో శనివారం మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రిటైర్డు టీచర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. చిత్తూరు జిల్లా, రేణిగుంట మండలం, చెంగారెడ్డిలో జరిగిన దారుణంపై హోంమంత్రి సీరియస్ అయ్యారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ ప్రసన్నకుమార్ అనే యువకుడిని వెంటనే పట్టుకుని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు హోంమంత్రికి పోలీసులు వివరించారు.

నిందితుడికి కఠిన శిక్ష - మహిళా కమిషన్

మచిలీపట్నంలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి శైలజ తెలిపారు. బాలికకు మహిళా కమిషన్ అండగా ఉంటుందని చెప్పారు. బాలిక, ఆమె కుటుంబ సభ్యులతో ఫోన్‌లో శనివారం మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలిక వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, తల్లిదండ్రుల అప్రమత్తతతో ప్రమాదం నుంచి బయటపడిందని చెప్పారు. ఈ సంఘటనపై కృష్ణా జిల్లా ఎస్‌పితో మాట్లాడారు. పోక్సో కేసు నమోదు చేసి రోజులు గడుస్తున్నా నిందితుడిని పోలీసులు ఎందుకు అదుపులోకి తీసుకోలేదని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

'పది' మూల్యాంకనంలో ప్రభుత్వ ఆర్భాటంతో విద్యార్థులకు నష్టం

- రివాల్యువేషన్ ఫీజు తిరిగి చెల్లించాలి
- ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి పరీక్షల మూల్యాంకనంలో ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి ఉపాధ్యాయులను బాధ్యుల్ని చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్రకమిటీ విమర్శించింది. ఈ విధానాన్ని ఖండిస్తున్నామని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి రామ్మోహన్‌రావు, కె ప్రసన్నకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్కరణల పేరుతో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 7 రోజుల్లో పదో తరగతి పరీక్ష ఫలితాలు ఇచ్చామని సంబంధిత మంత్రి ఆర్భాటం చేస్తున్నారని పేర్కొన్నారు.

15 రోజులు చేయాల్సిన మూల్యాంకనం ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి వారం రోజుల్లోనే ఫలితాలు ఇవ్వడం గొప్పలకు పోవడం కాదా అని ప్రశ్నించారు. ఎవరి ప్రయోజనాల కోసం ఇంత హడావుడిగా ఫలితాలు ఇవ్వాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఇంటర్ తరగతులను హడావుడిగా ప్రారంభించి కార్పొరేట్లకు కొమ్ముకాయడం కోసమే ఈ చర్యలని విమర్శించారు. ప్రభుత్వం లోపాలను ఉపాధ్యాయుల మీదకు నెట్టివేయడం ఎంతవరకూ సమంజసమని, ఇది హేయమైన చర్య అని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఈ చర్యలు నిలిపివేసి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . విద్యార్థుల నుంచి వసూలు చేసిన రివాల్యువేషన్ ఫీజులను వెంటనే వారికి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు.

వైద్య కళాశాలలను 'ప్రైవేటు'కు ఇవ్వొద్దు

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కొత్తగా ప్రారంభించిన 17 వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి పత్రికల్లో వస్తున్న కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒడ్డుపల్లి నల్లప్ప, అండ్ర మాల్యాద్రి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలను 66 ఏళ్ల లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే వాదన వినిపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి స్పష్టత ఇవ్వాలని కోరారు. వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవడమే కాకుండా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెడికల్ సీట్లు అమ్ముకునేందుకు తెచ్చిన జిఓలు 107, 108ని రద్దు చేస్తామని విశాఖలో యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ హామీ ఇచ్చారని, ఈ మాటకు కట్టుబడి ఆ జిఓల రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు, ప్రజలకు నష్టం చేసే ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమానికి పిలుపునిస్తామన్నారు.

డిజిపిగా గుప్తా బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంగళగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా శనివారం బాధ్యతలు స్వీకరించారు. 1992 బ్యాచ్‌కు చెందిన గుప్తా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ పోస్టులో కొనసాగుతూ ఇన్‌ఛార్జి డిజిపిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శనివారం పూర్తి స్థాయి డిజిపిగా బాధ్యతలు చేపట్టారు. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా గుప్తాను పలువురు సీనియర్ పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

జలవనరుల శాఖలో 7,174 పనులకు రూ.344 కోట్లు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జలవనరులశాఖలో 7,174 పనుల నిర్వహణకు సంబంధించి రూ.344.39 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. మొత్తం 11 మంది చీఫ్ ఇంజినీర్ల పరిధిలో గతంలో ప్రతిపాదించిన పనులకు గానూ ఈ నిధులు విడుదల చేసినట్లు జలనవరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతపురం సిఇ పరిధిలోని 234 పనులకు రూ.21.11 కోట్లు, తిరుపతి సిఇ పధిలో 303 పనులకు రూ.21.27 కోట్లు, కర్నూలు సిఇకి 474 పనులకు రూ.37.31 కోట్లు, కడప సిఇకి 80 పనులకు రూ.7.05 కోట్లు విడుదల చేశారు. అలాగే ఒంగోలు సిఇకి 71 పనులకు రూ.508 కోట్లు, గుంటూరు ఎన్‌ఎస్‌పి సిఇకి 801 పనులకు రూ.37.44 కోట్లు, విశాఖపట్నం సిఇకి 536 పనులకు రూ.23.89 కోట్లు విడుదల చేశారు. దవళేశ్వరం (పిఐపి) సిఇకి 80 పనులకు రూ.4.65 కోట్లు, గోదావరి డెల్టా సిస్టమ్స్ సిఇకి 1,752 పనులకు రూ.81.06 కోట్లు, విజయవాడ సిఇకి 1,412 పనులకు రూ.50.26 కోట్లు, చిన్న, మధ్యతరహా ప్రాజెక్టుల సిఇకి 1,431 పనులకు రూ.55.21 కోట్లు మొత్తం రూ.344.39 కోట్లు విడుదల చేశారు. ఈ నిధులు ఆయా సిఇల ఖాతాలకు చేరాయని అందులో పేర్కొన్నారు.

యోగాంధ్రలో 1.13 కోట్ల మంది నమోదు

- నోడల్ అధికారి కృష్ణబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు నమోదు చేసుకుంటున్న వారి సంఖ్య కేవలం పది రోజుల్లోనే 1.13 కోట్లకు చేరుకుందని వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి ఎమ్‌టి కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి రోజురోజుకూ స్పందన పెరుగుతుందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 21 నుంచి 30 నాటికి 69.92 లక్షల మంది నమోదు లక్ష్యంగా ఉండగా, వాస్తవ నమోదు 1,13,47,935గా ఉందన్నారు. మాస్టర్ ట్రైనర్ల నమోదు 408 శాతం అధికంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి అధికార యంత్రాంగం కృషితో పాటు యోగాపై పెరుగుతున్న ఆసక్తిని సూచిస్తుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్దయెత్తున కొనసాగిస్తున్నారని తెలిపారు. విశాఖపట్నం ఆర్‌కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకూ జరిగే యోగా ప్రదర్శనలో భారీగా ప్రజలు భాగస్వాములవుతారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ట్రిపుల్ ఐటిలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పెంపు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ నుంచి వచ్చిన విన్నపం మేరకు ఆర్‌జియుకెటి పియుసి ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరించే చివరి తేదీని 2025 జూన్ 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు ఆర్‌జియుకెటి అడ్మిషన్ల కన్వీనర్ డాక్టర్ ఎస్.అమరేంద్రకుమార్ తెలిపారు. ఈ పొడిగింపును అనుసరించి ఇంకా దరఖాస్తు చేయని విద్యార్థులు జూన్ 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి www.rgukt.in వెబ్‌సైట్ ద్వారా గానీ, AP Online కేంద్రం ద్వారాగానీ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ఇప్పటికే దరఖాస్తు చేసి, పున:లెక్కింపు లేదా పున:మూల్యాంకనంలో తమ మార్కులు పెరిగిన విద్యార్థులు కూడా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. సవరించిన మార్కులు నేరుగా ఎస్‌ఎస్‌సి బోర్డు నుంచి పొందనున్నట్లు పేర్కొన్నారు.

పిడుగుపాటుకు ఇద్దరు మృతి

ప్రజాశక్తి- కొత్తూరు, సరుబుజ్జిలి (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి, కొత్తూరు మండలాల్లో పిడుగుపాటుకు శనివారం ఇద్దరు మరణించారు. స్థానికుల కథనం మేరకు.. సరుబుజ్జిలి మండలంలోని బుడ్డివలసకు చెందిన బూరాడ అప్పలనాయుడు (55) తన పొలంలో పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా కురిసిన వర్షానికి ఉరుములు, మెరుపులు తోడయ్యాయి. దీంతో, ఆయనకు సమీపంలో పిడుగుపడడంతో స్పృహ కోల్పోయారు. గమనించి తోటి రైతులు సరుబుజ్జిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అప్పలనాయుడును తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు పరీక్షించిన వైద్యులు ధ్రువీకరించారు. కొత్తూరు మండలం ఆకులతంపరలో గొర్రెల కాపరి పెయ్యిల సింహాచలం (79) గ్రామ సమీపంలో మూగజీవాలను మేపుకుంటుండగా పిడుగుపాటుకు గురై మరణించారు.

12 వరకు మింత్రా ఎండ్ ఆఫ్ రీజన్ సేల్..

హైదరాబాద్ : ప్రముఖ ఇ-కామర్స్ వేదిక మింత్రా ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ (ఇఒఆర్‌ఎస్)ను జూన్ 12 వరకు కొనసాగించనున్నట్లు తెలిపింది. ఇఒఆర్‌ఎస్ 22వ ఎడిషన్‌లో 10,000 పైగా బ్రాండ్లు తమ 40 లక్షల ఉత్పత్తులను అమ్మకానికి అందుబాటులో ఉంచాయని మింత్రా రెవెన్యూ అండ్ గ్రోత్ హెడ్ భరత్ కుమార్ తెలిపారు. పలు కొనుగోళ్లపై క్యాష్‌బ్యాక్‌తో పాటు పలు కార్డులపై 10 శాతం వరకు తక్షణ తగ్గింపును అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

యథేచ్ఛగా నకిలీ విత్తనాల అమ్మకం

- ఏటా నష్టపోతున్న పత్తి రైతులు
- అందని పరిహారం
- దళారులతో అధికారుల కుమ్మక్కు?

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

కరువు నేలపై నకిలీ విత్తనాలు పత్తి రైతుల మెడపై కత్తిలా మారుతున్నాయి. ఖరీఫ్ సాగు ప్రారంభానికి ఇంకా సమయం ఉన్నా ఇప్పటికే మార్కెట్లో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతేడాది యుఎస్, కావేరి, 609, ఆధ్యా, బౌన్సర్, గాయత్రి గోల్డ్, వేద, జాదూ, నందిని, శక్తి ప్లస్ తదితర రకాల పేరుతో వీటిని విక్రయించారు. ఈ ఏడాది వాటితోపాటు తెలంగాణలోని గద్వాల్, శాంతినగర్ నుంచి లూజు విత్తనాలు సంచుల్లో తీసుకొచ్చి నేరుగా గ్రామాల్లో రైతులకు విక్రయిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు కేంద్రంగా రాష్ట్రంలో ఇతర జిల్లాలకు కూడా నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయి. విక్రయాలు సాగించే దళారులతో వ్యవసాయ శాఖలోని కొందరు కీలక అధికారులు కుమ్మక్కైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తి సాధారణ సాగు ఆరు లక్షల ఎకరాలు. గతేడాది 6.25 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది సాగు లక్ష్యం రూ.6.50 లక్షల ఎకరాలు. నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. నకిలీ విత్తనాల విక్రేతలకు కొందరి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు, ఆదోని, కోడుమూరు, పత్తికొండ, తుగ్గలి, గూడూరు, సి.బెళగల్, మంత్రాలయం ప్రాంతాల్లో యథేచ్ఛగా నకిలీ పత్తి విత్తనాలను ఏటా విక్రయిస్తున్నారు. వీటిని కొనుగోలు చేసి దిగుబడి రాక పత్తి రైతులు నష్టపోతున్నారు. ఎలాంటి అనుమతులూ లేకున్నా నకిలీ విత్తనాలను పట్టణాల్లో వివిధ పేర్లతో ప్యాకెట్లలోనూ, గ్రామాల్లో లూజుగానూ విక్రయిస్తున్నారు. ధర తక్కువంటూ, అధిక దిగుబడి వస్తుందంటూ నమ్మబలుకుతూ రైతులకు అంటగడుతున్నారు. మార్కెట్లో 400 గ్రాముల పత్తి విత్తనాల ప్యాకెట్ ధర రూ.800 నుంచి రూ.వెయ్యి ఉంటే, నకిలీ విత్తనాలను కిలో రూ.700 నుంచి రూ.900కు విక్రయిస్తున్నారు. అప్పుపై కూడా ఇచ్చి ప్రాంసరీ నోటు రాయించుకుంటున్నారు. దిగుబడి సరిగ్గా రాకపోతే డబ్బు వెనక్కి ఇస్తామని నమ్మబలుకుతున్నారు. కొన్న విత్తనాలకు రశీదులు ఇవ్వడం లేదు. నకిలీ విత్తనాల వల్ల మోసపోయామని తెలుసుకున్న రైతులు విక్రయదారులను ప్రశ్నిస్తే భూమి సరిగ్గా లేదనో, నీరు సరిగ్గా అందలేదనో సాకులు చెబుతుండడం, పంట నష్టపోయినప్పటికీ రైతుల నుంచి విత్తనం డబ్బులు ముక్కు పిండి వసూలు చేయడం ఏటా పరిపాటిగా మారింది. జిల్లాలో కొన్నేళ్లుగా ఇదే తంతు సాగుతున్నా అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. 2021 ఖరీఫ్‌లో కావేరీ జాదు విత్తనాల వల్ల 18 మండలాలకు చెందిన 1,899 మంది రైతులు నష్టపోయారు. 2022లో దాదాపు 1,500 మంది రైతులకు నష్టం వాటిల్లింది. 2023, 2024లోనూ నష్టపోయిన వారు అంతే సంఖ్యలో ఉంటారని అంచనా. వీరికి కంపెనీల నుంచి ఎటువంటి నష్టపరిహారమూ అందలేదు.

మార్కెట్‌లో విక్రయిస్తున్న నకిలీ పత్తి విత్తనాలు

నకిలీలను అరికట్టాలి

నకిలీ విత్తనాలను ప్రభుత్వం అరికట్టాలి. ఒక పక్క కరువు, మరో పక్క గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతులను నకిలీ విత్తనాలు తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. వీటిని విక్రయించే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను అందించి రైతులు నష్టపోకుండా ఆదుకోవాలి.

-జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి

ముగిసిన నందిగం సురేష్ పోలీసు కస్టడీ

ప్రజాశక్తి మంగళగిరి (గుంటూరు జిల్లా)

వైసిపి నేత, బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ మూడు రోజుల పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. ఈ నెల 17న ఉద్దండ రాయునిపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుపై దాడి కేసులో నందిగం సురేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆయనను కోర్టులో హాజర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. రిమాండ్‌లో ఉన్న సురేష్‌ను పోలీసులు విచారణ నిమిత్తం మూడురోజులపాటు కస్టడీకి తీసుకున్నారు. గత బుధవారం సురేష్‌ను తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. మూడో రోజైన శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు తుళ్లూరు సిఐ విచారించారు. మూడురోజుల గడువు ముగియడంతో సురేష్‌ను వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టుకు తీసుకొచ్చారు. న్యాయమూర్తి లేకపోవడంతో ఇన్‌ఛార్జ్ కోర్టులో హాజరు పరిచారు. జూన్ 2న మరలా కోర్టుకు హాజరుకావాలని న్యాయమూర్తి ఆదేశించారు. సురేష్ తరపు న్యాయవాది చిరంజీవి మాట్లాడుతూ మాజీ ఎంపి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. సామాన్య మనిషి కన్నా హీనంగా పోలీసులు చూశారని ఆరోపించారు.

మంగళగిరి కోర్టుకు హాజరైన మాజీ ఎంపి నందిగం సురేష్

సామాజిక సేవలకు రూ.1.23 కోట్లు : వి-గార్డ్

హైదరాబాద్ : గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కార్పొరేట్ సామాజిక సేవలు (సిఎస్‌ఆర్) కోసం రూ.1.23 కోట్లు ఖర్చు చేసినట్లు వి-గార్డ్ ఇండస్ట్రీస్ తెలిపింది. విద్య, వైద్యం తదితర రంగాలకు ప్రధాన మద్దతును అందించినట్లు పేర్కొంది. రెండు రాష్ట్రాల్లో కొన్నివేల మంది జీవితాలు బాగు చేసే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొంది. దేశ వ్యాప్తంగా రూ.5.50 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపింది.

పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చడానికే మహానాడు : బొత్స

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఏడాది పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చడానికే టిడిపి కడపలో అట్టహాసంగా మహానాడును నిర్వహించిందని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. విశాఖలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మహానాడుతో మరోసారి ప్రజలను బాబు మోసపుచ్చారన్నారు. మహానాడు ద్వారా రాష్ట్ర ప్రజలకు అధికార పార్టీగా టిడిపి ఏ చెప్పిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సభ్యత మరిచి దారుణమైన భాషతో వ్యక్తిగత దూషణలు చేసేందుకే మహానాడును పరిమితం చేశారని విమర్శించారు. చివరికి రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల జవాబు పత్రాలను కూడా సరైన విధంగా మూల్యాంకనం చేయించలేని స్థాయికి విద్యాశాఖను తీసుకువెళ్లిన ఘనత టిడిపి కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కడపలో జరిగినదంతా పెద్ద డ్రామా అని, కొత్త టెక్నిక్‌లతో లేనివి ఉన్నట్లుగా చూపించారని విమర్శించారు. ప్రజలకు హామీ ఇచ్చిన పథకాలను ఎప్పుడు, ఏ తేదీల్లో అమలు చేస్తారో మహానాడు సాక్షిగా ఎందుకు చెప్పలేకపోయారని ప్రశ్నించారు. ఏడాది టిడిపి కూటమి పాలనలో ప్రజలకు జరిగిన మోసాన్ని ఎత్తి చూపుతూ జూన్ 4న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని వైసిపి ఆధ్వర్యాన నిర్వహించనున్నామని తెలిపారు. ఆ రోజు ప్రజలను కలుపుకుని నిరసనలు, ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నామన్నారు. ఉర్సాకు ఎంతకు భూములు ఇచ్చారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

ఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న వేణుగోపాల్ కాలనీ నిర్వాసితులు

దోషులను గుర్తించడంలో అలసత్వం వద్దు

- వేణుగోపాల్ కాలనీ కూల్చివేతపై ఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

వేణుగోపాల్ కాలనీ కూల్చివేత ఘటనలో దోషులను గుర్తించడంలో అలసత్వం వహిస్తున్నారని, విచారణ అధికారిగా డిఎస్‌పి స్థాయి వారిని కేటాయించాలని వేణుగోపాల్ కాలనీ వాసులు తిరుపతి ఎస్‌పి హర్షవర్ధన్‌రాజును శనివారం కోరారు. మే 26న అర్ధరాత్రి 300 మంది గుర్తు తెలియని వ్యక్తులు ఏడు జెసిబిలను, ట్రాక్టర్ తీసుకొచ్చి తమ కాలనీలోని ఇళ్లను ధ్వంసం చేశారని, బంగారం, డబ్బులు, విలువైన వస్తువులను దోచుకెళ్లారని ఎస్‌పికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో కేసు నమోదు చేయడం, విచారణ వేగవంతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం కనిపిస్తోందని బాధితులు వాపోయారు. సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఇళ్లను కూల్చివేసిన ఘటనలో ఇప్పటి వరకూ తిరుచానూరు పోలీసులు బాధ్యులైన వారిని గుర్తించడంలో లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఘటన జరిగి ఐదు రోజులవుతున్నా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్నారు. ఘటన జరగడానికి కారకులైన విశ్రాంత ఐఆర్‌ఎస్ సిఎన్ రాజన్‌బాబు, ఆయన భార్య సి.నిర్మల, వెంకటరమణారెడ్డి, చంద్రగిరి మస్తాన్, మునిరెడ్డిలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎస్‌పికి విన్నవించారు. ఫిర్యాదు చేసిన వారిలో సిపిఎం నాయకులు బుజ్జి, వేణుగోపాల్ కాలనీ నిరాశ్రయులు చంద్రకళ, పద్మావతి, రిషి, శ్రీరామ్‌నాయక్ ఉన్నారు.

'కాకాణి'తో సజ్జల ములాఖత్

- పలు విషయాలపై ఇరువురి మధ్య చర్చ!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి నెల్లూరు జైల్లో ములాఖత్ అయ్యారు. శనివారం ఉదయం కొత్తూరులోని జిల్లా జైల్లో ఆయనను పరామర్శించారు. పలు విషయాల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. అనంతరం సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని జైల్లో పెట్టిందన్నారు. తప్పు చేసుంటే విచారణ జరపాలని, అలా కాకుండా వ్యవస్థలను చేతుల్లో పెట్టుకొని వైసిపి నాయకులను జైల్లో పెడుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వంలో న్యాయబద్ధంగా వ్యవహరించామని, చంద్రబాబు నాయుడుని విచారణ అనంతరం మాత్రమే అరెస్ట్ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులను జైలుకు పంపుతున్నారని, ఇది ఇలానే కొనసాగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, తాము అధికారంలోకి వస్తే ఇంతకన్నా దారుణమైన పరిస్థితులుంటాయని హెచ్చరించారు. చంద్రబాబునాయుడుకు, లోకేష్‌కు తొత్తులుగా అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అనంతరం పొదలకూరు రోడ్డులోని కాకాణి నివాసానికి ఆయన వెళ్లారు. కాకాణి కుమార్తె పూజితను కలిసి మాట్లాడారు. గోవర్ధన్‌రెడ్డి ఎలాంటి తప్పూ చేయలేదని, టిడిపి కూటమి ప్రభుత్వం కుట్రతోనే అరెస్ట్ చేసిందన్నారు. న్యాయస్థానంలో కాకాణికి క్లీన్ చిట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని కాకాని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి, మేరుగ మురళి, మాజీ ఎమ్మెల్యే కె.సంజీవయ్య, తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సజ్జల

డిఎస్సీ ప్రత్యేకం -ఎస్ఎ/ఎస్‌జిటి

కె.ఎస్.లక్ష్మణరావు,
మాజీ శాసనమండలి సభ్యులు,
సెల్ : 8309965083

విద్యా దృక్పథాలు-ఉపాధ్యాయ సంఘాల ప్రాధాన్యత

ఉపాధ్యాయ వృత్తి సంఘాలు (Professional Development of Teachers through Teacher Organisations)

వ్యక్తి బలం కంటే సంఘ బలం గొప్పదనే నానుడి మనందరికీ తెలిసిందే. ఉపాధ్యాయ సమస్యల సాధన కోసమే కాదు ఉపాధ్యాయ వృత్తి ప్రయోజనాలకూ ఉపాధ్యాయ సంఘాలు ఎంతైనా అవసరం. ఈ అవసరాన్ని గుర్తించిన జాతీయ విద్యా విధానం (1986) "ఉపాధ్యాయ వత్తి సమగ్రతను కాపాడటంలో, ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంపొందించడంలో, వృత్తిపరమైన దుష్ప్రవర్తనను అరికట్టడంలో ఉపాధ్యాయ సంఘాలు ప్రముఖ పాత్ర నిర్వహించాలి" అని ఉద్బోదించింది.

జాతీయ స్థాయిలో ఉన్న అనేక ఉపాధ్యాయ సంఘాలతోపాటు మన రాష్ట్రంలో APTF, UTF, STU లాంటి సంఘాలు నాణేనికి రెండు ముఖాలైన బాధ్యతల నిర్వహణకు, హక్కుల సాధనకు ప్రముఖంగా పని చేస్తున్నాయి.

ఉపాధ్యాయ సంఘాల విధులు

1. ఉపాధ్యాయులకు న్యాయమైన సాంఘిక, ఆర్థిక, వృత్తిపరమైన అంతస్థు ఉండేలా చూడటం.
2. వృత్తిపరమైన ప్రయోజనాలను కాపాడటం.
3. సంతృప్తిదాయకమైన పని, సర్వీస్ పరిస్థితులు ఏర్పాటు చేయబడేలా కృషిసల్పడం.
4. ఉపాధ్యాయుల వృత్తి సామర్థ్యాల్ని పెంచడానికి తగిన కార్యక్రమాలు నిర్వర్తించడం.
5. సబ్జెక్ట్ టీచర్ అసోసియేషన్లను ఏర్పాటు చేసి వివిధ సబ్జెక్టుల బోధనను మెరుగు పరచడం.
6. ఉపాధ్యాయ నీతి నియమావళిని రూపొందించి దానిని అందరూ పాటించేలా చూడటం.
7. ఉత్తీర్ణతా శాతం పెంచడం కోసం చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉచిత బోధనా తరగతులను నిర్వహించడం.
8. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల నివ్వడం.
9. విద్యార్థుల్లో మానసిక సామర్థ్యాలను పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలను నిర్వర్తించడం.
10. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వర్తించడం.
11. విశిష్ట సేవలందించిన విద్యావేత్తలను సన్మానించడం.
12. మారుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల కనుగుణంగా విద్యా రంగంలో తీసుకురావల్సిన మార్పుల గురించి ప్రభుత్వానికి తెలియజేయడం.
13. విద్యకు సంబంధించిన లక్ష్యాల సాధనకు కషి సల్పడం.
14. ఉపాధ్యాయుల బోధనా స్థాయిని పెంపొందించడం.
15. జాతీయ సమైక్యతకు కషి సల్పడం.
16. ఇతర ఉపాధ్యాయ సంఘాలతో సఖ్యతగా ఉండి ఉమ్మడి కార్యక్రమాలు నెరపడం.
17. ఉపాధ్యాయులు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి వేదికగా ఉండటం.
18. ఉపాధ్యాయ నియామక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు శిక్షణా శిబిరాలు నిర్వహించడం.
19. విద్యా విధానాలు రూపొందించేటప్పుడు, విద్యా ప్రణాళికలు తయారు చేసేటప్పుడు ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఉండేలా చూడటం.
20. ఉద్యోగ విరమణ తర్వాత రావాల్సిన పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ సకాలంలో ఉపాధ్యాయులకి అందేలా చూడటం.

ఈ విధుల నిర్వహణ ద్వారా ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ గుర్తింపు పొంది ఉపాధ్యాయ సేవ, విద్యార్థి పేవ, ప్రభుత్వ సేవ, సమాజ సేవ సక్రమంగా, సఖ్యంగా, సంతోషంగా చేయాలి. ఇంగ్లాండ్‌లో 1870లో 'ది నేషనల్ యూనియన్ ఆఫ్ టీచర్స్' ద్వారా ప్రారంభమైన ఈ స్ఫూర్తి భావి తరాలకు అందాలి. ఉపాధ్యాయులు సుఖసంతోషాలతో వర్థిల్లాలి. విద్యారంగం దిన దిన ప్రవర్ధమానంగా భాసిల్లాలి.

జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ విద్యాసంస్థలు (National/State Level Organisations for Teacher Education)

గుణాత్మక ఉపాధ్యాయ విద్యలో భాగంగా సామర్థ్య ఆధారిత, సాధాన ఆధారిత ఉపాధ్యాయ విద్యను అందించడంలో ఈ క్రింది వ్యవస్థలు, సంస్థలు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయో తెలుసుకొందాం.

జాతీయ స్థాయి ఉపాధ్యాయ సంస్థలు (National Level Teacher Organisations)

1. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (NCTE)

ఉపాధ్యాయ విద్యా సంస్థల స్థాపన, కోర్సుల నిర్వహణ, భౌతిక మానవ వనరులకు సంబంధించిన నియమాలను రూపొందించి, అమలు చేస్తుంది. వివిధ స్థాయిల్లోని ఉపాధ్యాయ అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు, ఛాత్రోపాధ్యాయులకు ఉండాల్సిన అర్హతలను నిర్ణయిస్తుంది. ఉపాధ్యాయ విద్యా కోర్సులు లేదా శిక్షణకు సంబంధించిన అడ్మిషన్ విధానాలు, ఛాత్రోపాధ్యాయుల ఎంపిక పద్ధతులు, కోర్సు కాల పరిమితి, కోర్సుల పాఠ్యప్రణాళికలు లాంటి వాటి గురించిన నియమాలను రూపొందిస్తుంది. ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన అనేక అంశాలపై సర్వేలు, స్టడీలు నిర్వహించి వాటి ఫలితాలను ప్రచురిస్తుంది. ఉపాధ్యాయ విద్యపై తాను స్వయంగా - పరిశోధనలు నిర్వహించబడంతో పాటు, వాటిని ప్రోత్సహిస్తుంది. పుస్తకాలు, పత్రికలు, నియమావళిలను ప్రచురిస్తుంది.

2. జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ (NCERT)

ఉపాధ్యాయ విద్యారంగంలోని అన్ని రంగాల్లో పరిశోధనలను నిర్వహిస్తుంది, సహాయపడుతుంది, సమన్వయపరుస్తుంది. అభివృద్ధిపరుస్తుంది. ఉపాధ్యాయులకు ప్రీసర్వీస్, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయ విద్య, శిక్షణనిస్తుంది. నూతన బోధనాభ్యసన ప్రక్రియలను రూపొందిస్తుంది, అభివృద్ధి పరుస్తుంది. ఉపాధ్యాయ అధ్యాపకులు, ఉపాధ్యాయులు నిర్వహించిన పరిశోధనలకు ప్రతి సంవత్సరం జాతీయ అవార్డులనిస్తుంది. వికలాంగుల బోధనలో పాల్గొనే ఉపాధ్యాయుల కోసం సెల్ఫ్ లెర్నింగ్ మెటీరియల్‌ను రూపొందించింది. టెలివిజన్; రేడియో పాఠాల్ని ఉపాధ్యాయుల కోసం ప్రసారం చేస్తోంది.

3. కేంద్రీయ విద్యా సాంకేతిక సంస్థ (CIET)

ఉపాధ్యాయుల్లోని సామర్థ్యాలను వెలికితీయడానికి, అభివృద్ధి పరచడానికి, ప్రోత్సహించడానికి తగిన టెలివిజన్, రేడియో కార్యక్రమాలు, ఫిల్మ్, కంప్యూటర్ ప్రోగ్రామ్‌లు వారికి అందించబడుతున్నాయి. స్క్రిప్ట్ తయారీ, మీడియా ప్రొడక్షన్ మీడియా కమ్యూనికేషన్; మీడియా రీసెర్చ్ లాంటి అంశాల్లో ఉపాధ్యాయులకు శిక్షణనిస్తుంది. మీడియా కార్యక్రమాలపై పరిశోధన, పునఃపరిశీలన, అభివృద్ధి పర్చటం ద్వారా బోధనలో విప్లవాత్మక మార్పులను తెస్తోంది.

4. ది ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్శిటీ (EFLU)

ఉపాధ్యాయుల్లో ఇంగ్లీష్ బోధనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఉపాధ్యాయుల కోసం రేడియో పాఠాలను, టెలివిజన్ పాఠాలను రూపొందించి ప్రసారం చేస్తోంది. రెగ్యులర్‌గాను, పార్ట్‌టైమ్‌గాను ఇంగ్లీష్ సర్టిఫికెట్ డిప్లొమా, డిగ్రీ, పరిశోధనా డిగ్రీలను చదువుకోడానికి అవకాశం కల్పించడం ద్వారా ఉపాధ్యాయుల వృత్యంతర అభివృద్ధికి తోడ్పడుతోంది. ఇంగ్లీష్ ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని సాధించడానికి వివిధ రకాల ప్రచురణలను చేపడుతోంది.

రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సంస్థలు (State Level Teacher Organisations)

5. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (SCERT)

ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ అధ్యాపకులకు, ఉపాధ్యాయ విద్యా పర్యవేక్షకులకు తగిన కోర్సులను, కార్యక్రమాల్ని రూపొందించి వృత్యంతర శిక్షణనిస్తుంది. విద్యా విధానాలను మెరుగు పరచడానికి, నూతన ప్రక్రియల అమలుకు, బోధనా పద్ధతుల ఉపయోగానికి, బోధనోపకరణాల వినియోగానికి, ఉపాధ్యాయుల పనితీరు అభివృద్ధికి పరిశోధనలు జరిపి ఆ ఫలితాల ఆధారంగా నూతన కార్యక్రమాలని రూపొందిస్తోంది. శిక్షణని ఇస్తుంది. పరీక్షా విధానాలు, నిర్వహణ, పరీక్షా పత్రాల తయారీ, అంతర్గత మూల్యాంకనం లాంటి అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తోంది. వర్క్‌షాపులు, సెమినార్లు, కాన్ఫరెన్సులను నిర్వహిస్తుంది. ఉపాధ్యాయుల వృత్తిపరమైన సామర్థ్యాలను పెంచడానికి రేడియో పాఠాలు, టెలివిజన్ కార్యక్రమాలు, పుస్తకాల ప్రచురణ, పరిశోధనలు లాంటివి చేస్తోంది.

6. రాష్ట్ర విద్యా సాంకేతిక సంస్థ (SIET)

పాఠశాల స్థాయిలోని పాఠ్యాంశాలను విద్యార్థులకు సమర్థవంతంగా అందించడం కోసం రూపొందించబడిన ఆడియో, వీడియో కాసెట్లు మూలంగా ఉపాధ్యాయులలో గుణాత్మకత పెరుగుతోంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల కోసం వివిధ కార్యక్రమాలను రూపొందించింది. దృశ్య శ్రవణ పరికరాల నిర్వహణ, వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ నిస్తోంది. బోధనాభ్యసన సామాగ్రి రూపకల్పనలో, తయారీలో, ఉపయోగించడంలో అధ్యాపకుల సహకారాన్ని అందిస్తోంది.

7. రాష్ట్ర వనరుల కేంద్రం (SRC)

వయోజన విద్యా వ్యాప్తిలో పాల్గొనే ఉపాధ్యాయులైన జిల్లా విద్య, శిక్షణ సంస్థ (DIET) లోని ఉపాధ్యాయ అధ్యాపకులకు శిక్షణనిస్తుంది. వీరు ఈ శిక్షణను తమ ఛాత్రోపాధ్యాయులకు అందించడం ద్వారా అందరికీ విద్య సాధ్యమౌతుంది.

8. ప్రాంతీయ విద్యా సంస్థ (RIE)

వృత్తిపూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలను నిర్వహించి విద్యా ప్రమాణాల పెంపుదలకు తోడ్పడుతోంది. ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన పరిశోధనలు, అభివృద్ధి కార్యక్రమాలు, విస్తరణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పాఠ్యప్రణాళికల అభివృద్ధి, బోధనా పద్ధతుల రూపకల్పన, మూల్యాంకనంలో మెళుకువలను అభివృద్ధి పరుస్తోంది.

9. జిల్లా విద్య, శిక్షణ సంస్థ (DIET)

ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో వృత్తిపూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్య, శిక్షణ నిస్తుంది. అనియత విద్య, వయోజన విద్యా కార్యక్రమాల్లో వున్న ఇన్‌స్ట్రక్టర్లు, సూపర్వైజర్లకు శిక్షణ నిస్తుంది. ప్రాథమిక ఉపాధ్యాయులకు అభ్యసనా కేంద్రంగా పనిచేస్తుంది.

రేపటి సంచికలో : విద్యా రంగ దృక్పథాలు - ప్రాక్టీస్ ప్రశ్నలు

సంపాదకీయం

మళ్లీ కరోనా!

విశ్వమంతా విషపూరితమైన యుద్ధోన్మాద గాలుల నడుమ ఊపిరి సలపనంత ఉద్వేగం వీస్తోంది. మన శ్వాసలో భయం మళ్లీ ఊపిరి పీలుస్తోంది. ఛిద్రమౌతున్న మానవ హక్కులు, ఆకలి కేకలు ఒకవైపు, కుల మతాల వర్ణ వివక్ష, యుద్ధ కాంక్ష ఇంకోవైపు, నిరుద్యోగం, పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. శతాబ్దాలుగా మానవజాతి మనుగడను ప్రశ్నించి, సవాల్ చేసిన మహమ్మారులు చరిత్ర పుటల్లో ఎన్నో వున్నాయి. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించిన ఈ కాలంలోనూ మానవాళిని వణికించింది కరోనా. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. 'ఒక మనిషిని నాశనం చేయవచ్చు, కానీ ఓడించలేరు' అంటారు 'ది ఓల్డ్ మ్యాన్ అండ్ ది సీ' నవల రచయిత ఎర్నెస్ట్ హెమింగ్వే. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి.

'చెవి పెట్టి విన్నావా ఎప్పుడైనా/ అదుపు తప్పిన మనిషి మనుగడలో/ మార్పు కోసం వచ్చిన కుదుపే కదా కరోనా' అంటాడో కవి. ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రంలోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. 'ఈ వేరియంట్లు అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని' నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై... ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడుతున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాలి.

'అంధకారాన్ని చూస్తే భయమేస్తుంది, వెలుతురుని చూస్తే ఆశ నిండుతుంది' అంటారో రచయిత. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా మన ముందు నిలిచే వుంది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తత, సంకల్ప బలంతో మరోసారి కరోనాపై విజయం సాధించడానికి సంసిద్ధులు కావాలి. 'ఘోరమైన కష్టాలు మనల్ని మలుపు తిప్పుతాయి, కానీ వాటిని అధిగమించే మన ధైర్యమే మన నిజమైన బలం' అంటారు 'గాన్ విత్ ది విండ్' నవలా రచయిత్రి మార్గరెట్ మిచెల్. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు, ఈ నేలపై పచ్చబొట్టుగా ముద్రితమైన నెత్తుటి పాదాల గురుతులు ఇంకా పచ్చిగానే వున్నాయి. మట్టి చరిత్ర ఆనవాళ్ల సాక్షిగా, మనిషి ఎన్ని భయోత్పాతాలను అధిగమించలేదూ..., ఎన్ని ప్రాణాంతక వ్యాధుల గొలుసుకట్టు తెంపలేదు. ఒక వేదన నుంచి, ఒక ఉత్పాతం నుంచి ఉదయించిన వేకువగా వజ్ర సంకల్పంతో మనిషి నిలబడాలి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది.

మంచి మాట

ఐక్య ఉద్యమాల ద్వారానే కార్మిక ప్రయోజనాలు కాపాడబడతాయి.

- జ్యోతిబసు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి

ఆత్మ స్తుతి, మోడీ స్తుతి కోసమేనా మహానాడు?

ప్రస్తుతం

ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక జరిగిన తొలి మహానాడు సభ ముగిసింది. తిరుపతి మినహా గతంలో రాయలసీమలో మహానాడు జరగలేదు. కడప జిల్లాలో అంటే వై.యస్.రాజశేఖర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి అధికార పీఠంగా పరిగణించబడుతుంది కనుక అక్కడ మహానాడు నిర్వహించడమే ఒక రాజకీయ సంకేతం లాంటిది. అంగరంగ వైభవంగా భారీ ప్రచారంతో సాగిన ఈ మహానాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు, మంత్రి లోకేష్ లకు అమితమైన సంతోషాన్ని ఇవ్వడంలో ఆశ్చర్యమేమీ లేదు. సభలు మొదలు కాకముందు నుంచే లోకేష్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తారనే ప్రచారం మార్మోగింది. ఐదేళ్ల విరామంతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోవస్తున్నది. కనుక 43 ఏళ్ల తెలుగుదేశం, నాలుగో దఫా పాలన తొలి ఏడాది పూర్తి చేసుకుంటున్న చంద్రబాబు భవిష్యత్ రాజకీయ గమనం ఎలా ఉంటుందనేది అందరి దృష్టిలో కీలకంగా ఉండింది. ఒకవైపు వైసిపి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనుచరులపై వరుస కేసులు, అరెస్టులు సాగుతుండగా మరోవైపు కూటమిలో సర్దుబాట్లు, కేంద్రం సహాయం తీరుతెన్నులు, తెలుగుదేశంలో సీనియర్ జూనియర్ల మధ్య గడబిడలూ, ఆశావహుల అసంతృప్తులు ఇవన్నీ రంగం మీదకు వచ్చాయి. జగన్ ప్రభుత్వ తప్పిదాలపై తీవ్ర అసంతృప్తితో తమను గెలిపించిన ప్రజలకు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల అమలుపై మహానాడులో ఏం చెప్తారోనని సామాన్య జనం కూడా ఎదురుచూశారు.

తెలకపల్లి రవి

అతిశయాలతో ఆత్మ స్తుతి

అట్టహాసాలు, ఆర్భాటాలు చాలా ఉన్నా ఈ అన్ని విషయాల్లోనూ అస్పష్టతనే మిగిలిస్తూ మహానాడు ముగిసింది. రాష్ట్రానికి సంబంధించి గాని, తెలుగుదేశం అంతర్గత వ్యవహారాలకు సంబంధించి గాని నిర్మాణాత్మకంగా నిర్దిష్టంగా చెప్పింది దాదాపు లేదు. పైగా ఇది వ్యూహాత్మకంగా జరిగిందే తప్ప యాదృచ్ఛికం కాదు. అయినా మహానాడు మరునాడే చంద్రబాబు నాయుడు జాతీయ మీడియా లోనూ, సిఐఐ వంటి వేదికలపైనా చేసిన ప్రసంగాలలో ఏపీ బ్రాండ్ ఏదో మారిపోయి పెట్టుబడుల వరద ప్రవహిస్తున్నట్టు తాను అద్భుతమైన పథకాలను రూపకల్పన చేసినట్టు మాట్లాడటం దీనికి కొసమెరుపు. ఎందుకంటే ఆయన చెబుతున్న వాటి నికర ఫలితాలు ఏవీ వచ్చింది లేదు. అసలు ఆ విధానాల పూర్తి స్వరూపం, కాల వ్యవధి నిర్దిష్ట రూపంలో అందుబాటులో లేవు. లోకేష్‌కు ప్రమోషన్ ఎప్పుడు ఎలా ఇస్తారన్నది పూర్తిగా తెలుగుదేశం పార్టీ అంతర్గత విషయమే. కావలసినంత ఎలివేషన్ అయిపోయిందని, డిక్లరేషన్ మాత్రమే మిగిలిందని టిడిపి ముఖ్యులే అంటున్నారు. చంద్రబాబు నాయుడుని మరోసారి రెండేళ్ల కాలానికి అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో ఒక ఘట్టం పూర్తయింది. మిగిలిన నియామకాలకు ఆయనే ముహూర్తం నిర్ణయించుకుంటారు. పదవులకు సంబంధించిన అంశాలు అలా ఉంచితే తెలుగుదేశం పార్టీ రాజకీయ విధానాలు, కూటమి ప్రభుత్వ పాలన విధానాలు మాత్రం ప్రజలందరికీ సంబంధించినవి. దేశాన్ని పాలించే ఎన్డీఏ కూటమికి ప్రధాన మద్దతుదారుగా ఉన్నందువల్ల జాతీయ రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాల మీద కూడా ఒక వైఖరి ప్రకటించాల్సిన బాధ్యత మహానాడుపై ఉండింది. కానీ ఆత్మ స్తుతి, మోడీ స్తుతి, ఆర్భాటపు ప్రకటనలు మినహాయిస్తే ఆ విధమైన రాజకీయ, పరిపాలనా నిర్దేశం ఏదీ కనిపించకపోవడం అతి పెద్ద లోపం. ఆర్థికంగా తీవ్ర లోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన భారీ హామీలు అమలు చేయగలిగిన స్థితిలో లేదు. అందుకోసం టిడిపి మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం అటు నుంచి కనీసం గట్టిగా అడిగే పరిస్థితిలో కూడా లేదు. ఇప్పటికే ఏడాదిలో లక్ష కోట్ల పైన అప్పులు చేశారన్న విమర్శలు మోగుతున్నాయి. తొలి ఏడాదిపై కాగ్ ఇచ్చిన నివేదిక చూస్తే 95 వేల కోట్లు ప్రభుత్వ వ్యయం లోటు కనిపిస్తుంది. వీటికి తోడు ఇంటి పన్ను, కరెంటు చార్జీలు మోత మోగిపోతున్నాయి. ఏపీ అంటే అమరావతి–పోలవరం అనే చంద్రబాబు ఇచ్చిన నిర్వచనంతో తేడాలు చాలా ఉన్నాయి కానీ వాటికి కూడా నిధుల కేటాయింపులు, పునరావాస ప్రణాళికలు ఏమాత్రం జరిగింది లేదు. పోలవరం 2027కు పూర్తి చేస్తామని మహానాడులో చంద్రబాబు హామీ ఇస్తున్నప్పుడు ఈ ప్రశ్నలు రాకుండా ఉండవు. అమరావతికి కేంద్రం సహకరించాలని విభజన చట్టంలో ఉన్నది. కానీ మోడీ సర్కారు ప్రపంచ బ్యాంకు అప్పు ఇప్పించటమే ఘనతగా చెప్పడం తప్ప ఆ హామీ అమలు చేయమని అడిగే ఆలోచన కూడా లేకపోయింది. కేంద్రం బాధ్యతగా ఉన్న రెండు కీలక అంశాల్లోనే ఇంత తడబాటు ఉంటే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఏదో సాధించి పెట్టడం ఊహకందని విషయం. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం పేర మరో 45 వేల ఎకరాలు కావాలని ప్రకటించడం, అసలు రాజధానికే మరో పది వేల ఎకరాలు అవసరమవుతాయని చెప్పడం చూసి జనం నిర్ఘాంతపోతున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు కూడా మరింత భూమిని కేటాయించారు. ఉర్సా భూముల వ్యవహారాన్ని సమర్థించుకున్నారు.

దేశాన్ని పాలించే ఎన్డీఏ కూటమికి ప్రధాన మద్దతుదారుగా ఉన్నందువల్ల జాతీయ రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాల మీద కూడా ఒక వైఖరి ప్రకటించాల్సిన బాధ్యత మహానాడుపై ఉండింది. కానీ ఆత్మ స్తుతి, మోడీ స్తుతి, ఆర్భాటపు ప్రకటనలు మినహాయిస్తే ఆ విధమైన రాజకీయ, పరిపాలనా నిర్దేశం ఏదీ కనిపించకపోవడం అతి పెద్ద లోపం. ఆర్థికంగా తీవ్ర లోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన భారీ హామీలు అమలు చేయగలిగిన స్థితిలో లేదు. అందుకోసం టిడిపి మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం అటు నుంచి కనీసం గట్టిగా అడిగే పరిస్థితిలో కూడా లేదు. ఇప్పటికే ఏడాదిలో లక్ష కోట్ల పైన అప్పులు చేశారన్న విమర్శలు మోగుతున్నాయి. తొలి ఏడాదిపై కాగ్ ఇచ్చిన నివేదిక చూస్తే 95 వేల కోట్లు ప్రభుత్వ వ్యయం లోటు కనిపిస్తుంది. వీటికి తోడు ఇంటి పన్ను, కరెంటు చార్జీలు మోత మోగిపోతున్నాయి. ఏపీ అంటే అమరావతి-పోలవరం అనే చంద్రబాబు ఇచ్చిన నిర్వచనంతో తేడాలు చాలా ఉన్నాయి కానీ వాటికి కూడా నిధుల కేటాయింపులు, పునరావాస ప్రణాళికలు ఏమాత్రం జరిగింది లేదు.

కేంద్రాన్ని అడగరా?

గత ఐదేళ్లు పాలించిన వైసిపి ఈ విషయంలో చూపిన నిర్లక్ష్యం అస్తవ్యస్త నిర్ణయాలు ఎంతైనా ఖండించవచ్చు. కానీ ఆ పేరుతో ప్రస్తుత కర్తవ్యాలను దాటవేయడం, కేంద్రం సహాయంపై ఒత్తిడి పెట్టకపోవడం ఎలా సమర్థనీయం? తమ సొంత కారణాల వల్ల మోడీతో తెలుగుదేశం పోట్లాడటం కష్టం అనుకుంటే అప్పుడు అఖిలపక్ష వేదికల నుంచి రాష్ట్రం తరపున ఒత్తిడి తేవడం సరైన మార్గం. అది విభజిత రాష్ట్రం హక్కు కూడా. కానీ మూడు రోజుల మహానాడులో అంతా మేము చూసుకుంటామనే ఊకదంపుడుతోనే సరిపోయింది. తమను తాము పొగుడుకున్నది చాలక ఎన్టీఆర్ ఏఐ ఇమేజ్ తోనూ పొగిడించుకున్నారు. ఆయన వారసత్వం చూస్తే అయోధ్యకు అద్వానీ రథయాత్ర, బాబ్రీ మసీదు విధ్వంసం అనంతరం ఎన్టీఆర్ బిజెపిని పూర్తిగా దూరంపెట్టారు. కింగ్ మేకర్‌గా అభివర్ణించబడే చంద్రబాబు నాయుడు నిజానికి కింగ్‌బ్యాకర్‌గా మారి అప్పుడు వాజ్‌పేయిని, ఇప్పుడు మోడీని దేశం నెత్తిన రుద్దడానికి ప్రధాన కారకులయ్యారు. హరికిషన్ సింగ్ సూర్జిత్, జ్యోతి బసు, వి.పి సింగ్ వంటి ఉద్దండుల అండదండతో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ గా ఉన్నప్పుడు మాత్రమే ఆయన నిజమైన అర్థంలో కేంద్ర రాజకీయాలలో గౌరవప్రదమైన పాత్ర పోషించ గలిగారు. బిజెపి–ఎన్‌డిఎల దగ్గర ఆయనది వత్తాసు పలికే పాత్ర మాత్రమే. ఆయన మూడుసార్లు విజయం సాధించినప్పుడు బిజెపితో కలిసి ఉన్న మాట నిజమే కానీ రెండుసార్లు కూడా విడగొట్టుకోక తప్పలేదు. ఇప్పుడైనా పరిస్థితి అంతకంటే భిన్నంగా ఉండదు. పత్యేక హోదా, విశాఖ ఉక్కు పరిరక్షణ, అమరావతికి ఇతోధిక సాయం, పోలవరం సత్వర నిర్మాణం కోసం సహాయ పునరావాస నిధులు లాంటివి గట్టిగా అడిగితే తన అస్తిత్వానికే ముప్పు అని తెలుగుదేశం ఆందోళన పడుతున్నది.

ఆడిస్తున్న బిజెపి

చంద్రబాబు నాయుడును జగన్ ప్రభుత్వం అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో నిర్బంధించినప్పుడు పెద్దమ్మ, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మధ్యవర్తిత్వంతో లోకేష్ నేరుగా హోం మంత్రి అమిత్ షా తో మంతనాలు జరిపారు. మహానాడుకు ముందు, సకుటుంబంగా లోకేష్ మోడీని కలుసుకొని రావటం, తర్వాత చంద్రబాబు భేటీ ఇందులో భాగమే. టిడిపిలో సూపర్ సీనియర్లకు నమస్కార బాణం వేసి మొత్తం సారథ్యం అంతా లోకేష్ బృందానికి అప్పగించటం వెనుక నేపథ్యం ఇది. కార్పొరేట్ సంబంధాలు, పి4 వంటివి చంద్రబాబు చూసుకుంటే పార్టీ వ్యవహారాలను, మోడీ–షా లతో రాజకీయ సంబంధాలను లోకేష్ నిర్వహిస్తారనేది ఇప్పుడు టిడిపి వర్గాలు చెబుతున్న మాట. పరిపాలనలో కూడా లోకేశ్ నిర్ణాయకంగా పట్టు సాధిస్తున్నారని అధికార వర్గాలు అంటున్నాయి. పెద్ద మెజారిటీతో ఎన్నికైన తెలుగుదేశం తరపున ఆయన బండి నడిపించడంలో అభ్యంతరం ఉండదు. కానీ బిజెపి రాజకీయ వ్యూహాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సనాతన జపం చేస్తుంటే లోకేష్ కూడా టిడిపిని అదే బాటలో వేగంగా నడిపించడం కొత్త పరిణామం. అందుకే మొత్తం మహానాడులో ఎక్కడా లౌకికతత్వం, మత సామరస్యం కాపాడుకోవడం వంటి మాటలే వినిపించలేదు. ఆ పార్టీ రాజకీయ తీర్మానంలో కూడా ఆ పదాలు లేవు. నిజానికి ఈ సమయంలో పవన్ కళ్యాణ్ తన హరిహర వీరమల్లు పేరిట తీస్తున్న సినిమా కూడా సనాతన ఫార్ములాలో ఔరంగజేబ్‌పై పోరాటం వంటి కథ కావడం యాదృచ్ఛికం కాదు. దానికోసం సినిమా థియేటర్లపై విరుచుకుపడటం మరో దారుణం. ఇటీవలి కాలంలో దళితులు, మహిళలపై దాడులు అనేకం చూశాం. తిరుపతి, ఉండి వంటి చోట్ల గుడిసెల కూల్చివేతలు, తెనాలిలో పోలీసుల థర్డ్ డిగ్రీ తీవ్ర నిరసనకు దారితీశాయి. ఇలాంటి అంశాలను చక్కదిద్దే ఆలోచనలేమీ మహానాడులో కనిపించలేదు. విశాఖలో జూన్ 21న మోడీ సమక్షంలో తలపెట్టిన యోగా దినోత్సవ ప్రహసనం దీనికి పరాకాష్ట. ఉద్యోగాంధ్ర బదులు యోగాంధ్ర హడావుడి చూస్తే మోడీ మెప్పు కోసం కూటమి తాపత్రయం తెలుస్తుంది. విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టి ఉద్యోగులకు ఉద్వాసన చెప్పి అనకాపల్లిలో స్టీల్ హబ్‌తో ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తామనడం హాస్యాస్పదం. మహానాడు తర్వాత వారం రోజుల్లో కడప ఫ్యాక్టరీ వచ్చేస్తుందనడం కూడా అలాంటి ప్రచారమే. రాయలసీమ ప్రాజెక్టులు విస్మరించినా ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో ప్రైవేటు రంగంలో 80 వేల కోట్లు ఖర్చయ్యే బనకచర్ల ఎత్తిపోతల ప్రాజెక్ట్ గురించి చంద్రబాబు గొప్పగా చెప్పడమూ అలాంటిదే. ఈ సమయంలో జగన్ కూడా సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తే టిడిపి వాగ్దాన భంగం చేసిందని విమర్శించడం తప్ప కేంద్రాన్ని స్పృశించడం లేదు. ఏపీలో వైసిపి టిడిపి, జనసేన, తెలంగాణలో బిఆర్ఎస్ నాలుగు ప్రాంతీయ పార్టీలు బిజెపి ముందు గప్ చిప్ కావడమే ఇక్కడ ఉమ్మడి అంశం. ఈ నేపథ్యంలో టిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ కుమార్తె కవిత తమ పార్టీని బిజెపిలో విలీనం చేయడానికి కుట్ర జరిగిందని సంచలన ఆరోపణ చేయడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ విధంగా రెండు రాష్ట్రాలలోనూ తెర వెనక నుంచి బిజెపి నడిపిస్తున్న మాయ నాటకాల పూర్తి స్వరూపం ముందు ముందు మరింత స్పష్టంగా బోధపడకపోదు. బహుశా అలాంటి భయంతోనే చంద్రబాబు చివరలో వైకుంఠపాళీ వద్దని వేడుకున్నారు. ఇన్నేళ్లలో ఎప్పుడూ టిడిపి నేరుగా రెండవ పర్యాయం గెలిచింది లేదన్న వాస్తవమే ఆయనతో అలా మాట్లాడించిందా?

కార్పొరేట్ సంబంధాలు, పి4 వంటివి చంద్రబాబు చూసుకుంటే పార్టీ వ్యవహారాలను, మోడీ-షా లతో రాజకీయ సంబంధాలను లోకేష్ నిర్వహిస్తారనేది ఇప్పుడు టిడిపి వర్గాలు చెబుతున్న మాట. పరిపాలనలో కూడా లోకేశ్ నిర్ణాయకంగా పట్టు సాధిస్తున్నారని అధికార వర్గాలు అంటున్నాయి. పెద్ద మెజారిటీతో ఎన్నికైన తెలుగుదేశం తరపున ఆయన బండి నడిపించడంలో అభ్యంతరం ఉండదు. కానీ బిజెపి రాజకీయ వ్యూహాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సనాతన జపం చేస్తుంటే లోకేష్ కూడా టిడిపిని అదే బాటలో వేగంగా నడిపించడం కొత్త పరిణామం. అందుకే మొత్తం మహానాడులో ఎక్కడా లౌకికతత్వం, మత సామరస్యం కాపాడుకోవడం వంటి మాటలే వినిపించలేదు. ఆ పార్టీ రాజకీయ తీర్మానంలో కూడా ఆ పదాలు లేవు. నిజానికి ఈ సమయంలో పవన్ కళ్యాణ్ తన హరిహర వీరమల్లు పేరిట తీస్తున్న సినిమా కూడా సనాతన ఫార్ములాలో ఔరంగజేబ్‌పై పోరాటం వంటి కథ కావడం యాదృచ్ఛికం కాదు.

తిట్ల బడి

సెటైర్

రండి అడ్మిషన్లు జరుగుతున్నాయ్ మా బడిలో. కొద్ది సీట్లు మాత్రమే ఉన్నాయ్. త్వరపడండి. రండి మా "తిట్ల బడికి". ఒకటి ఒకటి ఒకటి ఒకటి, రెండూ రెండూ రెండూ, మూడు మూడు మూడు.... ఇలా ఉంటాయి మా ర్యాంకులు. మొదటి బ్యాచ్‌కే ర్యాంకులెలా వస్తాయి అనుకోవచ్చు మీరు. తెచ్చి చూపిస్తాం. అది మాపైన మాకున్న నమ్మకం. మా ఫోన్ నెంబర్ 420420420420. పూర్తి వివరాలు రేపు ఇదే పేపరులో.... ఇదే స్థలంలో...!

పై ప్రకటన చూసి అందరూ నోరెళ్ళబెట్టారు. ప్రకటనలో ఇచ్చిన ఫోన్ నెంబర్ 420420420420 చూస్తే ఇంకా భయమేసింది. పూర్తి వివరాలు రేపు అన్నారే, రేపటి వరకూ ఆగవలసిందేనా! అందరూ ఆత్రంగా ఎదురు చూస్తున్నారు ఆ రేపటి కోసం. కొందరు నిద్ర పోయారు, కొందరు జాగరణ చేశారు. మరుసటి రోజు అయిన తరువాత మేలుకున్నవాళ్ళు, ఏ మూడుకో నాలుగుకో లేచినవాళ్ళు పేపరు కోసం వేచి చూస్తున్నారు. మామూలుగానే తెల్లవారింది అంటే సరిపోదు. పేపర్ కోసం చూసేవాళ్ళకు చాలా ఆలశ్యంగా ఐన్‌స్టీన్ మహాశయుడు సాపేక్ష సిద్ధాంతంలో చెప్పినట్టుగా ఎన్నో గంటలు లేటుగా తెల్లవారింది. పేపరు మాత్రం రాలేదు. షాపుల దగ్గరికి పోయి చూస్తే కూడా ఇంకా రాలేదని చెబుతున్నారు. కాఫీలు, టీలు, ఫలహారాలు, స్నానాలు అన్నీ ఐపోయాకగానీ పేపర్ రాలేదు.

పేపర్ వచ్చినా అందులో ఇచ్చిన తిట్ల బడి ప్రకటన అందరికీ నిరాశ కలిగించింది. కొన్ని అనివార్య కారణాల వల్ల మా బడి ప్రారంభించడం కొన్ని రోజులు, లేదా నెలలు, ఇంకా సంవత్సరాలు వాయిదా వేస్తున్నాము. వివరాలు తరువాత చెబుతాము...అని ఉంది. మామూలు జనాలు మౌనంగా ఉన్నారు కాని మీడియా మిత్రులు అలా ఉండలేరు కదా!! అందుకే ఆ ప్రకటన ఇచ్చినవాళ్ళ ఫోన్ నంబర్లు, చిరునామాలు కనుక్కొని మరీ వాళ్ళ దగ్గరికి పోయి ఇంటర్వ్యూలు చేశారు. వివరాల్లోకి పోతే పెద్ద పెద్ద రాజకీయ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ తిట్ల బడి పెడితే తమ నోళ్ల మూత పడతాయని ఏదో తమ మెదడు పక్కనపెట్టి నోటితో రాజకీయాల్లో నెగ్గుకు వస్తున్నామని, తమ బాన పొట్టల్ని

కొట్టొద్దని వచ్చి ప్రాధేయపడితే మానేశామని, అలాగే మీ ప్రాణాలుండాలంటే ఈ బడి తెరవకూడదన్న హెచ్చరికలు కూడా వచ్చాయని, అందుకే ఊపిరుంటే ఎలాగో బతికేస్తామనీ చెప్పారు.

ఇక టీవీల్లో కహానీలు చూస్తే ఈ తిట్ల బడి చేసిన హంగామా, నాయకులు భయపడడం, తిరిగి అదే నాయకులే బడి నిర్వహిద్దామనుకున్న వాళ్ళని భయపెట్టడం మొదలైన వార్తలతో తాజా ఖబర్, ఇప్పుడే అందిన వార్త, బ్రేకింగ్ న్యూస్ అంటూ వేసిందే వేసి నేటి స్టోరీ అంటూ పి.ఆర్.పి రేటింగుల

యా: అసలు మీరు ఈ తిట్ల బడి అన్న కాన్సెప్ట్ ఎందుకు తీసుకున్నారు? ఎందుకు బడి తెరవాలనుకుంటున్నారు?

తి-ని: మనం రోజూ టీవీల్లో, చట్టసభల్లో, రాజకీయ మీటింగుల్లో ఇలా ఎక్కడ పడితే అక్కడ రకరకాల నాయకుల్ని చూస్తున్నాం. అందులో కొందరు బాగా వెనుకబడి ఉన్నారు. అలాంటి వారికోసమే ఈ బడి తెరుద్దామనుకున్నాం.

యా: మాకైతే అలా కనిపించలేదే, అందరూ బాగా తిడుతున్నారు, కొన్నిసార్లు కొడుతున్నారు కూడా.

తి-ని: అలాగే అనుకుందాం. అందరూ తిడుతున్నారు. కానీ ఆ తిట్లలో కొత్త కొత్త పోకడలు, కొత్త తిట్లు, తిట్టడానికి కొత్త అంశాలు కావాలి కదా అందుకే మా బడి.

యా: చెప్పండి...మీకు ఈ ఆలోచన ఎలా వచ్చిందో చెప్పారు, ఇంకొన్ని వివరాలు చెప్పండి...మా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.

తి-ని: ఇక్కడ మీ ప్రేక్షకులంటే రాజకీయ నాయకులనే అర్థం ఒకటి తగిలించుకోండి. అసలు మేము ఈ బడి పెట్టాలనుకుంది కొన్ని మంచి మాటలు నేర్పిద్దామని.

కోసం నానా హంగామా చేస్తున్నారు. ఇదేందిర భై ఈ లొల్లి? మన పేర్లు బయట పెడతారో ఏమో అని బెదిరించిన నాయకులు, వాళ్ళ అనుచరులు టీవీల నుండి మొహం తిప్పడమే లేదు, ఛానళ్ల మాత్రం రిమోటుతో మారుస్తున్నారు. ఎలా చేశారో, ఏమి చేశారో కాని ఒక ఛానల్ మాత్రం వాళ్లతో అంటే బడి పెడదామనుకున్న వాళ్ళతో డైరెక్టుగా ఇంటర్వ్యూ అదీ లైవ్...ప్రత్యక్ష ప్రసారం వేశారు. ఇక అందరూ అదే ఛానల్ పెట్టుకున్నారు. అందరూ ఇదే ఛానల్ పెట్టుకొని టీవీల ముందు అతుక్కుపోయారు.

తిట్ల బడి నిర్వాహకులను 'తి-ని' అని, యాంకర్ని 'యా' అనీ చదువుకొమ్మని మనవి.

యా: అసలు మీరు ఈ తిట్ల బడి అన్న కాన్సెప్ట్ ఎందుకు తీసుకున్నారు? ఎందుకు బడి తెరవాలనుకుంటున్నారు?

తి-ని: మనం రోజూ టీవీల్లో, చట్టసభల్లో, రాజకీయ మీటింగుల్లో ఇలా ఎక్కడ పడితే అక్కడ రకరకాల నాయకుల్ని చూస్తున్నాం. అందులో కొందరు బాగా వెనుకబడి ఉన్నారు. అలాంటి వారికోసమే ఈ బడి తెరుద్దామనుకున్నాం.

యా: మాకైతే అలా కనిపించలేదే, అందరూ బాగా తిడుతున్నారు, కొన్నిసార్లు కొడుతున్నారు కూడా.

తి-ని: అలాగే అనుకుందాం అందరూ తిడుతున్నారు. కానీ ఆ తిట్లలో కొత్త కొత్త పోకడలు, కొత్త తిట్లు, తిట్టడానికి కొత్త అంశాలు కావాలి కదా అందుకే మా బడి.

యా: ఇంకాస్త వివరిస్తారా...

తి-ని: తప్పకుండా

యా: బ్రేక్ తరువాత అసలు ఈ బడి ఎందుకు తెరవాలనుకున్నట్టు? తెరిస్తే దానివల్ల కలిగే లాభాలేమిటి? ఇంకా దీని వెనుక ఉన్న అన్ని కోణాల గురించి, కారణాల గురించి తెలియాలంటే చూస్తూనే ఉండండి ఇదే టీవీ......

ఈ బ్రేకుల వల్ల మంచి మంచి విషయాలు తెలుసుకోవడం లేటవుతోందని తిట్టుకుంటూ చాయ్ తాగుతూ వేచి ఉన్నారందరూ. బ్రేక్ తరువాత చర్చ మొదలైంది.

యా: చెప్పండి...మీకు ఈ ఆలోచన ఎలా వచ్చిందో చెప్పారు, ఇంకొన్ని వివరాలు చెప్పండి...మా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.

తి-ని: ఇక్కడ మీ ప్రేక్షకులంటే రాజకీయ నాయకులనే అర్థం ఒకటి తగిలించుకోండి.

వెంటనే స్క్రోలింగు "ప్రేక్షకులంటే రాజకీయ నాయకులు అన్న తిట్ల బడి నిర్వాహకులు"

తి-ని తిరిగి ప్రారంభించారు. అసలు మేము ఈ బడి పెట్టాలనుకుంది కొన్ని మంచి మాటలు నేర్పిద్దామని.

యా: నిజంగా....

వెంటనే మళ్ళీ స్క్రోలింగు "నాయకులకు కొన్ని మంచి మాటలు నేర్పిద్దామనుకున్న తిట్ల బడి నిర్వాహకులు"

తిని: అవునండి, మన విలువలు, సాంప్రదాయాలు అని ఒక పక్క అంటూనే ఈ తిట్ల పురాణాలు అదీ మహిళలు, గౌరవించవలసిన పదవుల్లో ఉన్న వాళ్ళపైన విచక్షణ లేకుండా మాట్లాడే నాయకుల మాటల్లా కాకుండా కాస్త సభ్యత ఉండి సభ్య సమాజం గౌరవించేలా నాయకుల్ని తయారు చేద్దామనే మా ప్రయత్నం.

యా: మరి తిట్ల బడి అని ప్రకటన ఇచ్చి ఆ తరువాత భయపడినట్లున్నారు?

తి-ని: ఏమాత్రం కాదండి. అలాగ ప్రకటన ఇస్తే తప్ప జనాలు మమ్మల్ని చూడరన్న ఉపాయమే అది. మంచి మాటలు చెబితే ఎవ్వరూ వినరని మాకు తెలుసు, ముఖ్యంగా కొన్ని పాలక రాజకీయ పక్షాలు తిట్లే ఊపిరిగా, తిట్లే ఆహారంలా, తిట్లే నీళ్ళుగా తింటున్నట్టు, తాగుతున్నట్లు అనిపిస్తోంది అందుకే ఆ ప్రకటన వచ్చింది.

వెంటనే ఇంకో స్క్రోలింగు "కొన్ని పాలక రాజకీయ పక్షాలు తిట్లే ఊపిరిగా, తిట్లే ఆహారంలా, తిట్లే నీళ్ళుగా తింటున్నట్టు, తాగుతున్నట్లు అనిపిస్తోంది అన్న తిట్ల బడి నిర్వాహకులు"

యా: మరి ఇప్పుడేం చేద్దామనుకుంటున్నారు, బడి తెరవమని చెప్పేశారుగా!

తి-ని: ఇప్పుడు ప్రజల్లోకి పోయి మంచిని మంచిగా, చెడుని చెడుగా చూడమని చెపుదామనుకుంటున్నాము. చూద్దాం! భవిష్యత్తులోనైనా మన నాయకుల నోర్లు బాగుపడతాయని ఆశిద్దాం.

మరో స్క్రోలింగు "భవిష్యత్తులోనైనా మన నాయకుల నోర్లు బాగుపడతాయని తిట్ల బడి నిర్వాహకుల ఆశ"

యా: మంచిదండి, మా పి.ఆర్.పి రేటింగు కథ పక్కన పెడితే మన ప్రజలు...నాయకులకు ఇచ్చే రేటింగు మన దేశాన్ని బాగు పరుస్తుందని ఆశిద్దాం.

తి-ని: అంతేనండి! అంతకంటే మాకు కావలసింది ఏమీ లేదు. నమస్కారం.

- జంధ్యాల రఘుబాబు
సెల్ : 9849753298

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

ప్రజాశక్తి – విశాఖ కల్చరల్

అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం కళా ప్రదర్శనలు, డ్యాన్సులు కట్టిపడేశాయి. ప్రజానాట్యమండలి, శ్రీ సాయి కళానికేతన్, రాగిణి కూచిపూడి నాట్యమండలి, శ్వారు వెస్టర్న్ డ్యాన్స్ అకాడమీ సంస్థల ఆధ్వర్యంలో గత నెల 1 నుంచి 30 వరకు కరాస వద్దగల హమ్సీ భవన్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పలు రకాల డ్యాన్సులను పిల్లలకు నేర్పించారు. వారు నేర్చుకున్న డ్యాన్సులను ముగింపు ఉత్సవంలో భాగంగా శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శించారు. కందుకూరి వీరేశలింగం జీవిత ఘట్టాల ఆధారంగా రూపుదిద్దుకున్న నృత్యరూపకం ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విశాఖ బాలోత్సవం అధ్యక్షులు పి.రఘు, అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వివిఎస్.పద్మనాభరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.చంటి మాట్లాడుతూ పిల్లల వికాసం కోసం, చదువు ప్రాధాన్యత, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై ఇటువంటి సంస్థలచే నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంపుల ద్వారా పిల్లలకు నేర్పించడం చాలా ఆనందదాయకమైన విషయమని అన్నారు. భవిష్యత్తులో బాలబాలికలకు ఇటువంటి శిక్షణా శిబిరాలను పై మూడు సంస్థలు నిర్వహించి ప్రత్యేకమైన డ్యాన్సుల్లో తర్ఫీదు ఇచ్చి సమాజ వికాసానికి తోడ్పాటు అందించాలని సూచించారు. దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా అనే గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. డ్యాన్సులు ప్రదర్శించిన బాల బాలికలకు బాలోత్సవం అధ్యక్షులు పి.రఘు చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జి.రమణ, సహాయ కార్యదర్శి జి.స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. M/s **సద్గురు సాయి ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్,** 1417, గ్రౌండ్ ఫ్లోర్, 23 బి క్రాస్, జయనగర్, 3వ బ్లాక్, 12వ మెయిన్, బెంగళూరు **(ఋణగ్రహీత).**
2. **శ్రీ మణికొండ శ్రీనివాస కుమార్, తండ్రి: వెంకట కృష్ణారావు,** ఫ్లాట్ నెం. 23 & 24, సన్‌రైజ్ లేఅవుట్ యెల్చనహళ్లి, బెంగళూరు-560062 **(మేనేజింగ్ డైరెక్టర్).**
3. **శ్రీమతి మణికొండ వరలక్ష్మి, భర్త: మణికొండ శ్రీనివాసకుమార్,** ఫ్లాట్ నెం. 23 & 24, సన్‌రైజ్ లేఅవుట్ యెల్చనహళ్లి, బెంగళూరు-560062 **(డైరెక్టర్).**
4. **శ్రీ దాడి వెంకట కృష్ణ వర ప్రసాద్,** 6-3-347/13/102, తేజస్విని అపార్ట్‌మెంట్స్, ద్వారపూడి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082 **(డైరెక్టర్).**
5. **శ్రీ కూనిశెట్టి కొండలరావు, తండ్రి: వెంకన్న,** బిల్డ్ నెం 131, VSK మెడోస్, ఆంధ్రా షుగర్స్ దగ్గర, తణుకు-534211 **(హామీదారు).**
6. **శ్రీమతి నుసేటి నాగలక్ష్మి అనురాధ, భర్త: శ్రీనివాస రావు,** 23-2-38, భగత్‌సింగ్ రోడ్డు, సత్యనారాయణపురం, విజయవాడ-521201 **(హామీదారు).**

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, **2002 లోని సెక్షన్ 13(2)** ప్రకారం డిమాండ్ నోటీసు.

మా **కెనరా బ్యాంక్, రాజమండ్రి-II** బ్రాంచ్ నుండి **M/s సద్గురు సాయి ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మణికొండ శ్రీనివాస కుమార్, తండ్రి: వెంకట కృష్ణారావు, డైరెక్టర్లు: శ్రీమతి మణికొండ వరలక్ష్మి, భర్త: మణికొండ శ్రీనివాస కుమార్ మరియు శ్రీ దాడి వెంకట కృష్ణ వర ప్రసాద్** గార్లు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది 30.04.2025 నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
OCC/ODBD అకౌంట్ నెం. 36241400000073	రూ. 4,00,00,000/- తేది: 30.09.2019	రూ. 4,04,41,980.86	13.55 % (RLLR + 4.30%)

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 31.03.2025న** నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.4,04,41,980.86/- (అక్షరాల నాలుగు కోట్ల నాలుగు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఎనభై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఐటమ్ నెం-1 : తణుకు మునిసిపాలిటీ ఏరియా, తణుకు టౌన్, షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా, తణుకు, ఆర్‌యస్ నెం. 203/2, 3 మరియు 204/3 లో మొత్తం విస్తీర్ణం ఎ. 4.33 సెంట్లను టౌన్ & కంట్రీ ప్లానింగ్ హైదరాబాద్, డైరెక్టర్ యలొపి నెం. 28/2005, సి.నెం.10220/2004/R ప్రకారం ఇంటి ప్లాట్లుగా విభజించబడిన దానిలోని **ప్లాట్ నెం. 44 నందు విస్తీర్ణం 269 చ॥గ॥**లోని సమీప డి.నెం.1-24-8 కలిగిన ఖాళీ ఇంటి స్థలం శ్రీమతి మణికొండ వరలక్ష్మి గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** లేఅవుట్ ప్లాన్ యొక్క 40 అ॥ల రోడ్డు, **దక్షిణం:** లేఅవుట్ ప్లాన్ యొక్క 40 అ॥ల రోడ్డు, **పడమర:** లేఅవుట్ ప్లాన్ యొక్క నెం. 45, **ఉత్తరం:** లేఅవుట్ ప్లాన్ యొక్క ప్లాట్ నెం. 38. **టైటిల్ హోల్డర్:** శ్రీమతి మణికొండ వరలక్ష్మి, **భర్త:** శ్రీ మణికొండ శ్రీనివాస కుమార్.

ఐటమ్ నెం-2 : తణుకు మునిసిపాలిటీ ఏరియా, తణుకు టౌన్, షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా, తణుకు, ఆర్‌యస్ నెం. 203/2, 3 మరియు 204/3 లో మొత్తం విస్తీర్ణం ఎ. 4.33 సెంట్లను ... ప్లాట్ నెం. 39 నందు విస్తీర్ణం 249.86 చ॥గ॥ ... [illegible]

ఐటమ్ నెం-3 : [illegible]

ఐటమ్ నెం-4 : పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు ... [illegible]

ఐటమ్ నెం-5 : [illegible]

ఐటమ్ నెం-6 : [illegible]

ఐటమ్ నెం-7 : [illegible]

ఐటమ్ నెం-8 : [illegible]

ఐటమ్ నెం-9 : [illegible]

ఐటమ్ నెం-10 : [illegible]

ఐటమ్ నెం-11 : [illegible]

ఐటమ్ నెం-12 : [illegible]

ఐటమ్ నెం-13 : [illegible]

తేది: 21.05.2025, ప్రదేశం: భీమవరం   సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మార్పు తథ్యం

- యువతరం అభ్యుదయభావాలతో పురోగమిస్తోంది
- యూనివర్సిటీ ఎన్నికల్లో గెలుస్తున్నారు
- పెట్టుబడిదారీ విధానంపై విశ్వాసం కోల్పోతున్నారు
- ప్రపంచ ఆర్థిక విధ్వంసానికి ట్రంప్ నిర్ణయాలే ప్రత్యక్ష ఉదాహరణ
- రఘుపాల్ సంస్మరణ సభలో బివి రాఘవులు

సంస్మరణ సభలో మాట్లాడుతున్న బివి రాఘవులు

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

సోషలిజంపై విశ్వాసాన్ని కోల్పోవాల్సిన అవసరం లేదని, ప్రపంచ చరిత్ర గతిని పరిశీలిస్తే మార్పు తథ్యమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. "మాయా సమాజం' ప్రజల ముందు ఉంది. దాన్ని పోరాటం ద్వారా వారికి అర్థమయ్యేట్టు విప్పి చెప్పాలి" అని చెప్పారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్‌వికె) ఆధ్వర్యంలో సిపిఎం రాష్ట్ర నాయకులు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యులు జి రఘుపాల్ సంస్మరణ సభ ఎస్‌వికెలో శనివారం జరిగింది. దీనికి బివి.రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువతరం ప్రపంచాన్ని అర్థం చేసుకుంటున్నదనీ, అభ్యుదయవాదులు యూనివర్సిటీ ఎన్నికల్లో గెలుస్తున్నారని చెప్పారు. పెట్టుబడిదారీ విధానంపై విశ్వాసం పోతున్నదనీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల దెబ్బతో ప్రపంచ ఆర్థిక విధ్వంసం ఎలా ఉంటుందో నేటి తరానికి తెలిసి వస్తున్నదని విశ్లేషించారు. గడచిన 30 ఏళ్లుగా ప్రపంచ వాతావరణం విప్లవోద్యమానికి అనుకూలంగా లేదనీ, ధనస్వామ్య ఆధునికతను తట్టుకొనే స్థితిలో కమ్యూనిస్టులు లేరని చెప్పారు.

కానీ ప్రపంచ వ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆలోచనలు క్రమంగా అభ్యుదయభావాలవైపు మళ్లుతున్నాయంటూ పలు ఉదాహరణలు చెప్పారు. జాతీయోద్యమం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, స్వాతంత్ర్యానంతర విప్లవోద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర చాలా గొప్పదనీ, దానివల్లే ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఇప్పటికీ మనగల్గుతోందని విశ్లేషించారు. ప్రజల్లో భ్రమలు సృష్టించి రాజ్యం బలం పెంచుకుంటోందన్నారు. [illegible] విప్లవోద్యమం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఊచకోత కోస్తున్నారని అన్నారు. దేశ భక్తి, ప్రజల్లో చదువు పట్ల ఆసక్తిని పెంచింది కమ్యూనిస్టులేనని చెప్పారు. పాలస్తీనాకు సంఘీభావం తెలిపిన విద్యార్థులను అమెరికా దేశం నుంచి వెళ్లగొట్టిందనీ, కానీ ఓ విద్యార్థిని అదే యూనివర్సిటీ గ్రాడ్యుయేషన్ డేలో పాలస్తీనాకు మద్దతుగా ఉపన్యాసం ఇచ్చి, అమెరికా పెత్తనాన్ని ప్రశ్నించిందని వివరించారు. ఇలాంటి యువతరం ఉందని, భవిష్యత్‌లో మరింతమంది ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రఘుపాల్ జీవితం నేటి తరానికి ఆదర్శవంతమని, 80 ఏళ్ల ఆయన రాజకీయ జీవితం గడిపారని తెలిపారు. వ్యక్తి జీవితానికి, సమాజ జీవితానికి మార్పులు ఉంటాయని విశ్లేషించారు. ఆయన సినిమాల విశ్లేషణ చేస్తూ, సమాజాన్ని అధ్యయనం చేసేవారని చెప్పారు. పెట్టుబడిదారీవర్గం సమాజాన్ని గుప్పిట్లో పెట్టుకొనేందుకు మీడియాను ఓ అస్త్రంగా ఉపయోగిస్తున్నదని అన్నారు. రఘుపాల్ మానసిక ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి అని, ఈ తరం దాన్ని అలవర్చుకోవాలని చెప్పారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, టి జ్యోతి మాట్లాడుతూ రఘుపాల్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబం మొత్తాన్ని పార్టీతో మమేకం చేసిన తీరు ఆదర్శప్రాయమని చెప్పారు. నమ్మిన ఆశయం, లక్ష్యం కోసం చివరి వరకు నిలబడిన మహోన్నత వ్యక్తి ఆయన అని నివాళులర్పించారు. ఎస్‌వికె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ మాట్లాడుతూ రఘుపాల్ వ్యక్తిత్వం, గుణగణాలను శ్లాఘించారు. అన్ని పనులను వేగంగా చేసే ఆయన మృత్యువును కూడా వేగంగా చేరుకున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి సిపిఎం సెంట్రల్ సిటీ మాజీ కార్యదర్శి ఎమ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కేంద్ర కమిటీ సభ్యులు ఎమ్ సాయిబాబు, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ డిజి నర్సింహారావు, సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, సిపిఎం ఉమ్మడి హైదరాబాద్ మాజీ కార్యదర్శి పిఎస్ఎన్ మూర్తి, సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎమ్ వెంకటేష్, సౌత్‌సిటీ కార్యదర్శి ఎమ్‌డీ అబ్బాస్, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి పి సత్యం, అఖిలభారత శాంతి సంఘం రాష్ట్ర కార్యదర్శి జి నాగేశ్వరరావు, ఐలూ రాష్ట్ర నాయకులు కె పార్థసారథి, ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు ఎస్ నర్సింహారెడ్డి, రఘుపాల్ సతీమణి జి భారతి, వారి కుమారుడు డాక్టర్ గోపీ, కుటుంబ సభ్యులు కె సుప్రియ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రఘుపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తెలంగాణలో అంగన్‌వాడీల ఉద్యోగ విరమణ వయస్సు పెంపు

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష
- ప్రభుత్వం జిఒ జారీ

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ఉద్యోగ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచుతున్నట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబర్ 8ని విడుదల చేసింది. టీచర్లకు రిటైర్డ్ బెనిఫిట్స్‌ను రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు, హెల్పర్లకు రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచుతున్నట్టు ప్రకటించింది. అయితే, 60 ఏళ్లు దాటి విఆర్ఎస్ తీసుకునే అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు రిటైర్డ్ బెనిఫిట్స్ వర్తించబోవని స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్టు అయింది.

ప్రకటన
మహారాజశ్రీ అవనిగడ్డ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు
ఇ.పి. నెం. 2/2025 ఇన్ ఓ.యస్.నెం. 16/2023

బిట్వీన్ :
తోట శివశంకర్ .... డిక్రీహోల్డర్
అండ్
కొక్కిలిగడ్డ పరమేశ్వరరావు .... జెడిఆర్

జెడిఆర్ : కొక్కిలిగడ్డ పరమేశ్వరరావు, తండ్రి నాగేశ్వరరావు, డోర్ నెం. 6-22, రివర్‌రోడ్డు, నాగాయలంక గ్రామం, నాగాయలంక మండలం.

మీపై డిహెచ్‌ఆర్ మోర్టిగేజ్ డిక్రీలు పొందిన పిదప పై నెంబరు గల ఇ.పి.ని జెడిఆర్ యొక్క స్థిరాస్తిని అమ్మి డిహెచ్‌ఆర్ డిక్రీకి జమ చేయవలసినదిగా కోరగా, ఇ.పి. 2/2025లో మీకు 21 రూల్ 64, 66 సేల్ నోటీసు నిమిత్తం ది. 18-6-2025న వాయిదా రోజున మీరుగానీ, మీ ప్లీడరు గారు ఉదయం 10-30 గం.లకు కోర్టువారి ఎదుట హాజరు కావలసినది. లేనియెడల వాజ్యం మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ది. 2-5-2025 ఉత్తర్వుల ప్రకారం)

అవనిగడ్డ.
ది. 1-6-2025

ఇట్లు
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది,
బొప్పన సుబ్రమణ్యేశ్వరరావు, ఎం.ఎ. ఎల్‌ఎల్.బి.,
అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్ నెం : **9949332270**

ఊరించి.. ఉసూరుమన్పించి..!

- అర్థాంతరంగా నిలిచిన కార్పొరేషన్ రుణాల ప్రక్రియ
- బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు 25 వేల దరఖాస్తులు..
- లబ్ధిదారుల ఎంపిక నిలిపివేత
- దరఖాస్తు దశలోనే ఎస్‌సి కార్పొరేషన్ రుణ ప్రక్రియ నిలిపివేత
- ఇప్పట్లో రుణాలిస్తారా.. లేదా? అని జనాల్లో చర్చ

ప్రజాశక్తి – ఏలూరు ప్రతినిధి

బిసి, కాపు, ఎస్‌సి ఇతర కార్పొరేషన్ రుణాలను ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేయడంపై జనాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు స్వీకరించాక ఎందుకు నిలుపుదల చేసిందో ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన కార్పొరేషన్ రుణాలను పున:ప్రారంభించామని గొప్పలు చెప్పిన పరిస్థితి ఉంది. ఇప్పుడు వైసిపి బాటలోనే నడుస్తుందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఏలూరు, పశ్చిగోదావరి జిల్లాలో బిసి కార్పొరేషన్ కింద 3,600 యూనిట్లు, కాపు కార్పొరేషన్ కింద 1,387, ఇడబ్ల్యూఎస్ కోటా కింద 215 యూనిట్లు మంజూరయ్యాయి. మార్చి పదో తేదీ నుంచి అదే నెల 22 వతేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ సైతం జరిగింది. దాదాపు 25 వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు చెబుతున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరపాల్సి ఉండగా అర్థాంతరంగా నిలిపివేశారు. ఎస్‌సి కార్పొరేషన్‌కు సంబంధించి మే పదో తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. దరఖాస్తుల స్వీకరణ ముమ్మరంగా జరుగుతుండగా ఆన్‌లైన్ ప్రక్రియ ఆపేశారు. అదేమని అడిగితే ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. దీంతో బిసి, కాపు, ఎస్‌సి సామాజిక తరగతులతోపాటు కార్పొరేషన్ రుణాలు పొందాల్సిన ఇతర సామాజిక తరగతుల ప్రజానీకంలోనూ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

కార్పొరేషన్ రుణాల ప్రక్రియ ఎందుకు ఆపేశారో అధికారులుగాని, ప్రభుత్వంగాని సరైన సమాధానం ఇవ్వని పరిస్థితి ఉంది.

రుణాల కోసం ఎదురుచూపులు

కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు సైతం విడుదల చేసింది. రూ.లక్ష నుంచి రూ.పది లక్షల వరకూ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి రుణాల మంజూరు ప్రక్రియ ఉంది. జనరిక్ మెడికల్ స్టోర్లు సైతం ఈసారి కార్పొరేషన్ రుణాల్లో పెట్టారు. కార్పొరేషన్ రుణం వస్తే 50 శాతం సబ్సిడీ వర్తిస్తోంది. రూ.ఐదు లక్షల రుణం తీసుకుంటే రూ.రెండున్నర లక్షలు సబ్సిడీ రానుంది. లబ్ధిదారులు బ్యాంకులకు రూ.రెండున్నర లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. 2014-19 మధ్య ఎస్‌సి కార్పొరేషన్ రుణాల్లో భాగంగా టిడిపి ప్రభుత్వం ఇన్నోవా వంటి కారులు సైతం ఇచ్చింది. కారులు పొందిన లబ్ధిదారులకు ఉపాధి దొరకడంతోపాటు ఆర్థికంగా నిలదొక్కుకున్న పరిస్థితి ఉంది. పాడి పశువులను సైతం కొనుగోలు చేసుకుని జీవనం పొందారు. కొంతమంది కిరాణా దుకాణాలు వంటివి ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందారు. 2019లో అధికారంలోకొచ్చిన వైసిపి ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలను నిలిపివేయడంతో జనాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ ప్రభావం 2024లో ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. గత ఎన్నికల్లో తాము అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్ రుణాలను పునరుద్ధరిస్తామని కూటమి నాయకులు చెప్పారు. హామీ ఇచ్చినట్లుగా కార్పొరేషన్ రుణాలను ప్రారంభించిన ప్రభుత్వం కారణం చెప్పకుండా ఆపేసింది. కార్పొరేషన్ రుణం వస్తే ఉపాధి మార్గం దొరుకుతుందని లబ్ధిదారులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకుండాపోయింది. ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్ రుణాల ప్రక్రియను ప్రారంభించి లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: "చోల క్రెస్ట్", సి54&55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యాండీ, చెన్నై-600032.
శాఖ చిరునామా : ఇంటి నం.6-9-23, వార్డు 3, 9వ లేన్, 2వ అంతస్తు, అరండల్‌పేట, గుంటూరు-522002.
శాఖ చిరునామా : 1వ మరియు 4వ అంతస్తు, శాంతి ప్లాజా, డో.నం.59-14-2ఎ, గాయత్రి నగర్, బెంజి సర్కిల్, విజయవాడ-520008.

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

మీరు, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తనాఖాదారుడు ఇక్కడ తెలియజేయడం ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద మీకు వ్యతిరేకంగా కంపెనీ చర్యలు మొదలుపెట్టింది మరియు చట్టం యొక్క 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నలాడ్జ్‌మెంట్ ద్వారా మీకు నోటీసు పంపించడమైనది. రుణగ్రహీత/ల కారణంగా డెలివరీ కాకుండా తిరిగివచ్చింది. కావునా, మిమ్మల్ని ఇక్కడ నోటీసు తీసుకొనుటకు పిలువడమైనది మరియు ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా అక్కడ నుండి పొందిన వడ్డీతో సదరు ఖాతా ఎదురుగా పేర్కొన్న మిగిలిన లోను మొత్తం చెల్లించవలెను, విఫలమైనయెడల వడ్డీల మరియు వ్యయాలతో దాని బకాయిలు తెలిసిన మేరకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ అమలుచేయుట ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద దాని హక్కులు అధ్యాయనం చేయుట ద్వారా మీకు వ్యతిరేకంగా కంపెనీ ముందుకెళ్తుంది. ఈ నోటీసు కంపెనీకి ఏ ఇతర పరిహారం లభించకుండా పక్షపాతం లేకుండా మీకు సంబోధించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

1	రుణ ఖాతా నం. & రుణగ్రహీతల పేరు & చిరునామా	రుణ మొత్తాలు	బకాయి మొత్తాలు
	లోను అకౌంట్ నం.: HE01GUN00000071363 డిమాండ్ నోటీసు తేది : 14.05.2025 **1) వెంకటేశ్వరరావు లింగంశెట్టి (దరఖాస్తుదారు), 2. కొర్రపాటి నాగమణి (సహ దరఖాస్తుదారు)** శ్రీ సాయి వెంకటేశ్వర నిలయం, కంతేరు తాడికొండ మండలం గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522508. మరియు ఇక్కడ కూడా : డో.నం.20-4-373/1, 4వ లైన్ ముత్యాల, రెడ్డి నగర్ గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. 3. కోనసీమ కట్స్ (సహ దరఖాస్తుదారు), డో.నం.4-13-41, గుంటూరు నుండి అమరావతి రోడ్డు, గుంటూరు గ్రామం మరియు మండలం, ఆంధ్రప్రదేశ్-522002.	**Rs. 30,00,000/-**	14.05.2025 నాటికి **రూ. 30,97,730/-** తో కలిపి దానిపై వడ్డీ.

ఆస్తి షెడ్యూల్ : శ్రీమతి. కొర్రపాటి నాగమణి (సహ దరఖాస్తుదారు) కు చెందిన ఆస్తి : గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ ఉపజిల్లా, తాడికొండ రెవెన్యూ మండలం కంతేరు గ్రామం, కంతేరు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్సిల్ సర్వే నం.205, మూల్యాంకనం నం.271, ఇంటి నం.2-50, ఆర్‌సిసి దాబా విస్తీర్ణం 377.5 చ.గ.లు. 595 చ.అ.లు. తో దానిపై అన్నీ ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు. హద్దులు : తూర్పు: మువ్వ సుబ్బారావు, మువ్వా రాఘవయ్య సైట్, దక్షిణం : కొర్రపాటి నాగరాజు మొదలైనవారి ఇల్లు, పడమర : పంచాయతీ బజారు, ఉత్తరం : కొర్రపాటి వెంకట్రావు, వాసిరెడ్డి ప్రసాదరావు ఇల్లు.

2	రుణ ఖాతా నం. & రుణగ్రహీతల పేరు & చిరునామా	రుణ మొత్తాలు	బకాయి మొత్తాలు
	లోన్ అకౌంట్ నం. : HE01VIJ00000041713 డిమాండ్ నోటీసు తేది : 14.05.2025 **1. రామకృష్ణ నీలకంఠం (దరఖాస్తుదారు), 2. మల్లికార్జున నీలకంఠం (సహ దరఖాస్తుదారు), 3. వెంకాయమ్మ నీలకంఠం (సహ దరఖాస్తుదారు), 4. పావని నీలకంఠం (సహ దరఖాస్తుదారు) అందరి నివాసం :** డో.నం.67-1-27బి1, పటమట లంక, విజయవాడ, వెంకటేశ్వరపురం, కృష్ణ-520010, ఆంధ్రప్రదేశ్. 5. మెసెర్స్. వెంకాయమ్మ డైరీ ఫార్మ్ (సహ దరఖాస్తుదారు), డో.నం.1, గంగానమ్మ గుడి ఆర్చ్ పక్కన, సీతారామపురం, పాతపాడు గ్రామం, విజయవాడ-521212.	**Rs. 95,50,000/-**	14.05.2025 నాటికి రూ. **95,32,766/-** తో కలిపి దానిపై వడ్డీ.

ఆస్తి షెడ్యూల్ : శ్రీమతి. వెంకాయమ్మ నీలకంఠం (సహ దరఖాస్తుదారు) కు చెందిన ఆస్తి : కృష్ణాజిల్లా, విజయవాడ, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట ఆర్.ఎస్.నం.66/4బి, ట్యాక్స్ రసీదు ప్రకారం మూల్యాంకనం నం.261724, స్థలం మరియు భవనం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ సైట్ విస్తీర్ణం 102 చ.గ.లు (85-285 చ.మీ.లు.) తో పాటు ఆర్‌సిసి భవనం గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తులు బేరింగ్ డో.నం.67-1-27/బి/1 ఉన్న హద్దులు : తూర్పు : హైమవతి మరియు సీతారామయ్య ఆస్తి, దక్షిణం : చెన్నాగోపీరాజ్ ఆస్తి, పడమర : మెయిన్ రోడ్డు, ఉత్తరం : 10 అ.లు. వెడల్పు రోడ్డు.

తేది : 01.06.2025   సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు/విజయవాడ   మెస్సర్స్. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఎస్ఇజెడ్‌లో నిర్మాణాలు అడ్డగింత

- పునరావాస కాలనీ, నష్టపరిహారం విషయం తేల్చాలని డిమాండ్

ప్రజాశక్తి-రాంబిల్లి (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని కృష్ణంపాలెం వద్ద ఎస్ఈజెడ్ ప్రాంతంలో నిర్మాణ పనులను నిర్వాసితులు శనివారం అడ్డుకున్నారు. తమకు పునరావాస కాలనీ, నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించకుండా, తమ భూముల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్ట రాదని, జెసిబిలను అడ్డగించారు. దీంతో మండల తహశీల్దారు, ఎస్ఈజెడ్ అధికారి ఆ ప్రాంతానికి వచ్చి నిర్వాసితులతో మాట్లాడారు. అయితే గత 19 సంవత్సరాలుగా అనేకసార్లు అధికారులు వచ్చి ఇలాగే చెప్పారని, కానీ నేటికీ తమకు పునరావాసం కాలనీ నిర్మాణం చేపట్ట లేదని, చాలాసార్లు మోసపోయామని, మరోసారి మీ మాటలు నమ్మడానికి సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. తమకు ఆర్ అండ్ ఆర్ కాలనీ పంచదారల వద్ద ఇవ్వాలని, మెరుగైన ప్యాకేజీ చెల్లించాలని, అందరికీ ఉపాధి కల్పించాలని, అప్పటి వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. వీరికి సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. కార్పొరేట్లు ప్రయోజనాలే తప్ప, భూములు ఇచ్చిన నిర్వాసితుల అభివృద్ధి ఈ ప్రభుత్వాలకు పట్టదా అని ప్రశ్నించారు. దీంతో అధికారులు కంపెనీ ప్రతినిధులు వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పిజసత్తిబాబు, గ్రామ పెద్దలు ధర్మ, సత్తిబాబు, శంకర్రావు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై డి నాగేంద్ర బందోబస్తు నిర్వహించారు.

రాజస్థాన్‌లో బిజెపి సర్కారుపై గుజ్జర్ల గుర్రు

- ఒక్క డిమాండ్ కూడా నెరవేరలేదని ఆగ్రహం
- 8న మహా పంచాయత్‌కు పిలుపు

జైపూర్ : రాజస్థాన్‌లో భజన్‌లాల్ శర్మ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంపై గుజ్జర్లు ఆగ్రహంతో ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడిచినప్పటికీ తమ దీర్ఘకాల డిమాండ్లలో ఒక్కటి కూడా నెరవేరలేదని గుజ్జర్లు మండిపడుతున్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 8వ తేదీన రైల్వే ట్రాక్ సమీపంలో, పిలుపురా గ్రామంలో మహా పంచాయత్ నిర్వహిస్తామని ప్రకటించారు. బిజెపి ప్రభుత్వం గుజ్జర్ల కోసం చేసిన పనేమీ లేదని, అందుకే మహా పంచాయత్ నిర్వహించాల్సి వస్తోందని గుర్జార్ రిజర్వేషన్ ఆందోళన కమిటీ అధ్యక్షుడు విజయ్ బైంస్లా తెలిపారు. గుజ్జర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు.

డిమాండ్లు నెరవేర్చే వరకూ మహా పంచాయత్ నుంచి వెనదిరిగే ప్రసక్తే లేదని బైంస్లా స్పష్టం చేశారు. మహా పంచాయత్ సందర్భంగా గుర్జార్ రిజర్వేషన్ కమిటీ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. రోస్టర్ సిస్టమ్ సవరణ సహా పలు డిమాండ్లను అందులో ప్రస్తావించింది. రిజర్వేషన్ ప్రయోజనాలను పూర్తి స్థాయిలో కల్పించడంలో ప్రస్తుత వ్యవస్థ విఫలమైందని ధ్వజమెత్తింది. రాష్ట్ర స్థాయిలో సమంజసమైన ప్రాతినిధ్యం కల్పించాలని తాము డిమాండ్ చేస్తున్నామని బైంస్లా చెప్పారు. అత్యంత వెనుకబడిన తరగతులకు (ఎంబీసీలు) తొమ్మిదో షెడ్యూలులో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని కూడా గుజ్జర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ అనుమతి తీసుకొని, కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు పంపాలని కోరారు. గతంలో జరిగిన ఆందోళనల సమయంలో నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని, దేవనారాయణ్ యోజన పథకాన్ని అమలు చేయాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
నల్లపాడు బ్రాంచ్, డి.నెం.1-153, మెయిన్ రోడ్డు, నల్లపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522005.
ఫోన్ : 0863-2596320, 2596081, ఇ-మెయిల్ ఐడి : iob0556@iob.in

ఇ - వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది.21-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.46,93,952.64/-** (అక్షరాల నలభై ఆరు లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల యాభై రెండు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నల్లపాడు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే **స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.16-06-2025**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇందుమూలంగా యావన్మమందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిలో** అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: **శ్రీ కటారి చరణ్ తేజ (ఋణగ్రహీత మరియు తనఖాదారు),** తండ్రి : కటారి శ్రీనివాసరావు, నివాసం : పొదలకూరు గ్రామం & మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. **వేరొక చిరునామా:** డి.నెం. 1/2, ఆర్. అగ్రహారం, కొత్త డోర్ నెం.25-16-118/1ఎ, ఫ్లాట్ నెం.203, 2వ అంతస్తు, చతుర హోమ్స్, పాత అసెస్మెంట్ నెం.61524/ఎ, కొత్త అసెస్మెంట్ నెం.109724, లాలుపురం రోడ్డు మొదలు వద్ద (విఐపి రోడ్డు), చుట్టుగుంట సెంటర్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు - 522004.

NPA తేది. 10-06-2023   **డిమాండ్ నోటీసు తేది : 28-07-2023**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : **తేది.28.07.2023 నాటికి రూ.42,63,943/-**

స్వాధీనత నోటీసు తేది: **10-01-2024.**   స్వాధీనత నోటీసు దినపత్రికలో ప్రచురించబడిన తేది: **13-01-2024.**

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: **తేది.10.01.2024 నాటికి రూ.43,92,066.29/-,** ముందస్తు అమ్మకం ప్రకటన తేది : **26.11.2024**

స్థిరాస్తి వివరములు: గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, చుట్టుగుంట సెంటర్ (లాల్‌పురం రోడ్డు (వి.ఐ.పి.రోడ్డు), పాత అసెస్మెంట్ నెం.61524/ఎ/14, కొత్త అసెస్మెంట్ నెం.109724, ఆర్.అగ్రహారం డి.నెం. 1/2, కొత్త డోర్ నెం.25-16-118/1ఎ వద్ద చతుర హోమ్స్ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.203. **స్థలమునకు హద్దులు : ఉత్తరం :** గొల్లవారి సత్రం ఆస్తి & షేక్ ఖాసిం సాహెబ్ గారి ఆస్తి - 93'.00", **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు గల మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 135'.00", **తూర్పు :** బొడ్డుపల్లి శివ లింగయ్య గారి ఆస్తి - 77'.00", **పడమర :** 60 అ॥ల వెడల్పు లాల్‌పురం రోడ్డు - 83'.00" (ప్రస్తుతం వి.ఐ.పి. రోడ్డు), **మరలా పడమర :** షేక్ ఖాసిం సాహెబ్ గారి ఆస్తి - 3'.06", **మరలా ఉత్తరం :** గొల్లవారి సత్రం ఆస్తి - 48'.00", **ఆస్తికి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.
(అవిభాజ్యపు అనిర్దేశ్యపు వాటా 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥తో కలిపి 1079 చ॥గ॥లు లేదా 902.15 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ప్లింత్ ఏరియా 1050 చ॥అ॥ (190 చ॥అ॥ల కామన్ ఏరియాతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్‌తో సహా).

రిజర్వుధర : రూ.30,40,000/-   **ధరావత్తు ధర : రూ.3,04,000/-**

వేలం తేది మరియు సమయం: తేది.16-06-2025, ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 12.30 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **16-06-2025, మధ్యాహ్నం 12.30** గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-   **బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు**

ఆస్తులు తనిఖీ తేది & సమయం: తేది.29-05-2025 నుండి ముందుగా బ్యాంకు వారు అనుమతితో

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది: 29-05-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.16-06-2025, మ॥ 12.30 గం॥ల వరకు

*** ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.**

*** చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.**

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in, మరిన్ని వివరముల కొరకు : ది బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నల్లపాడు బ్రాంచ్, డి.నెం.1-153, మెయిన్ రోడ్డు, నల్లపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522005. ఫోన్ : 0863- 2596081, E-Mail: iob0556@iob.in బ్యాంకు పనిచేయు సమయములలో సంప్రదించగలరు. సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: psba@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 28-05-2025, ప్రదేశం : నల్లపాడు   సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

వంశధారలో పెరిగిన వరద నీరు

ప్రజాశక్తి - భామిని

ఒడిస్సాలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో భామిని మండలం గుండా ప్రవహిస్తున్న వంశధార నదిలో వరద నీరు పెరిగింది. సాధారణంగా భామిని మండలంలోని పలువురు వంశధార నదిని కాలినడకన దాటి సమీపా ఉన్న కండవ, లిహూరి రైల్వే స్టేషన్ వద్ద రైలు ఎక్కి ఇటు వైజాగ్, పలాస, టెక్కలి, ఒడిస్సాలోని పూరీ వెళ్తుంటారు. ప్రస్తుతం వరద నీరు ఉధృతి పెరగడంతో ఒకరినొకరు చేతులు పట్టుకుని నది దాటాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో నదీ తీరప్రాంతాలకు వెళ్లేటప్పుడు, నదిలో స్నానానికి వెళ్లేటప్పుడు తల్లి దండ్రులు జాగ్రత్త వహించాలని రెవెన్యూ అధికారులు సూచనలు చేస్తున్నారు.

ఏలూరులో నలుగురికి కరోనా

ప్రజాశక్తి - ఏలూరు సిటీ: ఏలూరు జిల్లాలో శనివారం నాటికి ఆరు కరోనా కేసులు నమోదైనట్లు డిఎస్ఒ డాక్టర్ నరేంద్రకృష్ణ తెలిపారు. ఏలూరులోని కలెక్టరేట్ కార్యాలయంలో నాలుగు కేసులు నమోదయ్యాయని, ఇతర ప్రాంతాల్లో మరో రెండు కేసులు నమోదైనట్లు తెలిపారు.

यूनियन बैंक Union Bank of India — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు): **1. తురిమెళ్ళ ఏసుదాస్, తండ్రి: యోసేపు,** డి.నెం.17-7-18, ఆనందపేట 4వ లైను, గుంటూరు-522001, **2. చల్లా జెరూష, భర్త: టి.ఏసుదాసు,** డి.నెం.17-7-18, ఆనందపేట 4వ లైను, గుంటూరు-522001, **3. చల్లా జెరూష, భర్త: టి.ఏసుదాసు,** గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజి (ఒకేషనల్ జూనియర్ కాలేజి) సాంబశివపేట, గుంటూరు-522001 **హామీదారు(లు): 1. టి.భాస్కరరావు, తండ్రి: బాలయ్య,** డి.నెం.935, డి.ఎల్. యార్డ్స్, 8వ లైను, శ్రీనగర్ కాలని, గుంటూరు-522002.

విషయం: బ్యాంక్ వారికి శ్రీ తురిమెళ్ళ ఏసుదాస్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ **13(2)** క్రింద **ది.02-12-2019**న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ముల ను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.08-01-2025న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకోవడమైనది.
ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖావుంచబడిన స్థిరాస్థి వివరములు: గుంటూరు, జిబిసి రోడ్డు, ఆనందపేట, 4వ లైను, డి. నెం.17-7-18, బ్లాక్ నెం.5, మునిసిపల్ పాత వార్డు నెం.9, కొత్త వార్డు నెం.14, మునిసిపల్ ఏ.ఎస్ నెం.24915, టి.ఎస్. నెం.357 నందలి **టి.ఏసుదాస్(ఆస్థి యజమాని)**కి చెందిన 120 చ॥గ॥లు లేదా 100.33 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ గల భవనమునకు సంబంధించిన యావదాస్థి. **స్థలమునకు హద్దులు: తూర్పు:** వీర్నాన సంతోషరావు యొక్క ఆస్థి-51'.6", **దక్షిణం:** గొల్లా పెద రామస్వామి యొక్క ఆస్థి-20'.6", **పడమర:** ఎన్.అనంతయ్య యొక్క ఆస్థి-51'.6", **ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు-21'.9".

స్థలం : విజయవాడ — సం/- అధీకృత అధికారి
తేది : 23-05-2025 — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఎసిపిసి, డోర్ నెం.26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) **ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా : 1. శ్రీ కాట్రగడ్డ వెంకటేశ్వరరావు,** తండ్రి: సుభాష్ చంద్ర బోస్, డోర్ నెం.5-92-30/5, 4వ లైన్, దేవపురం, ఎన్‌టిఆర్ స్టేడియం వెనుక వైపు, గార్డెన్ సెంటర్, గుంటూరు - 522006. **2. శ్రీమతి కాట్రగడ్డ విజయ శ్రీ,** భర్త: కాట్రగడ్డ వెంకటేశ్వరరావు, డోర్ నెం.5-92-30/5, 4వ లైన్, దేవపురం, ఎన్‌టిఆర్ స్టేడియం వెనుక వైపు, గార్డెన్ సెంటర్, గుంటూరు - 522006.
II) **లోన్ ఖాతా** మరియు **అకౌంట్ నెం : 1. హౌసింగ్ లోన్ : 62305367043, 2. ఎస్‌బిఐ సురక్ష : 62305368489, ఎస్‌బిఐ హోమ్ టాప్ అప్ : 38030687631.**
III) **చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.29-04-2025** నాటికి **రూ.27,16,992/-** (అక్షరాల ఇరవై ఏడు లక్షల పదహారు వేల తొమ్మిది వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) **డిమాండ్ నోటీసు తేది : 29-04-2025** — **ఎన్‌పిఏ తేది: 25-04-2025**
V) **ఆస్తి వివరములు: శ్రీ కాట్రగడ్డ వెంకటేశ్వరరావు అలియాస్ కాట్రగడ్డ వీర వెంకటేశ్వరరావు, తండ్రి : సుభాష్ చంద్రబోస్ గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్:** గుంటూరు జిల్లా, భట్టిప్రోలు సబ్ డిస్ట్రిక్ట్, పెనుమర్రు గ్రామ పంచాయితీ, పెనుమర్రు గ్రామ డి.నెం.లు 117/19, 117/20 లోని ఎ.0.18 సెంట్లు ఇంటి స్థల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం. **హద్దులు: తూర్పు:** Z.P. రోడ్డు, **దక్షిణం:** Z.P. రోడ్డు, **పడమర:** మన్నే నాంచారయ్య గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** కొల్లిపర పాండురంగా రావు గారికి చెందిన ఆస్తి, **మరలా ఉత్తరం:** మన్నే నాంచారయ్య గారికి చెందిన ఆస్తి, **మరలా పడమర :** మన్నే నాంచారయ్య గారికి చెందిన ఆస్తి.
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1281/96, తేది.18-12-1996 ప్రకారం)

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్యామల నగర్ బ్రాంచ్ (21153), గుంటూరు** వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ ఋణగ్రహీతల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 29-04-2025 — అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
[illegible]

తేది: 28-05-2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వామ్మో జూన్..!

- పాఠశాలలు ప్రారంభం.. ఫీజుల భయం
- రైతులకు పెట్టుబడుల బెంగ
- తల్లికి వందనం.. అన్నదాత సుఖీభవ సాయంపై ఆశలు

పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంది. భారాల మాసంగా పిలవబడే ఈ నెలలో ఏదో రూపంలో జనంపై భారాలు పడుతూనే ఉంటాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు జూన్ ఫీవర్ మరింత ఎక్కువగానే ఉంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలతో పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక ఖరీఫ్ సీజన్ కూడా ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభిస్తారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వెతుకులాట ప్రారంభం అవుతుంది. ఓ వైపు విద్యా సంవత్సరం.. మరో వైపు ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో అన్ని కుటుంబాలపై ఏదో ఒక రూపంలో జూన్ భారం పడుతుంది.

స్కూల్ ఫీజుల భయం..!

వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో 10 రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరిచారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.40వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1200 ప్రయివేటు పాఠశాలలు, 500 వరకు కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో సుమారు 1.50 లక్షల మందికి పైగానే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ నోట్ల కట్టలతోనే పాఠశాలలకు వెళ్లాలి. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూని ఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే ప్రస్తుతం కొంత ఫీజు కట్టి, పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. టెక్నో, సిబ్యాచ్, నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్‌డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యో గులకు పెనుభారంగానే ఉంటోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి.

నోట్ల కట్టలతో విద్యాలయాలకు..!

ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయానికి వెళ్లే వారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో తల్లిదండ్రులు నోట్ల కట్టలతో అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయి. గడిచిన పదేళ్ల కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లాగా ఫీజులు పెరిగాయి. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజుల మాట విన్పిస్తోంది. అది కూడా ఎల్‌కెజి, యుకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు. తమ పిల్లలు తమలా కాకుండా.. మంచిగా జీవితంలో స్థిర పడాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రయివేటు, కార్పొరేట్‌కు దారబోస్తున్నారు.

అన్నదాతకు పెట్టుబడుల బెంగ

వ్యవసాయానికి సంబంధించి జూన్ నెల రైతులను కలవర పెడుతుంది. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రాంభం అవుతుంది. తొలకరి చినుకుల రాకతో పొలం పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కురిసిన ముందస్తు వర్షాలతో రైతులు వేసవి దుక్కుల పనుల్లో నిమగ్నం అయ్యారు. సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలకు సంబంధించి రిజిస్ట్రేషన్ పనులు మొదలయ్యాయి. గతేడాది సరిగా పంటలు చేతికందక పెట్టుబడులు కూడా చేతికి రాలేదు. ఉద్యానవన రైతులు కూడా దిగుబడులు రాక నష్టాలను చవిచూశారు. ఈ నేపథ్యంలో రైతుల చేతిలో చిల్లిగవ్వలేకుండానే వ్యవసాయ పనులను ప్రారంభించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తనాలు, పురుగు మందుల కొనుగోలు, పొలం పనులు, కూలీలు ఇతరత్రా వాటికి ఎకరాకు రూ.30వేల వరకు పెట్టుబడులు ఖర్చు చేయాల్సి ఉంది. చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు పంట సాగుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

తల్లికి వందనం.. అన్నదాత సుఖీభవపై ఆశలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా తల్లికి వందనం అందలేదు. ఎంత మంది పిల్లల్ని చదివిస్తున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తామంటూ కూటమి నేతలు ఎన్నికలకు ముందు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం రోజు అంటే జూన్ 12న తల్లుల ఖాతాల్లో ఈ డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించాడు. దాని కోసం చాలా మంది తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఇక అన్నదాత సుఖీభవ అమలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రైతుకు ఎలాంటి సాయం అందలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఖరీఫ్ పెట్టుబడి రాయితీ కింద ఎకరాకు రూ.20వేలు సాయం అందించి పంట సాగును ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

కడప నుండి ఎర్రగుంట్ల మీదుగా గుంతకల్లుకు ప్రత్యేక రైలు

ప్రజాశక్తి - కడప

ఈనెల 2 నుండి కడప - గుంతకల్లు మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు నడుపుతున్నట్లు యర్రగుంట్ల స్టేషన్ మాస్టర్ తెలిపారు. కడప నుండి తిరుపతి మీదుగా విశాఖపట్నం వేళ్ల తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను కడప నుండి గుంతకల్లు వరకు సాధారణ ఎక్స్‌ప్రెస్ నడుపుతున్నారన్నారు. 4 జనరల్ బోగీలాలో సాధారణ టిక్కెట్స్ తీసుకొని ప్రయాణం చేయడానికి అనుమతి లభించిందని పేర్కొన్నారు. గతంలో తిరుమల ఎక్స్ ప్రెస్ కడప నుండి సాధారణ ఎక్స్‌ప్రెస్‌గా కొండాపురం వరకు నీటిని నిపుకొనుటకు ఖాళీగా నడపాల్సి వచ్చేదని, యర్రగుంట్లలో రైలు సిబ్బంది డ్యూటీ మార్చుకొనుటకు ఉండేది, కానీ ప్రయాణికులు ఎక్కుటకు అవకాశం ఉండేది కాదని తెలిపారు.ఇప్పుడు కడప నుండి యర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు ప్రాంతాలకు జనరల్ టిక్కెట్స్‌తో ప్రయాణికులకు అందుబాటులో రానుంది. కడప-ఉదయం 7.45, యర్రగుంట్ల-8.13, కొండాపురం-8.39, తాడిపత్రి-9.13,గుత్తి-10.03, గుంతకల్లు-ఉదయం 11.15 గంటలకు చేరు కుంటుంది. తిరుగుప్రయానంలో గుంతకల్లు-మధ్యాహ్నం 13.30, గుత్తి-13. 55, తాడిపత్రి-14.20,కొండాపురం-15.13, యర్రగుంట్ల-15.43, కడప-సాయంత్రం 17.15 గంటలకు సాధారణ ఎక్స్ప్రెస్ గా చేరుకొని సాయంత్రం 17.45గం. లకు కడప-విశాఖపట్నం తిరుమల ఎక్స్ ప్రెస్‌గా వెళ్తుంది.

రైలు కింద పడి ఎఎస్ఐ ఆత్మహత్య

ప్రజాశక్తి - కడప

కడప పోలీసు కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్న ఎఎస్ఐ బుక్కే పురుషోత్తంనాయక్(53)కనుమలోపల్లె రైల్వే స్టేషన్ సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. రైల్వే పోలీసు కథనం మేరకు.. చక్రాయి పేట మం డలం కల్లూరుపల్లె తాండకు చెందిన బుక్కే పురుషోత్తం నాయక్ కడప పోలీసు కంట్రోల్ రూమ్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహి స్తున్నారు. ఈమేరకు సిద్దవటం మండలం కనమలోపల్లె గ్రామరైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై శనివారం ఉదయం 6.35 గంటలకు ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఆయనకు నాలుగేళ్ల కిందట రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంతో కాలు తీవ్రంగా గాయం అవడంతో ఆపరేషన్ చేశారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు, మహానాడు కార్యక్రమాలకు డ్యూటీలో వేయ డంతో అక్కడ నిల్చుని చాలా ఇబ్బందులు పడ్డారని ఆయన కుటుంబీకులు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఇద్దరు కూమార్తెలున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

భిక్షాటనతో ఇంజినీరింగ్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-సామర్లకోట, పెద్దాపురం (కాకినాడ)

ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు శనివారం భిక్షాటనతో నిరసన చేపట్టారు. తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సామర్లకోట మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 25వ రోజుకు చేరింది. సమ్మె శిబిరంలో నాయకులు మాట్లాడుతూ సాంకేతిక నిపుణత కలిగిన కార్మికులకు రూ.29,200, నాన్-టెక్నికల్ కార్మికులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని, 15 సంవత్సరాలపైగా సేవ చేసిన వారిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సీనియారిటీ ప్రకారం వేతనాలు చెల్లించాలన్న నినాదాలు చేశారు. యూనియన్ అధ్యక్షుడు కొండవీటి రామరాజు, ఉపాధ్యక్షుడు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు ఉరితాళ్లు మెడకు తగిలించుకొని నిరసన వ్యక్తం చేశారు. 25 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్

ప్రజాశక్తి-పెనుకొండ

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి అని అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. ఓటేసిన ప్రజలను, కన్న తల్లిని, చెల్లెళ్లను మోసగించిన జగన్ కంటే ఈ లోకంలో ఇంకెవ్వరూ వెన్నుపోటుదారుడు ఉండరన్నారు. పట్టణంలోని న్యూ కాలనీలో శనివారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను, ఉచిత గ్యాస్ సిలిండ్లను మంత్రి సవిత ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వెన్నుపోటుకు, గొడ్డలిపోటుకు జగన్ బ్రాండ్ అంబాసిడరన్నారు. అధికారం కోసం ఇష్టా రాజ్యంగా హామీలిచ్చి అమలు చేయకుండా చేతులెత్తేసిన అసమర్థుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతే రాజధాని అని చెప్పి గెలిచిన తరవాత మూడు ముక్కలాటకు జగన్ రెడ్డి తెరతీశాడన్నారు. పోలవరం పూర్తి చేస్తానని చెప్పి పట్టించుకోవడం మానేశాడన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను అన్ని విధాల వెన్నుపోటు పొడిచిన జగన్ సిగ్గుపడాలన్నారు. ఎవరికి వ్యతిరేకంగా వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తున్నారని మంత్రి ప్రశ్నించారు.

హామీలన్నీ నెరవేరుస్తున్నాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 నెలల కాలంలోనే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చుతోందని మంత్రి సవిత తెలిపారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నామన్నారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా లక్షల కోట్ల విలువైన పరిశ్రమలను తీసుకొస్తున్నామన్నారు.

12న 71 వేలకు పైగా స్పౌజ్ పింఛన్లు

రాష్ట్రంలో కొత్తగా 71,380 మందికి స్పౌజ్ పింఛన్లు అందజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. స్పౌజ్ కేటగిరీ పింఛన్ల ద్వారా నెలకు రూ. 4 వేల చొప్పున పింఛన్ అందించనున్నామన్నారు. ఈ నెల 12వ తేదీన స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీపం-2 పథకంలో భాగంగా మహిళా లబ్ధిదారులకు మంత్రి సవిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ శ్రీరాములు యాదవ్, మండల కన్వీనర్ ఈశ్వర ప్రసాద్, కూటమి నాయకులు రామకృష్ణ నాయుడు, బాబుల్ రెడ్డి, వడ్డే చంద్ర, మహిళా నాయకురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

यूनियन बैंक Union Bank of India — **గవర్నర్‌పేట బ్రాంచి (01451)**
డి.నెం.27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ-520002.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) శ్రీ అంజనివేలి రతీష్ కుమార్, డి.నెం.29-27-40/1, సూర్యనారాయణ వీధి, సూర్యారావుపేట, [illegible]

[illegible]

తేది: 28-05-2025 — అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కరణ్ డబుల్ సెంచరీ

ఇండియా-ఎ 557పరుగులు

లండన్: ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న తొలి అనధికారిక టెస్ట్‌లో కరణ్ నాయర్(204) డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. ధ్రువ్ జురెల్(94), లోయర్ ఆర్డర్ బ్యాటర్లు దూబే, కంబోజ్, శార్దూల్ కూడా బ్యాట్ ఝుళిపించడంతో ఇండియా-ఎ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 557పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. నాయర్ 272 బంతుల్లో డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో 26 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి. ఓవరాల్‌గా 204 పరుగులు చేసి జమన్ అక్తర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. నాయర్‌కు ఇది నాలుగో ఫస్ట్ క్లాస్ ద్విశతకం. ఇంగ్లండ్ లయన్ బౌలర్లు జోష్ హల్, జమాన్ అక్తర్‌కు మూడేసి, జాక్స్, డాలే, రేహాన్ అహ్మద్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ లయన్స్ జట్టు 52 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 237పరుగులు చేసింది. టామ్ హైన్స్(103నాటౌట్) సెంచరీతో రాణించాడు.

సెమీస్‌లో ఓడిన సాత్విక్-చిరాగ్

సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

సింగపూర్: సింగపూర్ ఓపెన్ సూపర్-750లో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాత్విక్-చిరాగ్ జంట మూడుసెట్ల హోరాహోరీ పోరులో మలేషియా జంట చేతిలో ఓటమిపాలయారు. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ 21-19, 10-21, 18-21తో పరాజయాన్ని చవిచూశారు. తొలి సెట్‌ను చేజిక్కించుకున్న భారత జంట.. రెండో గేమ్‌లో ఏకపక్ష పోరులో ఓటమిపాలయ్యారు. నిర్ణయాత్మక మూడో, చివరి గేమ్‌లో పోరాడినా ఆ గేమ్‌ను 18-21తో చేజార్చుకొని పరాజయాన్ని చవిచూశారు. ఈ ఏడాది సాత్విక్-చిరాగ్ జంటకు సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీస్‌కు చేరడమే అత్యుత్తమ ప్రదర్శన.

MANAPPURAM HOME FINANCE LTD. — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం.301 నుండి 315, మూడవ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై 400093

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబరు/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	డిమాండ్ నోటీసు పంపబడిన తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	మోటుపల్లి చిన్ని, మోటుపల్లి నాగేశ్వర రావు/ MHL00310022893/ విజయవాడ	338.8 చదరపు గజాల విస్తీర్ణం, డోర్ నెం.1-160, అసిస్ట్ నెం.161 (ప్రకారం పన్ను రసీదు), ఆర్ఎస్ నెం.603/1, పెదప్రోలు గ్రామం & గ్రామ పంచాయతీ, మోపిదేవి మండలం, మోపిదేవి, పి.ఓ. మోపిదేవి, జిల్లా-కృష్ణా, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521125. తూర్పు: కారుమూరి వెంకటేశ్వరరావు మార్గం, పడమర: పంచాయతీ రోడ్డు, దక్షిణం: కారుమూరి వెంకటేశ్వరరావు ఇల్లు, ఉత్తరం: మోటుపల్లి మరియ్య ఇల్లు.	20-02-2025 & Rs.369399/-	26-05-2025
2	కొండా సీతారాములు, కొండా గోపాలకృష్ణ/ MHL00310023336/ విజయవాడ	72.6 చదరపు గజాల విస్తీర్ణం, డోర్ నెం.7-240, అసిస్ట్ నెం.1490, ఆర్ఎస్ నెం. 338-1జె, కవులూరు గ్రామం & గ్రామ పంచాయతీ, జి కొండూరు మండలం, సిఎస్ఐ చర్చ్ దగ్గర, జి.కొండూరు, పి.ఓ.కవులూరు, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521228. తూర్పు: కొండా ముత్తయ్య ఇల్లు, పడమర: కొండ సత్యవేదం ఇల్లు, దక్షిణం: కొండా కోటేశ్వరరావు ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు.	20-02-2025 & Rs.424620/-	26-05-2025
3	లావుడియా నాగమణి, లావుడియా రాజా/ MHL00310029235/ విజయవాడ	387.2 చదరపు గజాల విస్తీర్ణం, డోర్ నెం.4/103, అసిస్ట్ నెం.959, ఆర్ఎస్ నెం.85/2, వెదురుబీడం గ్రామం& గ్రామ పంచాయతీ, మైలవరం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం, పి.ఓ.మైలవరం, ఆంధ్రప్రదేశ్, పిన్: 521230. తూర్పు: లావుడియా భిలియ్య ఆస్తి, పడమర: రోడ్డు, దక్షిణం: లావుడియా సక్రు ఆస్తి, ఉత్తరం: దారవతు వెంకటేశ్వరరావు ఆస్తి.	20-02-2025 & Rs.529814/-	26-05-2025
4	భుక్యబోదిమ్మ, భుక్య నానిక్య/ MLAP0031031959/ విజయవాడ	387.2 చదరపు గజాల విస్తీర్ణం, డోర్ నెం.5-33, అసిస్ట్ నెం.716, ఆర్ఎస్ నెం. 48-1బి, కనిమెర్ల గ్రామం, వెదురుబీడెం గ్రామపంచాయతీ, మైలవరం మండలం, మైలవరం, పి.ఓ.చంద్రాల, జిల్లా-ఎన్టీఆర్, ఆంధ్రప్రదేశ్, పిన్: 521 230. తూర్పు: రోడ్డు, పడమర: భూక్య మోటో ఆస్తి, ఉత్తరం: చిన్నతవు భూక్య ఆస్తి, ఉత్తరం: రోడ్డు.	20-02-2025 & Rs.532616/-	26-05-2025

తేది: 01-06-2025, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD. — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్ ముంబై 400093

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఒఎఫ్ఐయన్") అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు., సెక్యూరిటైజేషన్ ఆండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీతల పేరు లోన్ అకౌంట్ నం.	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	కలపాల హారిక, కలపాల ఫణికిరణ్/ MHL00310015327/ విజయవాడ	ఆంధ్రప్రదేశ్, పిన్-521201, కృష్ణ, పి.ఓ. నూజివీడు హెచ్.ఓ., రేగుంట రోడ్డు, ఏలూరు జిల్లా, నూజివీడు గ్రామ పంచాయతీ మరియు మండలం, (ఆర్.ఎస్.నం.726/2) మూల్యాంకనం నం.1071011117, డో.నం.1-93 విస్తీర్ణం 86 చ.గ.లు. తూర్పు : కలపాల శశివర్ధన్ ఇల్లు మరియు సైట్, పడమర : కోటపాడు శ్రీకాంత్ ఇల్లు మరియు సైట్, దక్షిణం : మున్సిపల్ సిసి రోడ్డు, ఉత్తరం : కలపాల గురవయ్య ఇల్లు మరియు సైట్.	21-02-2025 & Rs.601617/-	28-05-2025
2	కొడవలి ఏసురాజు, కొడవలి ఝాన్సీ లక్ష్మీ, కొడవలి రుత్ మేరీ, జూపుడి విజయ్/ MO90LALONS000005002273/విజయవాడ	ఆంధ్రప్రదేశ్, పిన్-520011, కృష్ణాజిల్లా, పి.ఓ.ముత్యాలంపాడు, విజయవాడ ముత్యాలంపాడు, బెజ్జంవారి వీధి, డో.నం.21-8-62, పాత మూల్యాంకనం నం.18616ఎ/2, కొత్త మూల్యాంకనం నం.455278, వార్డు నం.15, ఆర్.ఎస్.నం.61/1 విస్తీర్ణం 46.195 చ.గ.లు. లేదా 38.62 చ.మీ.లు. తూర్పు : కొడవలి గోపయ్య ఆస్తి, పడమర : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : బెజ్జం వెంకాయమ్మ ఆస్తి, ఉత్తరం : కొడవలి బాబు ఆస్తి.	21-02-2025 & Rs.526197/-	28-05-2025
3	బుంగ నలిణి, బుంగ తిరుపతి బాబు, బుంగ కోటేశ్వరరావు/ NLAP0031001768/ విజయవాడ	ఆంధ్రప్రదేశ్-521153, కృష్ణాజిల్లా, కోలవెన్ను గ్రామ పంచాయతీ, కోలవెన్ను గ్రామం ఆర్.ఎస్.నం.489, డో.నం.4-9, మూల్యాంకనం నం.609 విస్తీర్ణం 145.2 చ.గ.లు. తూర్పు : బుంగ శ్రీనివాసరావు, పడమర : జనమల చెన్నయ్య ఆస్తి, దక్షిణం : సీలం రాంబాబు ఆస్తి, ఉత్తరం : పంచాయతీ రోడ్డు.	21-02-2025 & Rs.1328658/-	28-05-2025
4	పత్తిపాటి జ్ఞానేశ్వరి, ప్రత్తిపాటి ఏసుపాదం/ MHL00310019800/ విజయవాడ	ఆంధ్రప్రదేశ్, పిన్-521229, ఎన్‌టిఆర్ జిల్లా, పి.ఓ. జి కొండూరు, జి.కొండూరు, జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నం.355/2, మూల్యాంకనం నం.1374, డో.నం.436/ఎ విస్తీర్ణం 121 చ.గ.లు. తూర్పు : రోడ్డు, పడమర : ఎర్రగుంట కోటయ్య ఆస్తి, దక్షిణం : రోడ్డు, ఉత్తరం : బేతపుడి వెంకాయమ్మ ఆస్తి.	24-02-2025 & Rs.668478/-	28-05-2025

తేది : 01.06.2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

సిబ్బందిపై ఐరాస కోత !

వాషింగ్టన్ : నిధుల కొరతను ఎదుర్కొనేందుకు 20శాతం సిబ్బందిపై కోత వేసేందుకు ఐక్య రాజ్య సమితి (ఐరాస) సిద్ధమైంది. 60కి పైగా ఐరాస కార్యలయాలు, ఏజన్సీల్లో జూన్ మధ్యనాటికి 20శాతం సిబ్బందిని తగ్గించడానికి ప్రతిపాదనలు పంపాల్సిందిగా ఐరాస ఆదేశించింది. ఈ కోతలు సాధారణ బడ్జెట్ పరిధిలోకి వచ్చే సుమారు 14,000 పోస్టులను లేదా సుమారు 2,800 పోస్టులను ప్రభావితం చేస్తాయని యుఎన్ ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ శుక్రవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. వీటిలో యుఎన్ రాజకీయ, మానవతా కార్యలయాల సిబ్బంది, శరణార్థులకు సహాయం అందించే ఏజన్సీలు, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం మరియు అంతర్జాతీయ వాణిజ్యం, పర్యావరణం మరియు నగరాలు వంటి సంస్థలు ఉన్నాయి. పాలస్తీనా శరణార్థులకు మద్దతు ఇచ్చే యుఎన్ ఏజన్సీ, యుఎన్ఆర్‌డబ్ల్యుఎలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. సిబ్బంది కోతలు ఐరాస ప్రస్తుత బడ్జెట్ 3.72 బిలియన్ డాలర్లలో 15శాతం మరియు 20శాతం తగ్గింపును సాధించాలన్న సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ లక్ష్యంగా భాగమని ఐక్యరాజ్యసమితి కంట్రోలర్ చంద్రమౌళి రామనాథన్ బాధిత సంస్థలకు రాసిన మెమోలో పేర్కొన్నారు.

మేఘాను బహిష్కరించిన ఎంఐటి

పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడటమే కారణం

మసాచుసెట్స్ (అమెరికా) : పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడిన భారత సంతతి విద్యార్థిని వేమూరి మేఘాను అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి) గ్రాడ్యుయేషన్ వేడుకల నుండి బహిష్కరించింది. ఈ మేరకు ఆయూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రకటన చేశారు. ఆ వెంటనే మేఘాతో పాటు, ఆమె తల్లితండ్రులను క్యాంపస్ నుండి బయటకు పంపివేశారు. ఈ చర్య వర్శిటీ విద్యార్థుల్లో కలకల రేపింది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ కాండను మేఘా తీవ్రంగా ఖండించింది. మసాచుసెట్స్ వర్సిటీ విద్యార్థులు అటువంటి హింసాకాండను ఎటువంటి పరిస్థితుల్లోనూ సహించరని ఆమె పేర్కొంది. వర్శిటీలు అమెరికన్ ప్రభుత్వానికి చేస్తున్న చెల్లింపులను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఇజ్రాయిల్ చేస్తున్న దారుణాలలో అమెరికాతో పాటు తమ యూనివర్శిటికీ పాత్ర ఉందని ఆమె అన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సోషల్ మీడియాలో విస్తృంగా ప్రచారం పొందాయి. పలువురు ప్రముఖులు మేఘా చూపిన ధైర్యాన్ని ప్రశంసించారు. దీంతో ఆగ్రహించిన యూనివర్శిటీ యాజమాన్యం ఆమెతో పాటు, ఆమె కుటుంబ సభ్యులను గ్రాడ్యుయేషన్ వేడుకనుండి బయటకు పంపించివేశారు.

ఏవరీ మేఘా...

ఇండో అమెరికన్ అమ్మాయి అయిన .మేఘా వేమూరి ఎంఐటిలో కంప్యూటర్ సైన్స్, న్యూరో సైన్స్, లింగ్విస్టిక్స్‌లో తాజాగా డిగ్రీ పూర్తి చేశారు. మేఘా వేమూరి ఇండో అమెరికన్ అమ్మాయి. ఆమె జార్జియా, అల్ఫారెట్టాలో జన్మించారు. జార్జియాలోని అల్ఫారెట్టా హైస్కూల్లో చదువుకున్నారు. ఆ తర్వాత ఎమ్ఐటీలో చేరి కంప్యూటర్ సైన్స్, న్యూరో సైన్స్, లింగ్విస్టిక్స్‌లో తాజాగా డిగ్రీ పూర్తి చేశారు. ఆమె ఎమ్ఐటీ క్లాసు ప్రెసిడెంట్ కూడా.

ఆమె.. ఏమన్నారు?

ఎమ్ఐటీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ఇజ్రాయిల్ దాడుల గురించి మేఘా మాట్లాడుతూ ' ప్రస్తుతం ఇజ్రాయిల్ చేస్తున్న దాడిలో పాలస్తీనా ఒకరకంగా నాశనం అయిపోయింది. అక్కడి ప్రజలు బాంబు దాడులతో, ఆకలి కొరతతో చనిపోతూ ఉన్నారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు మన దేశంతో పాటు మన వర్శిటీ కూడా మద్దతు తెలుపుతున్నట్లే.. సాయం చేస్తున్నట్లే..పాలస్తీనాను ఈ భూమ్మీదనుంచి లేకుండా చేయడానికి ఇజ్రాయెల్ చూస్తోంది. దాన్ని మనం చూస్తూ ఉరికే ఉన్నాం. ఆ దారుణంలో ఎమ్ఐటీ భాగం అవ్వటం సిగ్గుచేటు' అని అన్నారు. 'ఇజ్రాయెల్ మిలటరీతో సంబంధాలు తెంచుకోవాలని డిమాండ్ చేస్తూ.. గత సంవత్సరం ఎమ్ఐటీ గ్రాడ్యుయేట్స్ బాడీ, అండర్ గ్రాడ్యుయేట్ యూనియన్ ఓట్లు వేసింది. గాజాలో శాశ్వత కాల్పుల విరమణ కోసం మీరు (కాలేజీ సిబ్బంది) పిలుపునిచ్చారు. పాలస్తీనా కోసం పోరాడుతున్న వారికి మద్దతుగా నిలిచారు' అని అన్నారు.

భారత యుద్ధ విమానాలకు నష్టం వాస్తవమే

- బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సీడీఎస్ జనరల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ మధ్య జరిగిన సైనిక ఘర్షణల్లో యుద్ధ విమానాలకు నష్టం జరగడం వాస్తవమేనని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే ఎన్ని యుద్ధ విమానాలకు నష్టం వాటిల్లింది, ఎంత మేరకు నష్టం జరిగింది అనేది ఆయన చెప్పలేదు. కానీ భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్లను కూల్చివేసినట్టు పాక్ చేస్తున్న వాదనను మాత్రం ఆయన తోసిపుచ్చారు. అది 'పూర్తిగా అవాస్తవం' అని స్పష్టం చేశారు. భారత్ కోల్పోయిన యుద్ధ విమానాలపై సీడీఎస్ స్పందించడం ఇదే తొలిసారి కావావడం గమనార్హం. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సీడీఎస్ మాట్లాడుతూ.. 'విమానాలను కోల్పోవడం కంటే దానికి గల కారణాలు కనుగొనడం ముఖ్యం. అప్పుడే భారత సైన్యం తన వ్యూహాలను మరింత మెరుగుపరుచుకొని, తిరిగి దాడి చేయగలగుతుంది' అని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు. ఈ నెల ఆరంభంలో పాకిస్తాన్‌తో జరిగిన నాలుగు రోజుల సైనిక ఘర్షణల్లో భారత్ తన యుద్ధ విమానాలను కోల్పోయిందా అని చౌహాన్‌ను అడగగా, ఆయన ఈ విధంగా తనదైన రీతిలో సమాధానం ఇచ్చారు. "కీలక విషయం ఏమిటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పిదాలను వెంటనే అర్థం చేసుకున్నాం. వాటిని సరిదిద్దుకున్నాం. రెండు రోజుల తర్వాత మేము మళ్లీ దాడులు చేశాం. పాక్‌లోని సుదీర్ఘ లక్ష్యాలపై మా ఫైటర్ జెట్లతో దాడి చేయగలిగాం" అనిసీడీఎస్ జనరల్ చౌహాన్ అన్నారు.

అణ్వాయుధాలు వాడాల్సిన అవసరం లేదు

అణు యుద్ధాన్ని ఆపానన్న డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించడానికి జనరల్ చౌహాన్ నిరాకరించారు. అయితే నాలుగు రోజుల భారత్–పాక్ ఘర్షణ అణుయుద్ధానికి ఏమాత్రం చేరువకాలేదని స్పష్టం చేశారు. అణ్వాయుధాలను వాడాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారత్ దాడులను అడ్డుకోవడంలో చైనా రక్షణ వ్యవస్థలు ప్రభావవంతంగా పనిచేశాయన్న పాక్ వాదనను ఆయన తోసిపుచ్చారు. చైనాకు సంబంధించిన రక్షణ వ్యవస్థలు సరిగ్గా పని చేయలేదని త్రిదళాధిపతి స్పష్టం చేశారు. భారీగా రక్షణ వ్యవస్థలు మోహరించిన పాక్ వాయుసేన స్థావరాలపైనే, మీటర్ కూడా తేడా లేకుండా అత్యంత కచ్చితమైన దాడులు చేశామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సీడీఎస్ జనరల్ చౌహాన్ షాంగ్రి–లా డైలాగ్‌లో పాల్గొనడం కోసం సింగపూర్‌లో ఉన్నారు.

దేశానికి వాస్తవాలను వెల్లడించండి : కాంగ్రెస్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో : భారత్–పాక్ మధ్య జరిగిన దాడుల గురించి దేశానికి వాస్తవాలను చెప్పాలంటూ కాంగ్రెస్ శనివారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. పాక్‌తో జరిగిన దాడుల్లో యుద్ధ విమానాలకు నష్టం జరిగిందని డెఫెన్స్ చీఫ్ జనరల్ (సిడిఎస్) అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఈ విధంగా స్పందించింది. సిడిఎస్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, సంఘర్షణ సమయంలో, ముఖ్యంగా సిడిఎస్ ప్రవేశం తరువా ఏదైనా విమానం కూలిపోయిందా లేదా అని దేశం తెలుసుకోవాలనుకుంటుందని కాంగ్రెస్ నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సిడిఎస్ వ్యాఖ్యలను ఆధారం చేసుకుని, కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... దాడుల సమయంలో ఏమైనా విమానాలను కోల్పోయామా అనే విషయాన్ని దేశం తెలుసుకోవాలనుకుంటదని అన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలని, ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం ముఖ్యం అని అన్నారు. ఇది దేశభక్తి గురించి కాదని, అలాగైతే తాము ఎక్కువ దేశభక్తి గల వారమని పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ ఎన్నో త్యాగాలు చేసిందని, అయినా మీరు మమ్మల్ని ప్రశ్నించడం చాలా వింతగా ఉందన్నారు. ప్రతి సాయుధ పోరులో సైని దళాలకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. వారు సాధించిన విజయానికై కాంగ్రెస్ వారిని అభినందిస్తుందని, సైనికులకు సెల్యూట్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ.. 1999, జూలై 29న, వాజ్‌పేయి ప్రభుత్వం కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన కార్గిల్ సమీక్ష కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. కార్గిల్ యుద్ధం ముగిసిన మూడు రోజుల తరువాత ఇది జరిగిందని ఆయన అన్నారు. ఐదు నెలల తరువాత వివరణాత్మక నివేదికను కమిటీ సమర్పించిందని, అవసరమైన సవరణల తరువాత, 'ఫ్రమ్ సర్‌ప్రైజ్ టు రెకనింగ్' అనే నివేదికను ఫిబ్రవరి 23, 2000న పార్లమెంటు ఉభయ సభల టేబుల్‌పై ఉంచారని పేర్కొన్నారు. సింగపూర్‌లో సిడిఎస్ వెల్లడించిన విషయాలపై మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఇలాంటి చర్య తీసుకుంటుందా అని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు.

ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు

- నైరుతి రుతుపవనాల ప్రభావం
- దేశంలోని పలు రాష్ట్రాల్లో వానలు
- జనజీవనం అస్తవ్యస్తం
- ఇప్పటి వరకు 15 మంది మృతి

న్యూఢిల్లీ : నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. దాదాపు 15మంది మృతి చెందారు. ఒక్క అసోంలోనే కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి చెందారు. మిజోరంలో ఇండ్లు నేలమట్టమయ్యాయి. కేరళ, కర్నాటక, మహారాష్ట్రలోని చాలాప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.

బంగాళాఖాతంలో అల్పపీడనం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జనజీవనం స్తంభించింది. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. అసోంలోని లఖింపుర్‌లో వరదలకు పశువులు మృత్యు వాతపడ్డాయి. గువహతి వరదల్లో చిక్కుకున్న వారిని సహాయక బృందాలు రక్షించాయి. మిజోరంలోని లాంగ్‌ట్లాయ్ టౌన్‌లో కొండచరియలు విరిగిపడి ఓ హొటల్‌తోపాటు ఐదు ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో పలువురు చనిపోయినట్టు అనుమానిస్తున్నారు. శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి.

విస్తారంగా వర్షాలు..

అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, నాగాలాండ్, త్రిపుర, బెంగాల్ సహా కొన్ని ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. మేఘాలయ తూర్పు ఖాసీహిల్స్ జిల్లాలో ముగ్గురు మరణించారు. ఈశాన్య రాష్ట్రాల్లో 20 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనావేసిన ఐఎండీ చాలా ప్రాంతాలకు రెడ్, ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. పర్వత ప్రాంతాలు కావడంతో ఎగువ నుంచి వర్షపునీరు దిగువకు ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటమునిగాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లోని దపోరిజో ప్రాంతంలో సిగిన్ నదిలో ప్రవాహం పోటెత్తింది. కామెంగ్‌లో వరదల్లో చిక్కుకున్న వందలాది మందిని రక్షించారు. మియాంగ్ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది.

కేరళను ముంచెత్తుతున్న వరదలు

కేరళలో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరువనంతపురం, కొల్లం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం, త్రిస్సూర్, మలప్పురం, కోజికోడ్, కన్నూర్ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. తిరువనంతపురంలోని లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు ఇండ్లల్లోకి చేరింది. వందలాది మంది పునరావాస కేంద్రాలకు వెళ్లారు. కాసరగోడ్‌లో మధువాహిని నది ఉప్పొంగింది. సమీప ప్రాంతాల ప్రజలు ఇండ్ల పై అంతస్తులకు వెళ్లి తలదాచుకున్నారు. కోజికోడ్, కన్నూర్‌లో ప్రజలు ఇండ్ల ముందు చెక్క, రబ్బరు బోట్లను సిద్ధంగా ఉంచారు. కొట్టాయంలో 46, అలప్పుజ జిల్లాలో 26 సహాయక శిబిరాల్లో వందలమంది ఆశ్రయం పొందుతున్నారు. భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా కొచ్చిలోని కన్నమలీ, చెల్లనం ప్రాంతాల్లో సముద్రంలో అలలు జనావాసాల్లోకి పోటెత్తాయి. రెండు కాలనీలు నీటమునిగాయి. 250 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు కర్నాటక, మహారాష్ట్ర సహా జమ్మూకాశ్మీర్‌లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

ఇజ్రాయిల్ దాడుల్లో 60 మంది పాలస్తీనియన్లు మృతి

గాజా : ఇజ్రాయిల్ సైన్యం జరిపిన తాజా దాడుల్లో గాజాలో ఒక్కరోజులోనే 60 మంది మృతి చెందారు. ఈ విషయాన్ని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. అలాగే, ఇజ్రాయిల్ దురాక్రమణ వల్ల ఎంతో మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఎంతోమంది ఆకలితోనే చనిపోతున్నారు. గాజాలో ఆకలితో బలవుతున్నారు. గాజాలో 2.3 మిలియన్ల ప్రజలు ఆకలి విపత్తును ఎదుర్కొంటున్నారని తాజాగా ఐక్యరాజ్యసమితి వెల్లడించింది.

కాగా, గాజా స్ట్రిప్‌కి ఆహారాన్ని అందించే ట్రక్కులు చాలా పరిమితంగానే వస్తున్నాయి. కనీసం ఒక్క ఆహార పొట్లాన్ని అయినా అందించమని పాలస్తీనా ప్రజలు వేడుకుంటున్నారు. దీన్నిబట్టే అక్కడ పాలస్తీనియన్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇజ్రాయిల్ సైన్యం వైద్య సదుపాయాలను కూడా పూర్తిగా నాశనం చేసింది.

ఈ దాడుల్లో జనరేటర్లను ధ్వంసం చేయడం వల్ల ఆపరేటింగ్ యూనిట్లు, ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు, అత్యవసర విభాగాలు, నర్సరీలు ఇలా అన్ని విభాగాల్లో వైద్య సేవలు క్లిష్టతరం అయ్యాయి. ప్రజలు అత్యవసర వైద్యం అందక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

అమెరికా సుంకాలతో భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం : జిటిఆర్ఐ

న్యూఢిల్లీ : ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలను రెట్టింపు చేయడంతో భారత ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమవుతాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) శనివారం పేర్కొంది. ఈ చర్య భారత ఉత్పత్తిదారులు మరియు ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని జిటిఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ అన్నారు. భారత్‌పై ఈ పరిణామం ప్రత్యక్షంగా ఉంటుందని అన్నారు. ఈ సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా ఎగుమతులపై భారత్ ప్రతీకార సుంకాలను విధిస్తుందో లేదో చూడాలని అన్నారు. గతంలో విధించిన ఉక్కు సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించే ఉద్దేశాన్ని సూచిస్తూ భారత్ ఇప్పటికే ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ)లో అధికారిక నోటీసు జారీ చేసిందని అన్నారు. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ప్రస్తుతం ఉన్న 25శాతం సుంకాలను రెట్టింపు చేస్తానని అమెరికా అధ్యక్షులు ట్రంప్ శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పెంపు 1962నాటి అమెరికా వాణిజ్య విస్తరణ చట్టంలోని సెక్షన్ 232 కిందకు వస్తుంది. దిగుమతులు జాతీయ భద్రతకు ముప్పుగా భావిస్తే అధ్యక్షులు సుంకాలు లేదా ఇతర వాణిజ్య పరిమితులను విధించడానికి ఈ చట్టం అనుమతిస్తుంది. 2018లో ఉక్కుపై 25శాతం, అల్యూమినియంపై 10శాతం సుంకాలను విధించేందుకు ట్రంప్ మొదట ఈ నిబంధనను వినియోగించారు. తిరిగి 2025 ఫిబ్రవరిలో ఉక్కు, అల్యూమినియంలపై సుంకాలను 25శాతానికి పెంచారు. 2024–25లో, భారతదేశం అమెరికాకి 4.56బిలియన్ డాలర్ల విలువైన ఇనుము, ఉక్కు మరియు అల్యూమినియం ఉత్పత్తులను ఎగుమతి చేసింది. వీటిలో 587.5 మిలియన్ డాలర్ల ఇనుము మరియు ఉక్కు, 3.1 బిలియన్ డాలర్ల ఇనుము లేదా ఉక్కు వస్తువులు మరియు 860 మిలియన్ డాలర్ల అల్యూమినియం మరియు సంబంధిత వస్తువులు ఉన్నాయి.

మణిపూర్‌లో తొమ్మిది మంది ఉగ్రవాదుల అరెస్ట్

ఇంఫాల్ : మణిపూర్‌లోని వివిధ నిషేధిత సంస్థలకు చెందిన తొమ్మిదిమంది ఉగ్రవాదులను భద్రతా దళాలు అరెస్ట్ చేశాయని శనివారం పోలీసులు తెలిపారు. దోపిడీ కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై బిష్ణుపూర్ జిల్లాలోని లీమాపోక్‌పామ్ నుండి నిషేధిత కాంగ్లీ యావోల్ కన్నలూప్ (కెవైకెఎల్)కు చెందిన ముగ్గురు క్రియాశీల కార్యకర్తలను గురువారం అదుపులోకి తీసుకున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వారి నుండి రెండు తుపాకులు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. శుక్రవారం తెంగ్నౌపాల్ జిల్లాలోని గ్యాంగ్‌పిజాంగ్ గ్రామం నుండి నిషేధిత పిఎల్ఎకు చెందిన ముగ్గుకు కార్యకర్తలను, ఇద్దరు సభ్యులను భద్రతా దళాలు అరెస్ట్ చేసినట్లు ఆ అధికారి తెలిపారు. నిషేధిత కెసిపి (పిడబ్ల్యుజి)కి చెందిన ఒక క్రియాశీల క్యాడర్‌ను ఇంఫాల్‌లోని వెస్ట్ జిల్లాలోని యమ్నామ్ హుయిడ్రోమ్ ప్రాంతం నుండి అరెస్ట్ చేశామని అన్నారు.

ఐదు లక్షల మంది వలసదారులపై అమెరికా వేటు..!

- క్యూబా, హైతీ, నికరాగ్వా, వెనిజులా పౌరులపై చర్య

వాషింగ్టన్: క్యూబా, హైతీ, నికరాగ్వా, వెనిజులా నుంచి వచ్చిన ఐదు లక్షల మందికిపైగా వలసదారులపై వేటుకు ట్రంప్ సర్కార్ సన్నద్ధమవుతోంది. తాత్కాలిక చట్టపరమైన రక్షణలను ముగించడానికి ట్రంప్ పరిపాలన ముందుకు సాగడానికి అమెరికా సుప్రీంకోర్టు శుక్రవారం అనుమతించింది. ఈ నిర్ణయంతో బహిష్కరణకు గురయ్యే ప్రమాదం ఉన్న కొత్తగా వలసదారుల సంఖ్య దాదాపు ఒక మిలియన్‌కు పెరిగింది. మానవతా పెరోల్ కార్యక్రమాన్ని రద్దు చేయాలనే పరిపాలన ప్రయత్నాన్ని అడ్డుకున్న దిగువ కోర్టు ఉత్తర్వును న్యాయమూర్తులు ఎత్తివేశారు. ఈ నెల ప్రారంభంలో ఒక ప్రత్యేక కేసులో.. కోర్టు సుమారు 350,000 మంది వెనిజులా వలసదారులను తొలగించడానికి అనుమతించింది. బైడెన్ శకం వలస విధానాలను వెనక్కి తీసుకోవడానికి ట్రంప్ పరిపాలన వైపు కోర్టు నిలబడటం ఇది రెండవసారి. అత్యవసర కేసులో సర్వసాధారణంగా కనిపించే ఈ తీర్పును కోర్టు వివరణ లేకుండానే జారీ చేసింది. ఈ నిర్ణయం ప్రభావిత వలసదారులపై తీవ్ర పరిణామాలు చూపుతుందని హెచ్చరిస్తూ.. న్యాయమూర్తులు కేతాంజీ బ్రౌన్ జాక్సన్, సోనియా సోటోమేయర్ విభేదించారు. బోస్టన్‌లోని ఒక ఫెడరల్ న్యాయమూర్తి ఇందిరా తల్వానీ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముగించకుండా ఆపిన తర్వాత పరిపాలన అత్యవసర అప్పీల్‌ను దాఖలు చేసింది. రక్షణలను ముందుగానే రద్దు చేయడం వల్ల వలసదారులు దేశం విడిచి పారిపోవాల్సి వస్తుందని లేదా బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉందని న్యాయమూర్తి తల్వానీ తీర్పు ఇచ్చారు.

ఆమె కేసును బట్టి రద్దును అనుమతించినప్పటికీ, ఈ కార్యక్రమాన్ని సామూహికంగా మంజూరు చేశారని, అదే విధంగా ముగించాలని పరిపాలన వాదించింది. సొలిసిటర్ జనరల్ డి జాన్‌సౌర్ వ్యక్తిగత సమీక్షను "బహుళమైన పని" అని పిలిచారు. ఇది వలసదారులను తొలగించే ప్రభుత్వ సామర్థ్యాన్ని నెమ్మదిస్తుంది. న్యాయమూర్తులు జాక్సన్, తల్వానీ ఆందోళనలను ప్రతిధ్వనిస్తూ.. తుది చట్టపరమైన తీర్పు రాకముందే కోర్టు ఆదేశం "అనవసరమైన మానవ బాధలను" కలిగిస్తుందని తన భిన్నాభిప్రాయంలో రాశారు. తాత్కాలిక పెరోల్ కార్యక్రమం నాలుగు దేశాల నుంచి నెలకు 30,000 మంది వరకు రెండేండ్లపాటు అమెరికాలోకి ప్రవేశించడానికి అనుమతిం చింది. 1952 నుంచి ఈ అధికారాన్ని మునుపటి ఏ అధ్యక్షుడు చేయని విధంగా బైడెన్ సర్కార్ విస్తృతంగా ఉప యోగించింది. హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్ పెరోల్ రక్షణల యొక్క 18 నెలల పొడిగింపును రద్దు చేశారు. ఇతర చట్టపరమైన రక్షణల ద్వారా కవర్ చేయబడకపోతే వలసదారులకు 30 రోజుల సమయం ఇచ్చారు. ఇంత పెద్ద సమూహం ఒకేసారి పెరోల్ హోదాను కోల్పోవడం ఇదే మొదటిసారి. న్యాయవాదులు దీనిని "ఆధునిక అమెరికన్ చరిత్రలో అతిపెద్ద సామూహిక చట్టవిరుద్ధ సంఘటన" అని పిలుస్తారు. సుప్రీంకోర్టు ఆదేశం తుది నిర్ణయం కాదు.. కానీ కేసు ముందుకు సాగే వరకు రక్షణలు ఎత్తివేయబడతాయని దీని అర్థం. ఈ కేసు ఇప్పుడు బోస్టన్‌లోని 1వ యూఎస్ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌కు తిరిగి వెళుతుంది.



ప్రపంచ సుందరి మిస్ థాయిలాండ్ ఓపల్ సుచాత

- ఆమెకు రూ.8.5కోట్ల ప్రైజ్ మనీ
- మిస్‌వరల్డ్ 2025 పోటీల్లో నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్

హైదరాబాద్: 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ ప్రపంచ సుందరి కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా ఆమెకు కిరీటాన్ని ధరించారు. 3వ రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్, 2వ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్, 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా నిలిచారు. మిస్ వరల్డ్‌గా ఎంపికైన సుచాతకు.. రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ అందనుంది. ఈమె...థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించారు. మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్

మిస్ వరల్డ్ 2025 పోటీల్లో టాప్–8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8 లో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్–2 నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు.

యుపి సర్కార్ 'లవ్ జిహాదీ' వేధింపులు

- అమాయక ముస్లిం యువతే లక్ష్యంగా వేధింపులు, అరెస్టులు
- ఐదేళ్ల తర్వాత నిర్దోషిగా బయటపడిన యువకుడు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ముస్లిం యువతను లక్ష్యంగా చేసుకొని 'లవ్ జిహాద్' కేసులతో వేధిస్తోంది. కఠినమైన మత మార్పిడుల నిరోధక చట్టం కింద కేసులు పెట్టి వారిని కటకటాల వెనక్కి నెడుతోంది. వారిలో మహమ్మద్ సఖీబ్ ఒకరు. 2020 డిసెంబర్ 14న అతను ఓ పుట్టినరోజు వేడుకకు హాజరై స్నేహితుడి ఇంటి నుంచి బయలుదేరాడు. సైకిలుపై వస్తున్న ఓ బాలికను కొందరు యువకులు చుట్టుముట్టడాన్ని గమనించాడు. వారి వద్దకు వెళ్లి ఏమైందని ఆరా తీశాడు. వారంతా అతనిపై దాడి చేశారు. ఆ మరునాడే పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. బాధిత బాలిక 16 సంవత్సరాల దళితురాలు. చెప్పుడు మాటలు విని సఖీబ్‌పై ఆమె తండ్రి కేసు పెట్టాడు. తన కుమార్తెను సఖీబ్ కిడ్నాప్ చేసి, వివాహం చేసుకోవాల్సిందిగా బలవంతం చేశాడని ఆరోపించాడు. సఖీబ్ వయసు కూడా 16 సంవత్సరాలే. అతనిపై చట్టవ్యతిరేక మత మార్పిడుల నిరోధక ఆర్డినెన్స్ కింద పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ ఆర్డినెన్సునే 'లవ్ జిహాద్' చట్టం అంటున్నారు. ఈ చట్టం కింద కేసును ఎదుర్కొంటున్న ముస్లింలలో సఖీబ్ ఒకడు. ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిన 18 రోజుల తర్వాత దాని కింద సఖీబ్‌ను అరెస్ట్ చేశారు. ఇది జరిగిన ఐదు సంవత్సరాలకు...మే 21న బిజ్నోర్‌లోని ప్రత్యేక న్యాయస్థానం అతనిని నిర్దోషిగా విడిచిపెట్టింది. మత మార్పిడుల నిరోధక చట్టం కింద విచారణ జరిగిన తర్వాత అన్ని ఆరోపణల నుండి బయటపడిన తొలి ముస్లిం సఖీబేనని అతని న్యాయవాది తెలిపారు. కొన్ని కేసులలో పోలీసులు ఆరోపణలు ఉపసంహరించుకోగా మరికొన్ని కేసులలో ప్రాథమికవిచారణలోనే న్యాయస్థానాలు వాటిని కొట్టివేశాయి. సఖీబ్ కేసును ఐదు సంవత్సరాల కాలంలో న్యాయస్థానం 74 సార్లు విచారించింది. చివరికి ఈ కేసులో ప్రాథమిక ఆధారాలు చూపడంలో పోలీసులు విఫలమయ్యారని తేల్చింది. 2020 డిసెంబర్ 17న సఖీబ్‌ను జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. అతనిపై మోపినవన్నీ నాన్ బెయిలబుల్ కేసులే. ఆరు నెలల పాటు జైలులో ఉన్న తర్వాత అతనికి అలహాబాద్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తొలుత సఖీబ్‌పై ఆరోపణలు చేసిన బాలిక తండ్రి ఆ తర్వాత మనసు మార్చుకున్నారు. ఈ వ్యవహారాన్ని గ్రామ పెద్ద రాజకీయం చేశాడని ఆరోపించారు. 'అదంతా రాజకీయం. వాళ్లు నా కుమార్తె వీడియోలు తీసి ఇది లవ్ జిహాద్ కేసు అంటూ తప్పుడు ప్రచారం చేశారు' అని చెప్పారు. ఉత్తరప్రదేశ్ మత మార్పిడుల నిరోధక ఆర్డినెన్స్ 2021 మే ఐదవ తేదీన చట్టంగా మారింది. దానిలో తీవ్రమైన శిక్షలు చేరుస్తూ గత ఐవత్సరం ఆగస్ట్ 6వ తేదీన సవరించారు. 2020 నవంబర్ నుండి గత జూలై వరకూ ఈ చట్టం కింద 835 కేసులు నమోదు చేసి 1,682 మందిని అరెస్ట్ చేశారు. అయితే నేరం రుజువై శిక్షలు పడిన వారి సంఖ్య చాలా స్వల్పంగా ఉన్నదని న్యాయవాదులు తెలిపారు.

విద్వేష ప్రసంగం కేసులో యుపి ఎమ్మెల్యేకు రెండేళ్ల జైలు

లక్నో: విద్వేషపూరిత ప్రసంగం కేసులో ఉత్తర్ ప్రదేశ్‌లోని మౌ సదర్ ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీను దోషిగా నిర్ధారిస్తూ స్థానిక కోర్టు శనివారం రెండేళ్ల జైలు శిక్ష విధించింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో, మౌ సదర్ స్థానం నుండి సుహెల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ఎస్‌బిఎస్‌పి) అభ్యర్థిగా పోటీ చేసిన అబ్బాస్ అన్సారీ, మార్చి 3, 2022న పహర్‌పూర్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ, ఎన్నికల తర్వాత లెక్కలు తేలుస్తానని, గుణపాఠం చెబుతానని అన్నారు.

డిఫెన్స్ లాయర్ దరోగా సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, అన్సారీపై ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు 189, 153–ఎ, 171ఎఫ్ , 506 కింద కేసులు నమోదు చేశారు. ఇరుపక్షల వాదనల తర్వాత, ప్రత్యేక ఎంపి,ఎమ్మెల్యే కోర్టు న్యాయమూర్తి కె.పి. సింగ్ అబ్బాస్ అన్సారీని దోషిగా నిర్ధారించి, రెండేళ్ల జైలు శిక్ష, రూ. 2,000 జరిమానా విధించారు. ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఈ ఉత్తర్వును ఇప్పుడు సెషన్స్ కోర్టులో సవాలు చేస్తామని అన్సారీ తరఫు లాయర్ తెలిపారు. ప్రస్తుతం అబ్బాస్ అన్సారీకి తాత్కాలిక బెయిల్ లభించిందని అన్నారు. అబ్బాస్ ఎన్నికల ఏజెంట్ అయిన మన్సూర్ అన్సారీకి కూడా కుట్రకు పాల్పడినందుకు ఆరు నెలల జైలు శిక్ష విధించారు. అయితే, అదే కేసులో అబ్బాస్ అన్సారీ తమ్ముడు ఉమర్ అన్సారీని కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం, కోర్టు ఒక సభ్యుడికి రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధిస్తే శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేసే నిబంధన ఉంది. అబ్బాస్ అన్సారీ 2022 సంవత్సరంలో సమాజ్‌వాదీ పార్టీ నేతత్వంలోని కూటమిలో ఎస్‌బిఎస్‌పి తరఫున మౌ సదర్ అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికల్లో గెలుపొంది మొదటిసారి ఎమ్మెల్యే అయ్యాడు. ఎస్‌బిఎస్‌పి ప్రస్తుతం అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నేతత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది.

బహిరంగ ప్రకటన

(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద)
శ్రీ శ్రీరాం రాజు నడింపల్లి రుణదాతల హెచ్చరిక కోసం

	సంబంధిత వివరాలు	
1	స్వతంత్ర/వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ శ్రీరాం రాజు నడింపల్లి
2.	స్వతంత్ర/వ్యక్తిగత హామీదారు చిరునామా	8-3-678/42/1, ఫ్లాట్ నెం. 301, బివిఆర్ రెసిడెన్సీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073 ఇంకా ఇక్కడ కూడా ఫ్లాట్ నెం. 7, ఇం.నెం. 7-1-211/42, శివబాగ్, అంబర్‌పేట్, హైదరాబాద్- 500016.
3.	(మధ్యంతర మారటోరియం ప్రారంభ తేది నుండి) ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద చేసిన దివాలా తీర్మాన దరఖాస్తు తేది	10.05.2022
4.	వ్యక్తిగత హామీదారుకు వ్యతిరేకముగా దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభ ఉత్తర్వు వివరములు	మంగళగిరిలోని గౌరవప్రదమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఉత్తర్వు ప్రకారం CP(IB)/60/95/AMR/2022,తేది: 28.05.2025 (కాపీ ఆర్‌పి తేది: 30.05.2025 అందుకున్నారు)
5.	క్లెయిమ్‌లు దాఖలు చేయుటకు ఆఖరి తేది:	22.06.2025
6.	తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	మన్నవ దివాకర శర్మ రిజిస్టర్డ్ నెం. IBBI/IPA-001/IP-P01192/2018-2019/11917
7.	బోర్డు వద్ద నమోదైన విధముగా తీర్మాన నిపుణుల చిరునామా మరియు ఇ-మెయిల్	5-4-11, 2/3, బ్రోడిపేట్, గుంటూర్-522002, ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్: mdsarma2003@yahoo.com
8.	తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు కొరకు చిరునామా మరియు ఇ-మెయిల్	5-4-11, 2/3, బ్రోడిపేట్, గుంటూర్-522002, ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్: pgsriramraju@gamil.com
9.	సంబంధిత క్లెయిమ్ ఫారముల లభ్యత	ఫారం బి (రుణదాత ద్వారా రుజువుతో కూడిన క్లెయిమ్) https://www.ibbi.gov.in/home/downloads వెబ్ లింక్ అందుబాటులో ఉంది.

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా గౌరవనీయులైన జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ అమరావతి బెంచ్, వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించిందని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. శ్రీ శ్రీరాం రాజు నడింపల్లి తండ్రి ఎన్ సుబ్బ రాజు 28.05.2025న వేద బయోవ్యూయల్ లిమిటెడ్ (CIN: U24100AP2010PLC070652) కు విస్తరించిన వ్యక్తిగత హామీ కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా దాఖలు చేసిన ఐబిసి 2016 యొక్క సెక్షన్‌న 95 గా పేర్కొన్నారు. శ్రీ శ్రీరాం రాజు నడింపల్లి తండ్రి ఎన్ సుబ్బరాజు యొక్క క్రెడిటార్లు ఎంట్రీ నెం. 8లో తెలిపిన చిరునామాలో రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు రుజువుతో తమ క్లెయిములను 22.06.2025న లేదా ఆలోగా దాఖలు చేయవలసిందిగా కోరబడుతున్నారు. క్రెడిటార్లు ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా అందజేయడం ద్వారా తమ క్లెయిములను దాఖలు చేయవచ్చును.

గమనిక: తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ నిరూపణలతో దాఖలు చేసినచో క్లెయిములు ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్-2016 యొక్క ఏదైనా ఇతర వర్తించే చట్టాల ననుసరించి జరిమానాలు విధించబడును.

తేది: 01.06.2025
ప్రదేశం: గుంటూరు

సం/- మన్నవ దివాకర శర్మ
కార్పొరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు కోసం
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-001/IP-P01192/2018-2019/11917
AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

ప్రీతి

గురవాయిగూడెం గ్రామంలో రాజు, సునీత దంపతులకు ప్రీతి అనే కుమార్తె ఉంది. తల్లిదండ్రులిద్దరూ వ్యవసాయం చేస్తూ, ప్రీతిని చదివిస్తున్నారు. ప్రీతి 4వ తరగతి చదువుతోంది. చదువులో చురుకుగా ఉంటుంది. ఇంటిపనుల్లో తల్లికి సహాయం చేస్తుంది. స్నేహితులతో కలిసిమెలిసి ఉంటుంది. ప్రీతికి కథలంటే చాలా ఇష్టం. తరచూ కథల పుస్తకాలు చదువుతుంది. పాఠశాలకి రోజూ నడిచి వెళుతుంది.

ఒకసారి ప్రీతి స్కూలు నుండి ఇంటికి వస్తుండగా పెద్ద గాలివాన వచ్చింది. అప్పుడు ఓ పెద్ద చెట్టు రోడ్డుకి అడ్డంగా పడింది. ట్రాఫిక్ జామ్ అయ్యి రోడ్డు మీద ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. ట్రాఫిక్ పోలీస్ ఎవరికో ఫోను చేయడం ప్రీతి చూసింది. ఆ చెట్టు దగ్గరికి వెళ్లి దాని చిన్న చిన్న కొమ్మలు విరిచి దూరంగా వేసింది. ఇదంతా ఆటోలు, కార్లలో ఉన్నవారు చూశారు. వాళ్లు కూడా వచ్చి చెట్టుకి ఉన్న కొమ్మలు విరిచి దూరంగా వేశారు. కొంతసేపటికి చాలా జనం పోగయ్యారు. వారంతా కలిసి చెట్టుని బలంగా తోసుకుంటూ రోడ్డుకి అడ్డం తీశారు.

ట్రాఫిక్ క్లియర్ అయ్యాక, ట్రాఫిక్ పోలీస్ ప్రీతిని మెచ్చుకున్నారు. రాజు, సునీతని పిలిచి ప్రీతి చేసిన పనికి బహుమానంగా తనకి సైకిలు ఇచ్చారు. ఏదైనా ఇబ్బందులు వచ్చినప్పుడు ఎవరి కోసమో ఎదురు చూడకుండా ప్రీతి లాగా బాధ్యతగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని పోలీస్ చెప్పినప్పుడు అక్కడున్న వారంతా చప్పట్లతో ప్రీతిని అభినందించారు.

- జి.సిరి,
7వ తరగతి,
జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల,
జంగారెడ్డిగూడెం,
ఏలూరు జిల్లా,
9912416455.

రంగులు

ఒక రంగుల దుకాణంలోని రంగులు ఒకసారి 'నేను గొప్ప అంటే నేను గొప్ప' అని తగవులాడుకున్నాయి. అప్పుడు అక్కడే ఉన్న ఓ బ్రష్ వచ్చి, 'గొడవ ఆపండి. అసలు మీరు ఎందుకు గొప్పో, ఒక్కొక్కరు వివరంగా చెప్పండి' అంది. రంగులన్నీ వరుసగా నుంచొన్నాయి. మొదటగా ఎరుపు రంగు తన గురించి ఇలా చెప్పింది. 'నేను చాలా అందంగా ఉంటాను. చాలా పువ్వులు నా రంగులోనే ఉంటాయి. ప్రమాదాలు జరగకుండా ఆగాలంటే నన్నే ఉపయోగిస్తారు' అంది. తరువాత తెలుపు రంగు మాట్లాడింది. 'నేను శాంతికి చిహ్నాన్ని. ప్రపంచ దేశాలన్నీ నన్ను ఎంతో గౌరవిస్తారు' అంది. ఈసారి పసుపు రంగు వచ్చింది. 'ఔషధ గుణాలున్న పసుపు నా రంగులోనే ఉంటుంది. నేను ప్రజలకి ఎంతో మేలు చేస్తానని అందరూ నమ్ముతారు' అంది. అప్పుడు ఆకుపచ్చ రంగు వచ్చి 'ప్రకృతి అంతా నా రంగే. జాతీయ జెండాలో నాకు సముచిత స్థానం ఇచ్చారు' అంది. ఇప్పుడు కాషాయరంగు వచ్చింది. 'ఉదయించే సూర్యుడు నా రంగులోనే ఉంటాడు. జాతీయ జెండాలో నాకు ప్రథమస్థానం ఇచ్చారు' అని చెప్పింది. నీలం రంగు వచ్చి 'ఆకాశమంతా నా రంగుతో నిండిపోయింది' అంది. గోధుమ రంగు వచ్చి 'ప్రజలు తినే ప్రతి ధాన్యం గింజ నా రంగులోనే ఉంటుంది' అంది. ఇలా అన్ని రంగులు తమ తమ గొప్పలు చెప్పాయి. చివరగా నలుపు రంగు మిగిలిపోయింది. అప్పుడు అన్ని రంగులు దాన్ని హేళన చేశాయి. 'నువ్వు చెప్పుకోవడానికి ఏమీ లేదు కదా' అని నవ్వాయి. అప్పుడు నలుపు రంగు ఇలా అంది. 'ప్రతి రోజూ వచ్చే రాత్రి నా రంగులోనే ఉంటుంది. ఇంకా చెప్పాలంటే మీ అందరూ కలిస్తే నా రంగులోనే ఉంటారు. అంటే మీలో ఒక్కొక్కరిలో ఉన్న అన్ని గుణాలు నా ఒక్కదాన్లోనే ఉన్నాయి' అంది. అప్పుడు మిగతా రంగులన్నీ తమ తప్పును తెలుసుకున్నాయి. ఇంకెప్పుడూ అవి తగవులాడుకోలేదు.

- కె. నివాస్,
పదవ తరగతి,
గురజాడ పాఠశాల,
అనకాపల్లి.

బొమ్మల కొలువు

సిహెచ్.బాలమురళి,
ఇంటర్మీడియట్,
కేతవరం,
జంగారెడ్డి గూడెం,
ఏలూరుజిల్లా.

సి. నందిని,
5వ తరగతి,
సిస్టర్ స్టానిస్లాస్ మెమోరియల్ స్కూలు,
కర్నూలు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com 83329 25496

పోటీ ఏదైనా మన ఆర్చర్ ధీరజ్ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తున్నాడు. చారిత్రక విజయాలతో, సంచలన ప్రదర్శనతో సత్తాచాటుతున్నాడు. విల్లు ఎక్కుపెట్టి.. పతకాల గురి చూసి బాణాలు విసురుతున్నాడు. అత్యంత పోటీ ఉండే ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ అయినా, ఉత్తమ ఆర్చర్లు బరిలో దిగే ప్రపంచకప్ పోటీలైనా, మరో అంతర్జాతీయ టోర్నీ అయినా.. ఆర్చర్ ధీరజ్ 'గురి' తప్ప లేదు. విలువిద్యలో గురి తప్పని ధీరుడిలా రాణిస్తున్నాడు.

గురి తప్పని ధీరుడు ..!

కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన బొమ్మదేవర శ్రావణ్‌కుమార్, రేవతి దంపతుల కుమారుడు ధీరజ్ 2001, సెప్టెంబర్ 4న జన్మించారు. తండ్రి మొదట్లో ఓ ప్రయివేటు పాఠశాలలను నిర్వహించేవారు. ఆ తర్వాత మకాంను విజయవాడకు మార్చారు. ఈ క్రమంలో ఆయన ప్రతిరోజూ విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం (ఐజిఎంసి)లో ప్రతిరోజూ వాకింగ్‌కు వచ్చేవారు. ధీరజ్‌కు ఐదేళ్ల సమయంలో తను కూడా ఆటలంటే బాగా ఇష్టంగా ఉండేవాడు. తను కూడా స్టేడియానికి వచ్చి అక్కడ క్రీడాకారులు ఆడే ఆటలను పరిశీలించేవాడు. నడక, పరుగు వంటివి బాగా చేసేవాడు. ఆ తర్వాత తండ్రి వాలీబాల్, బాస్కెట్‌బాల్, క్రికెట్ వంటి ఆటలను ఆడుకోవాలని సూచించగా, తను మాత్రం ఆర్చరీపైనే మక్కువ చూపేవాడు. చిన్నప్పటి నుంచి ఏదైనా గురిచూసి కొట్టడం, లక్ష్యం దిశగా బాణాలు సంధించటం చేసేవాడు. ఓ రోజు శ్రావణ్‌కుమార్ చెక్క బాణం తీసుకురాగా ఎంతో ముచ్చటపడి పట్టలేని సంతోషంతో అదేపనిగా ప్రాక్టీస్ చేయటం ప్రారంభించాడు. అప్పట్లో ఐజిఎంసి స్టేడియంలోనే ఆర్చరీ శిక్షణ, కార్యాలయం ఉండేది. అప్పట్లో కార్యాలయానికి వెళ్లి చెరుకూరి సత్యనారాయణను సంప్రదించగా ధీరజ్ వయస్సు ఐదున్నర ఏళ్లు మాత్రమే ఉండటంతో శిక్షణకు ఒప్పుకోలేదు. అయినా తానే దగ్గరుండి నేర్పుతానని శ్రావణ్‌కుమార్ భరోసా ఇవ్వటంతో శిక్షణలో 2006లో చేర్పించుకున్నారు. అదే సమయంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన కోచ్ ప్రతాప్‌దాస్ స్టేడియానికి శిక్షణ ఇవ్వటానికి వచ్చారు. హిందీలో మాట్లాడటం రావటంతో తనే ముందుగా నేర్చుకుని ఆ తర్వాత కొడుక్కు మెళకువలు, శిక్షకుల ప్రోత్సాహం తోడైంది.

ఆర్థిక ఇబ్బందులు

కుమారుడికి ఆర్చరీ శిక్షణ నిమిత్తం తీసుకెళ్లి, తీసుకురావటం, ఆర్చరీ యూనిట్ ఏర్పాటు, ఇతర ప్రాంతాల్లో పోటీల నిమిత్తం వెళ్లటానికి అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చటం బాగా ఇబ్బందికరంగా మారింది. ఇదేక్రమంలో తను నిర్వహిస్తున్న ప్రయివేటు పాఠశాలలను కూడా మూసేయాల్సి వచ్చింది. ఇదే సమయంలో ధీరజ్ తల్లికి ఓల్గా ఆర్చరీ సంస్థ వారు ఉద్యోగం ఇచ్చి కొంతమేరకు ఆదుకున్నారు. 2008లో మొదటిసారిగా కృష్ణాజిల్లాస్థాయిలో మినీ ఆర్చరీ విభాగంలో బ్రౌంజ్ పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఆ తర్వాత సబ్‌జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్‌లో జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలకు హాజరై పతకాలను కైవసం చేసుకున్నారు. 2015, 2019లో మినీ విభాగంలో రాష్ట్రస్థాయి చాంపియన్‌గా నిలిచారు. అప్పటివరకూ అన్ని విభాగాల్లో కలిపి బంగారం, వెండి, రాగి పతకాలు మొత్తం 70కిపైగానే కైవసం చేసుకున్నారు.

2020లో గుజరాత్ రాష్ట్రం నాందేడ్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్‌ఐ) పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిధ్యం వహించి ఆర్చరీ నుంచి తొలిసారిగా పతకం అందుకున్న క్రీడాకారుడిగా నిలిచారు.

భారతదేశం నం.1గా గుర్తింపు

ప్రాథమిక విద్య పదోతరగతి వరకూ విజయవాడలోని నవభారత్ స్కూలులోనూ, ఇంటర్ నుంచి డిగ్రీ వరకూ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలోనూ కొనసాగింది. ప్రస్తుతం ధీరజ్ ఆర్చరీ రికర్వ్ విభాగంలో భారతదేశం నం.1గాను, కాంటినెంటల్ ర్యాంక్ నం.5 ఆసియా, వరల్డ్ నం.13 స్థానంలో ఆర్చరీ క్రీడాకారుడిగా కొనసాగుతున్నారు. శ్రావణ్ కుమార్ గతంలో ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో సాంకేతిక అధికారిగా ఉంటూ ఈ క్రీడలో బాగా ప్రోత్సహించారు. విజయవాడలోని చెరుకూరి ఓల్గా అకాడమీ ద్వారా సిహెచ్ లెనిన్, సిహెచ్.సత్యనారాయణ ధీరజ్‌కు శిక్షణ ఇచ్చారు. పురుషుల రికర్వ్ ఆర్చరీలో వ్యక్తిగత, టీమ్ ఈవెంట్లలో ప్రాతినిధ్యం వహిస్తూ ఈ కుర్రాడు...అద్భుత విజయాలతో తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో రికర్వ్ ఆర్చరీలో భారత పురుషుల జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించడంలో కీలకంగా నిలిచి మరో ఘనత సాధించాడు. పుణెలోని ఆర్మీ స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్‌లో పొందిన నాలుగేళ్ల పాటు ట్రైనింగ్ కూడా దోహదపడింది. అనంతరం 2021లో ధీరజ్ ఇండియన్ ఆర్మీలో చేరి హవల్దార్ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు.

ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యం...

ఆర్చరీలో ప్రపంచ చాంపియన్‌గా నిలవడటంతోపాటుగా ఒలింపిక్స్ క్రీడల్లో పతకం సాధించటమే లక్ష్యంగా కృషిచేస్తున్నాను. ఇప్పటికే పలు ప్రపంచ వేదికలపై ఆటల పోటీల్లో పాల్గొనటం ద్వారా భారతదేశ కీర్తి పతాకాన్ని ఎగురేశాను. రాబోయే రోజుల్లో నా లక్ష్యాన్ని చేధించటానికి కృషిచేస్తున్నా.

- బొమ్మదేవర ధీరజ్,
ఆర్చరీ క్రీడాకారుడు

అనేక పతకాలు

2021 వరల్డ్ ఆర్చర్ యూత్ ఛాంపియన్‌షిప్‌లో తొలిసారి గోల్డ్ మెడల్ సాధించాడు. ప్రపంచ స్థాయి 15వ ర్యాంక్ ఆటగాడైన ధీరజ్ టర్కీలోని అంటాల్యలో జరిగిన ప్రపంచకప్ 2024లో తన ప్రతిభతో కాంస్య పతకాన్ని సాధించాడు. గతేడాది ఆసియా కప్ తొలి అంచె ఆర్చరీ పోటీల్లో హాట్రిక్ స్వర్ణాలను కైవసం చేసుకున్నాడు. ఈ పోటీల్లో రికర్వ్ వ్యక్తిగత విభాగంతోపాటుగా పురుషుల టీమ్, మిక్స్‌డ్ టీమ్‌లను చాంపియన్‌గా నిలిచాడు. ఈ ఏడాది ఏప్రిల్ జరిగిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-1లో మరికొందరితో కలిసి పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో రజితం గెలిచారు. వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకాన్ని గెలుపొందారు. ఆర్చరీ-2025 సీజన్ తొలి టోర్నమెంట్‌లో పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఓవరాల్‌గా ప్రపంచకప్ టోర్నీలలో ధీరజ్ వ్యక్తిగత విభాగంలో మూడు కాంస్యాలు, టీమ్ విభాగంలో ఒక స్వర్ణం, నాలుగు కాంస్యాలు, రెండు రజతాలు ఉన్నాయి. జూన్ మొదటివారంలో టర్కీలో ప్రపంచ చాంపియన్‌షిప్ స్టేజ్ 3 పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్నారు.

- యడవల్లి శ్రీనివాసరావు

'సమస్యలపై చర్చిద్దాం' అని పిలిస్తే

పవన్‌పై గౌరవం మరింత పెరిగేది

సినీ పరిశ్రమలో తాజాగా నెలకొన్న పరిణామాలపై సీనియర్ నటుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ, 'గద్దర్ అవార్డులను ప్రకటించడం గర్వంగా ఉంది. అవార్డుల విజేతలకు నా అభినందనలు. ఏపీలో సీఎం చంద్రబాబు కూడా నంది అవార్డులను ప్రకటించాలని కోరుకుంటున్నాను. పర్సంటేజీల విషయంలో ఈ మధ్య వివాదం నెలకొంది. 'హరిహర వీరమల్లు' కోసమే జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పర్సంటేజీ ఖరారైతే నాలాంటి నిర్మాతలకు ఎంతో మేలు చేకూరుతుంది. అయితే, తన చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రస్తావన లేకుండా సినీ పరిశ్రమలోని సమస్యలపై చర్చిద్దాం రావాలని పిలిస్తే పవన్‌పై గౌరవం మరింత పెరిగేది. బంద్ అనేది బ్రహ్మాస్త్రం. నేటి రోజుల్లో సింగిల్ థియేటర్ల మనుగడ ప్రశ్నార్థకమైంది. పర్సంటేజీ విధానాన్ని కోరుకునే వ్యక్తుల్లో నేనూ ఒకడిని. ఈ విషయంలో ఛాంబర్ ముందు టెంటు వేసి ఆందోళనలు చేశాం. ఎంతోమంది ఛాంబర్ ప్రెసిడెంట్‌లకు విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కారం కాలేదు. పర్సంటేజీ విషయం ఒక కొలిక్కి వచ్చే దశలో 'హరిహర వీరమల్లు'కు లింకు పెట్టడం సరికాదు. పరిశ్రమ పెద్దలు సీఎం చంద్రబాబును కలవాలని అనడంలో తప్పులేదు. ఈ విషయాన్ని పక్కదారి పట్టించవద్దు. కార్పొరేట్ సిస్టమ్‌లకు వంత పాడుతున్నారు. మరి సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఏమైపోవాలి? సింగిల్ థియేటర్లు దేవాలయాల్లాంటివి. సింగిల్ థియేటర్లు కల్యాణ మండపాలవుతున్నాయి. పర్సంటేజీని బతికించి నిర్మాతలను కాపాడాలి. ప్రేక్షకులు ఓటీటీలో సినిమాలు చూస్తే ఇండస్ట్రీ నాశనమవుతుంది. సినిమా టికెట్ ధరల పెంపు విషయంలోనూ ప్రేక్షకులు, సినీ పరిశ్రమ తీవ్రంగా నష్టపోతుంది. వినోదం ఖరీదుగా మారింది. భారీ ఖర్చుతో సినిమాలు తీయడం సబబే, కానీ ఆ ఖర్చును ప్రజలపై రుద్ద వద్దు. హాలీవుడ్‌లో ఎన్నో వందల కోట్ల రూపాయలతో సినిమాలు తీస్తున్నారు. మన దగ్గర 'షోలే', 'మొఘల్ ఏ ఆజాం' లాంటి సినిమాలు వచ్చాయి. వాటికోసం ధరలు పెంచలేదు. మన తెలుగులో ఐదేళ్లు 'లవకుశ' తీశారు. ఆ సినిమాకు టికెట్ ధరలు పెంచమని అడగలేదు. సినిమా బాగుంటే జనాలు వస్తారు. టికెట్ ధరలు పెంచడం వల్ల అభిమానులే వాళ్ల హీరోల సినిమాలు చూడటం లేదు' అని నారాయణమూర్తి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

స్కై టీజర్ విడుదల

మురళీకృష్ణంరాజు, శృతిశెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'స్కై'. ఈ చిత్రాన్ని వాలోర్ ఎంటర్‌టైన్మెంట్ స్టూడియోస్ బ్యానర్‌లో నాగిరెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో విడుదల కానున్న ఈ సినిమా నుంచి 'జర్నీ ఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్' లాంచ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ ప్రతినిధులంతా పాల్గొన్నారు. కథానాయిక శృతిశెట్టి మాట్లాడుతూ ఈ సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. కథానాయకుడు, నిర్మాత మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ సినిమాలో ప్రతిభ గల టీమ్‌తో వర్క్ చేయడం హ్యాపీగా ఉందన్నారు. రసూల్ లాంటి చాలా అనుభవం గల నటులతో పనిచేయటం మంచి అనుభూతి కల్గించిందన్నారు. సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్, డైరెక్టర్ పృథ్వీ పెరిచెర్ల మాట్లాడుతూ సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ చాలా మనస్సు పెట్టి పనిచేశారన్నారు. ఖచ్చితంగా ఈ సినిమా హిట్ మూవీగా నిలుస్తుందనే నమ్మకం కల్గిందన్నారు.

సినీనటుడు కృష్ణకు ఘననివాళి

తెలుగు సినీ నటుడు, కీర్తిశేషులు ఘట్టమనేని కృష్ణ 82వ జయంతి కార్యక్రమాన్ని అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. సినీ ప్రముఖులంతా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జె.వి.మోహన్‌గౌడ్ మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యధిక సినిమాలు చేసిన హీరోగా కృష్ణకే ఆ ఘనత దక్కుతుందన్నారు. ఒకే సంవత్సరంలో ఎక్కువ సినిమాలు (18) రిలీజ్ అయిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఛాంబర్ కల్చరల్ కమిటీ చైర్మన్ రావి సౌజన్య మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏ టెక్నాలజీ వచ్చినా దానిని తెలుగు ప్రేక్షకులకు అందించిన కథానాయకుడు ఆయనేనని గుర్తుచేశారు. ఛాంబర్ ట్రెజరర్ ఎం.శ్రీనాథరావు, జాయింట్ సెక్రటరీ పి.రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉప్పాల వెంకట్రావు, ఎన్‌టిఆర్ జిల్లా కోఆర్డినేటర్ బెల్లం జయకుమార్, వెస్టన్ లవ్ మూవీ కథానాయకుడు రామ్‌చరణ్, కథానాయకుడు బాందేపురపు మూర్తి, వి.శ్రీనివాసరావు, వివేక్ పాల్గొన్నారు.

రెండు రాష్ట్రాల్లోనూ దాసరి పేరిట అవార్డులివ్వాలి



కీర్తిశేషులు దర్శకరత్న దాసరి నారాయణరావు పేరిట ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అవార్డులు ఇవ్వాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. దాసరి సప్తమ వర్ధంతి సందర్భంగా ప్రముఖ నిర్మాత, భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఆధ్వర్యంలో దాసరి ఫిల్మ్ అవార్డుల వేడుకను హైదరాబాద్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. దాసరి శిష్యులు, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వంశీ రామరాజు, జైహింద్ గౌడ్, దర్శకుడు బాబ్జి, ప్రభు, నాగబాల సురేష్, వైజాగ్ శేషమాంబ తదితరులు దాసరి స్మారక పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు, సన్మాన గ్రహీతలు దాసరితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని, ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడారు. సినిమా రంగానికి సంబంధించి అన్ని కీలక శాఖల్లోనే కాకుండా రాజకీయాలు, పత్రికా రంగంలోనూ చెరగని ముద్ర వేసి, తెలుగు సినిమా పరిశ్రమకు పెద్ద దిక్కుగా భాసిల్లిన దాసరి పేరిట... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అవార్డులు నెలకొల్పాలని ఈసందర్భంగా వారు పిలుపునిచ్చారు. తన గురువు దాసరి, తన మిత్రుడు కోడి రామకృష్ణల జయంతులు- వర్ధంతులు క్రమం తప్పకుండా నిర్వహిస్తానని తుమ్మలపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.

ఫైనల్‌కు నువ్వా.. నేనా..?

- నేడు పంజాబ్-ముంబయి జట్ల మధ్య క్వాలిఫయర్-2 మ్యాచ్
- రాత్రి 7.30గం॥లకు

అహ్మదాబాద్: ఐపిఎల్-2025లో మరో రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. శుక్రవారం జరిగిన ఎలిమినేటర్‌లో గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించిన ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్‌తో పోరుకు సిద్ధమైంది. ఆదివారం పంజాబ్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ జట్లు ఫైనల్ బెర్త్ కోసం అమీతుమీ తెల్చుకోనున్నాయి. 2014 తర్వాత తొలిసారి ఫైనల్‌కు చేరుకునేందుకు పంజాబ్ ప్రయత్నిస్తుండగా.. ముంబయి ఇండియన్స్ ఆరో ఐపిఎల్ టైటిల్ లక్ష్యంగా పెట్టుకుంది. క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్‌లకు మొహాలీలోని ముల్లాన్‌పూర్ స్టేడియం ఆతిథ్యమివ్వగా.. క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లో జరగనున్నాయి. గ్రూప్ దశలో భాగంగా చివరి లీగ్ పంజాబ్ ఏడు వికెట్ల తేడాతో ముంబయిని చిత్తుచేసి గ్రూప్ టాపర్‌గా నిలిచింది.

వర్షంతో రద్దయితే ఫైనల్‌కు పంజాబ్..

ఇక క్వాలిఫయర్-2 మ్యాచ్ వర్షం లేదా ఏదైనా కారణం వల్ల రద్దు అయితే ఏంటి పరిస్థితి అని ఇరు జట్ల అభిమానులు తెగ టెన్షన్ పడుతున్నారు. ఈ మ్యాచ్‌కు బీసీసీఐ రిజర్వ్ డే కేటాయించలేదు. దీంతో వర్షం లేదా వేరే ఇతర కారణం చేత మ్యాచ్ రద్దు అయితే.. పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానంలో ఉన్న జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తోంది. అంటే పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌లో ఉన్న పంజాబ్ కింగ్స్ ఫైనల్లో అడుగుపెడుతోంది. ముంబయి పాయింట్ల టేబుల్‌లో నాలుగో స్థానంలో ఉంది. అయితే వర్షం ముప్పు పొంచిలేదు. కాగా ఫైనల్ మ్యాచ్ మాత్రం బీసీసీఐ రిజర్వ్ డే కేటాయించింది. జూన్ 3న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

తుది జట్లు(అంచనా)..

ముంబయి ఇండియన్స్: హార్దిక్(కెప్టెన్), రోహిత్, బెయిర్‌స్టో (వికెట్‌కీపర్), సూర్యకుమార్, తిలక్ వర్మ, నమన్ ధీర్, రాజ్ బవా, సాంట్నర్, బౌల్ట్, బుమ్రా, గ్లీసన్.

పంజాబ్ కింగ్స్: శ్రేయస్(కెప్టెన్), ప్రియాన్ష్, ప్రభ్ సిమ్రన్, ఇంగ్లిస్(వికెట్ కీపర్), వాథేరా, స్టొయినీస్, అజ్మతుల్లా, హర్‌ప్రీత్ బ్రార్, జేమీసన్, అర్ష్‌దీప్, యశ్ ఠాకూర్.

క్యాచ్‌లు చేజార్చడంతోనే ఓటమి : శుభ్‌మన్

ఐపిఎల్-2025లో గుజరాత్ టైటాన్స్ ప్రయాణం ముగిసింది. ముంబయి ఇండియన్స్‌తో శుక్రవారం జరిగిన ఎలిమినేటర్‌లో గుజరాత్ జట్టు 20 పరుగుల తేడాతో ఓటమి పాలైన సంగతి తెలిసిందే. 229 పరుగుల భారీ లక్ష్యాన్ని చేధించే క్రమంలో గుజరాత్ 208 పరుగులు చేయగల్గింది. హార్ట్‌బ్రేకింగ్ ఓటమిపై మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ స్పందించాడు. తమ పేలవ ఫీల్డింగ్ కారణంగానే ఓడిపోయామని తెలిపాడు. "క్రికెట్ అనేది నిజంగా ఒక అద్భుతమైన గేమ్. ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఈ మ్యాచ్‌లో మేము ఆఖరి వరకు పోరాడి ఓడిపోయాము. చివరి మూడు, నాలుగు ఓవర్లలో మాకు కలిసి రాలేదు. అయినప్పటికి మేము బాగానే ఆడాము. కచ్చితంగా క్యాచ్‌లు మ్యాచ్ ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఈ మ్యాచ్‌లో మేము మూడు సునాయస క్యాచ్‌లు జారవిడిచాము. ఈజీగా క్యాచ్‌లను వదిలిస్తే బౌలర్లకు పరుగులను నియంత్రించడం అంత సులభం కాదు. మంచు కారణంగా వికెట్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది అని మ్యాచ్ ప్రెజెంటేషన్ సందర్భంగా గిల్ పై విధంగా స్పందించాడు.

ప్రి క్వార్టర్స్‌కు సిన్నర్, జ్వెరేవ్

- ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్‌తోపాటు 3వ సీడ్, జర్మనీకి చెందిన ఆండీ జ్వెరేవ్ ప్రవేశించారు. శనివారం జరిగిన మూడోరౌండ్ పోటీలో సిన్నర్ 6-0, 6-1, 6-2తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన లెహెక్రాను చిత్తుచేయగా.. జ్వెరేవ్ 6-2, 7-6(7-1), 6-1తో కొబోలి(ఇటలీ)ను ఓడించాడు. ఇతర పోటీల్లో 5వ సీడ్, బ్రిటన్‌కు చెందిన డ్రాపర్ 6-2, 6-4, 6-2తో బ్రెజిల్‌కు చెందిన ఫోన్సెక్కాను చిత్తుచేయగా.. గ్రీక్‌స్పూన్(నెదర్లాండ్స్) ఐదుసెట్ల హోరాహోరీ పోరులో క్విన్(అమెరికా)పై విజయం సాధించాడు. ఇక పురుషుల డబుల్స్‌లో ఎన్ బాలాజీ పోరాటం ముగిసింది. ఇండో-కెనడా జోడీ 3-6, 4-6తో ఇటలీ జంట చేతిలో ఓటమిపాలైంది. మహిళల సింగిల్స్‌లో 3వ సీడ్, పెగూలా, 6వ సీడ్, ఆండ్రీవా, 17వ సీడ్, కసట్కినా ప్రత్యర్థులను చిత్తుచేసి ప్రి క్వార్టర్స్‌కు చేరారు. పెగూలా(అమెరికా) 3-6, 6-4, 6-2తో వోండ్రుసోవా(చెక్)ను, ఆండ్రీవా(రష్యా) 6-3, 6-1తో 32వ సీడ్, కజకిస్తాన్‌కు చెందిన పుటెన్సివాను ఓడించింది. మరో పోటీలో కసట్కినా 6-1, 7-5తో 10వ సీడ్ బడోసా(స్పెయిన్)ను ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరింది.

జావెలిన్‌లో ఆర్షాద్‌కు స్వర్ణం

- 200మీ. పరుగులో అనిమేశ్ జాతీయ రికార్డు బ్రేక్
- ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్

గుమీ(దక్షిణకొరియా): ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు మరో స్వర్ణ పతకం దక్కింది. పురుషుల జావెలిన్ త్రో విభాగంలో ఆర్షాద్ నదీమ్ బంగారు పతకాన్ని అందించాడు. శనివారం జరిగిన జావెలిన్ త్రో ఫైనల్లో 25ఏళ్ల ఆర్షాద్ జావెలిన్‌ను 86.40మీ. విసిరి ప్రథమస్థానంలో నిలిచాడు. సచిన్ యాదవ్(85.16మీ.) రెండోస్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకున్నాడు. మహిళల 4x100మీ. రిలే జట్టు 43.86సెకన్లలో గమ్యానికి చేరి రజత పతకం చేజిక్కించుకోగా... ఇక మహిళల 5వేల మీ. పరుగులో పారుల్ చౌదరి 15నిమిషాల 15:33సెకన్లలో గమ్యానికి రెండోస్థానంలో నిలిచి రజత పతకం సాధించింది. కజకిస్తాన్‌కు చెందిన నోరాహ్(14నిమిషాల 58.71సెకన్లు), జపాన్‌కు చెందిన యుమా(15నిమిషాల 15.86సెకన్లు) బంగారు, కాంస్య పతకాలను గెలిచారు. మహిళల 800మీ. ఫైనల్లో పూజ 2నిమిషాల 01.89సెకన్లలో గమ్యానికి చేరి కాంస్య పతకం చేజిక్కించుకోగా.. చైనా, జపాన్ జట్లు బంగారు, రజత పతకాలను చేజిక్కించుకున్నాయి. ఇక మహిళల 400మీ. హార్డిల్స్‌లో తమిళనాడుకు చెందిన విథ్య కాంస్య పతకం సాధించింది. ఐదోరోజు పోటీలు ముగిసేసరికి భారత్ 24పతకాలతో రెండోస్థానంలో కొనసాగుతోంది. ఇందులో 8స్వర్ణ, 10రజత, 6కాంస్య పతకాలున్నాయి. చైనా(15స్వర్ణ, 8రజత, 3కాంస్యాలు) అగ్రస్థానంలో నిలువగా.. జపాన్, కజకిస్తాన్, కతార్ టాప్-5లో ఉన్నాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68